జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 || ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం

ఏబీకి ఒక రూలు..
సునీల్‌కు మరో రూలా?

- నాడు ఏబీని రెండుసార్లు సస్పెండ్ చేసిన జగన్ సర్కార్
- పార్టీ కోసం బలైపోయిన ఏబీ
- ఇప్పుడూ అవే కారణాలతో సునీల్‌ను ఎందుకు సస్పెండ్ చేయరు?
- సునీల్‌పై సస్పెన్షన్‌కు భయమెందుకు?
- ఆ వర్గం వారు దూరమవుతారన్న భయమా?
- సస్పెన్షన్‌కు మోకాలడ్డుతున్నది ఎవరు?
- ప్రభావతి కాంప్లెక్ కట్టడంపై ఫిర్యాదులొచ్చినా చర్యలు తీసుకోని గుంటూరు కమినషర్
- గుంటూరు ప్రభావతిని పారిపోయేలా చేసిందెవరు?
- పోలీసు, టీడీపీ వర్గాల్లో విస్మయం
- క్యాడర్‌కు ఏం సంకేతాలిస్తున్నారంటూ సోషల్‌మీడియా సైనికుల కన్నెర్ర

మహానాడు ఫోకస్

(మార్తి సుబ్రహ్మణ్యం)

సీఐడీ మాజీ బాస్ సునీల్‌కు సంబంధించి 'మంచి ప్రభుత్వం' తీసుకున్న నిర్ణయంపై పోలీసు, టీడీపీ వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. ఆరోపణలు ఎదుర్కొంటున్న సునీల్‌పై విచారణకు.. ఎంక్వైయిరీ అథారిటీగా ఆర్పీ సిసోడియా, విజిలెన్స్ డీజీ హరీష్‌కుమార్ గుప్తాను ప్రెజెంటింగ్ ఆఫీసర్‌గా నియమిస్తూ ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. కాగా గతంలో జగన్ ప్రభుత్వం కూడా ఇదే సిసోడియాను విచారణాధికారిగా నియమించిన విషయం తెలిసిందే.

సునీల్‌ను సస్పెండ్ చేసి, ఆయనపై విచారణ జరపాలని ఉండి టీడీపీ ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు లేఖ రాసిన చాలాకాలమయింది. మధ్య మధ్యలో తన కేసు ఏమైందని రాజు తరచూ ప్రశ్నించడంతో.. ఆయన కేసును గుంటూరు జిల్లా అడిషనల్ ఎస్పీకి అప్పగించారు. ఆ తర్వాత నిందితులు ఆయనను లెక్కచేయక పోవడంతో కేసును ఒంగోలు ఎస్పీకి అప్పగించారు. ఆ కేసుకు సంబంధించి ఇటీవల గుడివాడ ఎమ్మెల్యే రాము సన్నిహితుడైన తులసిబాబును, అంతకుముందే రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ విజయపాల్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ప్రస్తుతం వారిద్దరూ సబ్ జైల్లో ఉన్నారు. ఈ సందర్భంగా గుడివాడ నుంచి వచ్చిన తులసిబాబు

సర్కారు తీరుపై రాజు అసంతృప్తి

కాగా తనను హతమార్చేందుకు ప్రయత్నించిన సీఐడీ మాజీ బాస్ సునీల్‌ను సస్పెండ్ చేయకుండా, ఆయనపై విచారణ కమిటీ వేయడంపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు తన సహచరుల వద్ద తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. సునీల్‌ను సస్పెండ్ చేయాలని తాను ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా పట్టించుకోలేదని, తీరా ఇప్పుడు విచారణ కమిటీ వేశారని వ్యాఖ్యానించినట్లు తెలిసింది. "సునీల్ ఇప్పుడు పోస్టింగు లేకపోయినా ఇంకా డీజీ హోదాలోనే ఉన్నారు. అంటే ఆయన సాక్షులను ప్రభావితం చేసే హోదాలోనే ఉన్నట్లు లెక్క. ఆయన ఆ హోదాలో ఉంటే ఆయనకు వ్యతిరేకంగా ఎవరైనా ఎందుకు సాక్ష్యం చెబుతారు? అదే సస్పెండ్ చేస్తే సాక్షులు నిర్భయంగా ముందుకు వస్తారు కదా" అని పార్టీ సహచరులతో రాజు అసంతృప్తి వ్యక్తం చేసిన ట్లు సమాచారం. "డాక్టర్ ప్రభావతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని తాను మొదటి నుంచి పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదు. ఇప్పుడామె పరారయిపోయింది. మరి ఇప్పుడు ఎవరి పరువు పోయింది" అని, వారి వద్ద ప్రశ్నించినట్లు తెలిసింది. ప్రధానంగా.. తనపై హత్యాయత్నం చేసిన నిందితుడు తులసిని, గుడివాడ ఎమ్మెల్యే రాము వెంటబెట్టుకుని వచ్చి, తులసికి జిందాబాదులు కొట్టినా పార్టీ నాయకత్వం చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉండటంపై, రాజు తన సహచరుల వద్ద అసంతృప్తి వ్యక్తం చేశారు.

"ఒకేపార్టీలో నిందితుడు-బాధితుడు ఉండటం ఏమిటి? తులసిని సస్పెండ్ చేసి, ఎమ్మెల్యే రాముని మందలించకుండా వదిలేస్తే, రేపు వైసీపీ వాళ్లంతా పార్టీలో చేరి తులసిని ఫాలో అయితే క్యాడర్ ఏం ఫీలవుతుంది"ని ఆగ్రహం వ్యక్తం చేసిన ట్లు సమాచారం.

మిగతా.. 2లో

థ్యాంక్స్.. మోదీజీ!

- విశాఖ స్టీల్ ప్లాంట్ కు రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన మోదీకి ధన్యవాదాలు
- ఆంధ్రుల అభీష్టం, కార్మికుల శ్రమ ఫలించింది
- విశాఖ స్టీల్ ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించడంలో మేనేజ్మెంట్, కార్మికులు బాధ్యత తీసుకోవాలి
- డబుల్ ఇంజిన్ సర్కార్‌తో డబుల్ డిజిట్ గ్రోత్ కల సాకారమవుతోంది
- ఏడు నెలల్లోనే రాష్ట్రానికి రూ. 4 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి
- రూ. 2 లక్షల కోట్ల పనులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు
- పట్టుదలతో పనిచేశాం-చిత్తశుద్ధితో ముందుకెళ్ళాం- అద్భుత ఫలితాలు సాధించాం - ముఖ్యమంత్రి చంద్రబాబు

అమరావతి: విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు రూ. 11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారికి, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీ ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, భారీ పరిశ్రమల మంత్రి కుమారస్వామిని ఎన్డీఏ తరపున, రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఇది సమిష్టి కృషి వల్లే సాధ్యమైందన్నారు. ఏడు నెలల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నామని, ఏపీకి అన్నీ మంచిరోజులేనని ముఖ్యమంత్రి అన్నారు.

విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

విశాఖ స్టీల్ ప్రాంట్ కోసం విశాఖ నగర వాసులే కాకుండా ఎంతోమంది ఉద్యమాలు, ఆందోళనలు చేశారు. ఎందరో ప్రాణత్యాగాలు చేశారు. తెలుగుజాతి సాధించుకున్న ఉక్కు ఫ్యాక్టరీని కాపాడుకోవడానికి ఏడు నెలలుగా అన్ని ప్రయత్నాలు చేశాము.

మిగతా.. 2లో

విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లతో ప్యాకేజీ

అమరావతి: విశాఖ స్టీల్ ప్లాంట్ పై కేంద్రం అధికారిక ప్రకటన చేసింది. విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11వేల 440 కోట్ల రూపాయలతో ప్యాకేజీని ప్రకటించింది కేంద్ర ప్రభు త్వం. కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ ప్రకటన చేశారు.

రూ.11,440 కోట్లతో ప్యాకేజీకి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు అశ్వి ని వైష్ణవ్ వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆకాంక్షలకు అనుగుణంగా కేంద్రం నిర్ణయం తీసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు భారీ ప్యాకేజీ ప్రకటించింది. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీ కరణ చేయొద్దని కొన్నేళ్లుగా కార్మికుల ఉద్యమాలు..

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయొద్దని కార్మిక సంఘాలు గత కొన్నేళ్లుగా ఆందోళన

చేస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు భారీ ప్యాకేజీ ప్రకటించాలని ఎప్పటి నుంచో కోరుతున్నాయి.

అటు ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు సైతం ఉక్కు పరిశ్రమ పరిరక్షణ లక్ష్యంగా పోరాటాలు చేస్తున్నాయి. స్టీల్ ప్లాంట్ భవిష్యత్తుపై అనేక అనుమానాలు, భయాలు

మిగతా.. 2లో

తొలి రోజునే కీలక ఒప్పందం

- సింగపూర్ ఐటీఈతో స్కిల్ యూనివర్సిటీ ఎంవోయూ
- నైపుణ్యాల అభివృద్ధికి పరస్పర సహకారం

హైదరాబాద్: ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు తొలిరోజునే విశేష స్పందన లభించింది. పర్యటనలో భాగంగా తెలంగాణ రైజింగ్ టీమ్ శుక్రవారం సింగపూర్లో పర్యటించింది. సీఎం రేవంత్ రెడ్డి వెంట ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వీఎల్వీఎస్ఎస్ సుబ్బారావు ఈ టీమ్‌లో ఉన్నారు.

తొలిరోజునే తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) క్యాంపస్ నుని సందర్శించింది. అక్కడ నిర్వహిస్తున్న స్కిల్ డెవెలప్మెంట్ కోర్సులు, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించింది. అక్కడ శిక్షణను అందిస్తున్న దాదాపు 20 రంగాలకు చెందిన నిపుణులు, కాలేజీ సిబ్బందిని నేరుగా కలిసి మాట్లాడారు. అనంతరం ఐటీఈ ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. హైదరాబాద్లోని ఫోర్ల్ సిటీలో రాష్ట్ర ప్రభుత్వం

మిగతా.. 2లో

క్యాబినెట్ నిర్ణయాలివే..

అమరావతి: శుక్రవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఇ-క్యాబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనం ప్రచార విభాగంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వివరించారు.

1.వ్యవసాయం మరియు సహకార శాఖ

-2024-25 ఖరీఫ్ ధాన్యం సేకరణ కార్యకలాపాలు కొనసాగించేందుకు అవసరమైన నిధులను నేషనల్ కోఆపరేటివ్ డవలెప్మెంట్ కార్పొరేషన్ (NCDC) నుండి ఎ.పి. స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్ అదనపు ఋణ సౌకర్యంగా రూ.700 కోట్ల మేర ఋణాన్ని పొందేందుకు (ఇప్పటికే పొందిన రూ.6000.00 కోట్ల రుణానికి అదనంగా) ప్రభుత్వ హామీని పొడిగించడం మరియు ప్రభుత్వ గ్యారంటీ కమీషన్‌ను మాఫీ చేయడంతో పాటు ఆ నిధులను AP స్టేట్ సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ లిమిటెడ్ (APSCSCL) కు బదిలీ చేయడం కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-దేశంలో ఎక్కడా లేని విధంగా ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటలు మరి కొన్ని సందర్భాల్లో కేవలం 6 లేక 7 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి సొమ్మును జమచేస్తున్నది కూటమి ప్రభుత్వం.

-ఈ సీజన్‌లో 28,083,238 మెట్రిక్

మిగతా.. 8లో

03 బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

04 ఇమ్రాన్‌ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

03 రెండు విడతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

05 చిరస్మరణీయుడు తారక రాముడు

08 యువతకు ఉద్యోగాలు, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

08 ఎమ్మెల్యే తప్పు చేస్తే మంత్రులదే బాధ్యత

విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన విచారణలు వేగవంతం చేయాలి

- ఏళ్ల తరబడి కేసులు పెండింగ్ లో ఉంచడం ఏమిటి?
- ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి... వాటి వివరాలేమిటో నివేదిక సిద్ధం చేయండి
- పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశాలు

అమరావతి, మహానాడు:

'ఉద్యోగుల పనితీరు మీద సున్నితమైన విజిలెన్స్ ఉండాలి. వారు అప్రమత్తంగా, అత్యుత్తమంగా పని చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఉద్యోగుల నిజాయతీ, పనితీరు, నిబద్ధతకు అది ఓ సూక్ష్మదర్శనిలా పని చేస్తుంది. అయితే ఉద్యోగులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖాపరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్ లో ఉండిపోవడం ఉద్యోగుల

మిగతా.. 2లో

వసూళ్ల కోసం సోదరులతోపాటు
రేవంత్ ఆరు టీములు పెట్టారు

- తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, రోనిన్ రెడ్డి, ఫహీం ఖురేషి, ఏవి రెడ్డిలతో ఆరుగురితో కూడిన ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్
- కంపెనీలను బెదిరిస్తూ బ్లాక్ మెయిల్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇయ్యకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే ఊరుకోము
- మీడియాతో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన ఆరోపణలు

హైదరాబాద్: రేవంత్ రెడ్డి ఏర్పాటు చేసిన దోపిడీ ముఠా రాష్ట్రంలో తిరుగుతుంది. రేవంత్ సోదరులతో పాటు 6 గురు టీంను కంపెనీల వసూలు కోసం రేవంత్ రెడ్డి తిప్పుతున్నాడు. తిరుపతిరెడ్డి, కొండల్ రెడ్డి, వేం నరేందర్ రెడ్డి, రోనిన్ రెడ్డి, ఫహీం ఖురేషి, ఏవి రెడ్డి లతో ఆరుగురితో కూడిన ఆలీబాబా అర డజన్ దొంగల గ్యాంగ్ తెలంగాణ రాష్ట్రంలో తిరుగుతుంది. ఈ ముఠా కంపెనీలను

బెదిరిస్తూ బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలుకు తెగబడుతున్నది.

వీరు కబ్జాలతో పాటు, భూ దందాలను చేస్తున్నారు. వీరి వసూళ్లను, బ్లాక్మెయిల్ని, భూ దందాలను పక్కదారి పట్టించడం కోసమే అనేక అంశాలను కాంగ్రెస్ అనవసరంగా తెరమీదకి తీసుకువస్తుంది.

మిగతా.. 2లో

సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్‌పై ఎంక్వయిరీ అథారిటీగా ఆర్పీ సిసోడియా

- సునీల్‌పై అవినీతి నిరోధక శాఖకు సాక్ష్యాధారాలతో డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదు

అమరావతి: సీఐడీ మాజీ చీఫ్, సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై విచారణకు అథారిటీని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ అథారిటీకి రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా నేతృత్వం వహించనుండగా, విజిలెన్స్ డీజీ హరీష్ కుమార్ గుప్తాను ప్రెజెంటింగ్ అధికారిగా నియమిస్తూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. సాధ్యమైనంత త్వరగా సునీల్ కుమార్‌పై ఉన్న అభియోగాలపై నివేదిక ఇవ్వాలని అథారిటీని ఆదేశిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 ||

సాహెూ నమో... సాహెూ చంద్రన్న...

విశాఖ ఉక్కు..ఆంధ్రుల హక్కు. విశాఖ ఉక్కును కాపాడుకుంటా మని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని ప్రజా ప్రభుత్వం నిలబెట్టుకుంది. కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ కష్టాల్లో కూరుకుపోయిన విశాఖ ఉక్కు కర్మాగారానికి పూర్వవైభవం తీసుకొస్తుంది. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కొత్త ఊపిరి అందించిన ప్రధాని నరేంద్ర మోదీకి, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామికి ఆంధ్రప్రదేశ్ ప్రజల తరపున ధన్యవాదాలు. ఇది ఆత్మగౌరవం కోసం పోరాడిన విశాఖ ఉక్కు కార్మికుల విజయం. గత ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి అధికారాన్ని సొంత ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేయడం చూశాం. కేవలం అధికారం చేపట్టిన ఏడు నెలల్లోనే కేంద్రాన్ని ఒప్పించి ప్రత్యేక ప్యాకేజీ సాధించిన ప్రజా నేత చంద్రన్న పాలనలో రాష్ట్రానికి జరుగుతున్న మేలు కళ్లారా చూస్తున్నాం. సాహెూ నమో... సాహెూ చంద్రన్న... అని విద్య,


ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఇకపై గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ ఇదీ

- సచివాలయ పరిధిలో జనాభా ఆధారంగా మల్టీపర్పస్ ఫంక్షనరీస్

అమరావతి: 2500 మంది లోపు జనాభాకు ఇద్దరు మల్టీపర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఆరుగురు ఉంటారు.

- 2500 నుంచి 3500 మంది జనాభాకు ముగ్గురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఏడుగురు ఉంటారు.
- 3501 నుంచి ఆపై జనాభాకు నలుగురు మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, నలుగురు టెక్నికల్ ఫంక్షనరీస్ కలిపి ఎనిమిది మంది ఉంటారు.
- 2500 లోపు జనాభా కలిగిన ప్రాంతంలో ఆరుగురు సిబ్బందితో 3,562 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి.
- 2500 నుంచి 3500 మంది జనాభా కలిగిన ప్రాంతంలో ఏడుగురు సిబ్బందితో 5,388 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి.
- 3500 పైగా జనాభా కలిగిన ప్రాంతంలో 8 మంది సిబ్బందితో 6054 గ్రామ, వార్డు సచివాలయాలు ఉంటాయి.
- మొత్తం 15,004 గ్రామ వార్డు సచివాలయాలు ఉంటాయి.

ఏపీ కేబినెట్ సమావేశంలో ఆమోదించిన అంశాలివే..

1. ధాన్యం కొనుగోలుకు రూ.700 కోట్లు రుణం తీసుకోవడంపై ఆమోదం
2. ఏపీ మార్క్ ఫెడక్కు ప్రభుత్వ హామీ ప్రతిపాదనకు ఆమోదం
3. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల క్రమబద్ధీకరణకు ఆమోదం
4. గ్రామ, వార్డు సచివాలయాల్లో ఆర్టీజీఎస్ ఏర్పాటుకు ఆమోదం
5. తోటపల్లి బ్యారేజీ పై మినీ హైడల్ ప్రాజెక్టుల నిర్మాణాలకు ఆమోదం
6. కడప జిల్లా సీకేదిన్నెలో 2.595 ఎకరాల బదిలీకి స్టాంప్ డ్యూటీ మినహాయింపుకు ఆమోదం
7. అభ్యంతరం లేని ఆక్రమిత స్థలాల క్రమబద్ధీకరణ ప్రతిపాదనలకు ఆమోదం
8. ఫెర్రో అల్లాయ్స్ పరిశ్రమలకు విద్యుత్ టారిఫ్ తగ్గింపు ప్రతిపాదనపై కేబినెట్ ఆమోదం విద్యుత్ సుంకంలో
9. టారిఫ్ తగ్గింపును మార్చి వరకు పొడిగిస్తూ ఆమోదం
10. 62 నియోజకవర్గాల్లో 63 అన్న క్యాంటీన్ల ప్రారంభానికి ఆమోదం

విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన విచారణలు వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

పనితీరుపై ప్రభావం చూపిస్తుంది' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. క్రమశిక్షణ చర్యలు, శాఖపరమైన విచారణలకు సంబంధించినవి ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న అంశంపై ఉప ముఖ్యమంత్రి దృష్టి సారించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యూ.ఎస్., అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన కేసుల వివరాలు, అవి ఎంత కాలంగా పెండింగ్ లో ఉన్నాయి, అందుకుగల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబందిత శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న విషయం పవన్ కల్యాణ్ దృష్టికి వచ్చింది.

ఈ విధంగా కేసులు అపరిష్కృతంగా ఉండటం మూలంగా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేదు. సిబ్బంది తమ ఉద్యోగ కాల పరిమితిలో పదోన్నతుల్లోనూ వెనుకబడిన వారున్నారని గ్రహించారు.

ఈ క్రమంలో విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. అభియోగాలు వచ్చిన వారిపై విచారణ ప్రారంభించినపుడు దానికి తగిన పత్రాలు అందుబాటులో ఉండటం లేదనీ, ఇది విచారణ జాప్యానికి కారణం అవుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ తన శాఖల పరిధిలో విజిలెన్స్ రిపోర్టుల ఆధారంగా తీసుకునే చర్యల్లో వేగం పెంచేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను సూచించారు.

ఏదైనా విషయంలో అధికారులు, సిబ్బందిపై ఆరోపణలు వస్తే ప్రాథమిక విచారణ పకడ్బందీగా జరపాలన్నారు. ప్రాథమిక విచారణలోనూ బలమైన సాక్ష్యాలు సేకరించాలని, విచారణాధికారికి, ఆరోపణలు వచ్చిన ఉద్యోగికి మధ్య సన్నిహిత సంబంధాలు లేకుండా తొలి దశలోనే నిరోధించాలని స్పష్టం చేశారు. శాఖల్లోని అన్ని విజిలెన్స్, నాన్ విజిలెన్స్ కేసులను సరైన, సక్రమమైన రీతిలో తిరిగి విచారించి వేగంగా వాటిని పరిష్కరించేందుకు శాఖాధిపతులు దృష్టి సారించాలన్నారు.

తొలి రోజునే కీలక ఒప్పందం

మొదటి పేజీ తరువాయి..

ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ కి సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. వివిధ రంగాల్లో యువతకు ఉపాధి కల్పించేందుకు మార్కెట్ డిమాండ్కు అనుగుణంగా వివిధ కోర్సులు నిర్వహిస్తున్న తీరును ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు.

నైపుణ్యాల అభివృద్ధి (స్కిల్ డెవలప్మెంట్) శిక్షణలో పరస్పర సహకారంతో భాగస్వామ్యం పంచుకోవాలని ప్రతిపాదించారు. దీనికి ఐటీఈ ప్రతినిధి బృందం సాను కూలంగా స్పందించింది. యంగ్ ఇండియా స్కిల్ యూని వర్సిటీతో కలిసి పని చేసేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసింది. చర్చల అనంతరం నైపుణ్యాల అభివృద్ధిలో కలిసి పని చేసేందుకు ఐటీఈ, స్కిల్ యూనివర్సిటీ పరస్పర అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంపై యూనివర్సిటీ వీసీ సుబ్బారావు, సింగపూర్ ఐటీఈ ప్రతినిధి బృందం తరఫున అకడమిక్ అండ్ అడ్మిన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ పర్వేందర్ సింగ్ సంతకాలు చేశారు. ఆయనతో పాటు ఐటీఈ ఐటీ ఎడ్యుకేషన్ సర్వీసెస్ డిప్యూటీ డైరెక్టర్ ఫాబియన్ చియాంగ్ ఇందులో పాల్గొన్నారు. త్వరలోనే ఐటీఈ ప్రతినిధి బృందం హైదరాబాద్ను సందర్శించనుంది.

సింగపూర్ విదేశాంగ మంత్రితో సీఎం భేటీ

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ఉన్నతాధికారుల బృందం శుక్రవారం ఉదయాన్నే సింగపూర్కు చేరుకుంది. తొలి రోజు పర్యటనలో భాగంగా సింగపూర్ విదేశాంగ మంత్రి వివియాన్ బాలకృష్ణన్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఆయనతో విస్తృత చర్చలు జరిపారు. మౌలిక సదుపాయాల అభివృద్ధి, నదుల పునరుజ్జీవనం, నీటి వనరుల నిర్వహణ, హరిత ఇంధనం, పర్యాటకం, విద్య, నైపుణ్యాల అభివృద్ధి, ఐటీ పార్కుల అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. విస్తృత సహకారంతో పాటు పలు

అంశాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యాలపై ముఖ్యమంత్రి ఈ చర్చల్లో ప్రధానంగా దృష్టి సారించారు. మూడు రోజుల సింగపూర్ పర్యటన అనంతరం స్విట్జర్లాండ్‌లోని దావోస్ వేదికగా జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో ముఖ్యమంత్రి బృందం పాల్గొంటుంది.

విమానాశ్రయంలో ప్రవాసుల సందడి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని రెండు దేశాల పర్యటనకు వెళ్లిన రాష్ట్ర ప్రతినిధి బృందానికి సింగపూర్లో ప్రవాసులు ఘన స్వాగతం పలికారు. ముఖ్యమంత్రి వస్తున్నారనే సమాచారంతో సింగపూర్ విమానాశ్రయంలో తెలంగాణ ప్రవాసుల సందడి నెలకొంది. వారందరూ ముఖ్యమంత్రి బృందానికి స్వాగతం పలికారు. పర్యటన విజయవంతం కావాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

వసూళ్ల కోసం సోదరులతోపాటు రేవంత్ ఆరు టీములు పెట్టారు

మొదటి పేజీ తరువాయి..

ఆరు గ్యారెంటిలను అమలు చేసినట్టు చెప్పుకుంటున్న రేవంత్ మాటలు ఈ సంవత్సరం జోక్. మాది ముమ్మాటికి అన్నివర్గాల పార్టీ. హెడ్గేవార్ ను పొగిడిన రేవంత్ రెడ్డినే అసలు సిసలు ఆర్ఎస్ఎస్ మనిషి. ఏబీవీపీలో పనిచేసి, ఆర్ఎస్ఎస్ ప్రింటింగ్ ప్రెస్ లో పనిచేసింది రేవంత్ రెడ్డి..అయన వేసుకున్న నిక్కర్ కూడా ఖాకీ నిక్కర్ అని గతంలో అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిచిన ప్రతిచోట మోసాలకు పాల్పడుతుంది. గ్యారెంటీ ల పేరుతో ఓట్ల గారడినీ కాంగ్రెస్ పార్టీ చేస్తుంది.

కాంగ్రెస్ పార్టీని ఢిల్లీలో కూడా ముమ్మాటికి ప్రజలు తిరస్కరిస్తారు. ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు ఢిల్లీలో కాంగ్రెస్ ప్రయత్నం చేస్తుంది. నిన్నటిదాకా కలిసి వచ్చిన అరవింద్ కేజ్రీవాల్ పైన రేవంత్ రెడ్డి అడ్డగోలుగా నోరుపారేసుకున్నారు. రేవంత్ రెడ్డి ఒక అవకాశవాది మోసకారి. ఆయన ఎన్నికల హామీ తప్పితే ఏమనాల్సిన అవసరం లేదు. కానీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు వచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసి వెళ్లిపోయారు..

ఈరోజు మేము అడుగుతున్న ప్రతి ప్రశ్న ఆరోజు కాంగ్రెస్ పార్టీ ఓట్ల కోసం ప్రజలను మభ్యపెట్టి హామీ ఇచ్చింది. తెలంగాణ కాంగ్రెస్ చేస్తున్న మోసాల పైన కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ,సోనియా గాంధీ లను అడగాలి. ఇంతగా ఇక్కడి ముఖ్యమంత్రి మోసం చేస్తున్నా, కాంగ్రెస్ పెద్దలు ఎందుకు అడగడం లేదో ప్రజలు ఆలోచించాలి. కర్ణాటకలో ఇప్పటికే 15% బస్సు చార్జీలను పెంచారు.

ఈరోజు రైతుల కోసం మా పార్టీ పోరుబాట పట్టింది. అందులో భాగంగానే ఈరోజు మొదటి రైతు ధర్నా కార్యక్రమాన్ని చేపట్టాము. 21వ తేదీన నల్లగొండలో రైతు ధర్నా ఉంటుంది. స్థానిక సంస్థల కోసం రైతు భరోసా పేరుతో మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం రైతు భరోసాను కాంగ్రెస్ ఎత్తివేస్తుంది. కౌలు రైతులకు రైతు భరోసా ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి, ఇప్పుడు 22 లక్షల మంది గురించి మాట్లాడడం లేదు.

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి మాట ప్రతి హామీని నిలబెట్టుకోవాలి అప్పటిదాకా కాంగ్రెస్ ను వదిలిపెట్టము. రైతులకు, వ్యవసాయానికి కెసిఆర్ గారు చేసినంత సేవ దేశ చరిత్రలో ఎవరూ చేయలేదు. రైతుబంధు, రైతు బీమా , రైతు వేదికలు, సాగునీరు వంటి అనేక విప్లవాత్మక కార్యక్రమాలను కేసీఆర్ తీసుకువచ్చారు. మా పార్టీకి ఆయువు పట్టుగా ఉన్న రైతన్నల కోసం నిరంతరం ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకు వస్తూనే ఉంటాము.

విచారణల పేరుతో ఎంత డైవర్షన్లు చేసినా మా పోరాటం ఆపము.. మళ్లీ చెబుతున్నాను రేవంత్ రెడ్డికి ధైర్యం ఉంటే ఆయన జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో కానీ ఇంకెక్కడైనా లైవ్ లో లై డిటెక్టర్ పరీక్షకు రావాలి. దమ్ముంటే రేవంత్ రెడ్డి ఒప్పుకోవాలి. తనపై కేసు వాదించేందుకు న్యాయవాదులకు కోట్ల రూపాయలను ఈ ప్రభుత్వం కుమ్మరిస్తున్నది. మాపై చేసే వేధింపుల కోసం ప్రజల సొమ్మును దండగ చేయడం ఎందుకు ? ప్రజా కోర్టులోనే తేల్చుకుందాం దమ్ముంటే రేవంత్ రెడ్డి రావాలి.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్లు వృధా చేసింది%్ర% ఈ డబ్బులతో వందల మంది రైతన్నలకు, వృద్ధులకు ఆర్థిక భరోసా అందించవచ్చు. కేవలం ఐదు పది లక్షల రూపాయలతో లైవ్లో డిబేట్ పెట్టి లై డిటెక్టర్ పెడితే ఎవరు తప్పు చేశారు తెలిసిపోతుంది కదా ఏమీ లేనటువంటి ఏసీబీ కేసును ప్రజలను డైవర్ట్ చేసేందుకు ప్రభుత్వం వాడుకుంటుంది. ఏసీబీ , ఈడీ చేసిన విచారణలో ఎలాంటి అవినీతి లేదన్న విషయాన్ని స్పష్టం చేశారు.

గ్రీన్ కో కంపెనీకి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం వలన ఒక రూపాయి అయినా లాభం జరిగిందా ? ఆ కంపెనీకి ఎలాంటి లబ్ధి చేయనప్పుడు క్విడ్ ప్రో కో అని మాట ఎలా వర్తిస్తుంది? ప్రభుత్వం ఖర్చు చేసిన 46 కోట్లలో పైసా అయినా మాకు వచ్చిందా? ఆ రేసు రద్దు వలన ప్రభుత్వానికీ నష్టం జరిగింది. ఒక్క ఏడాది పాటు డబ్బులు వెనక్కి తేవడానికి ఏం చేసారు?

గతంలో చెప్పినట్లు మంత్రి గా నేను నిర్ణయం తీసుకున్నాను. దానికి కట్టుబడి ఉన్నాను. కొన్ని రోజులు కాళేశ్వరం, కొన్ని రోజులు ఫోన్ టాపింగ్.. ఇలా ఈ రాష్ట్ర ప్రభుత్వం టైం పాస్ చేస్తుంది. మేము గతంలో చేసిన పెట్టుబడి ప్రయత్నం ఫలితంగానే, ఈరోజు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. ఉపాధి అవకాశాలు దొరుకుతున్నాయి. కానీ 40 వేల కోట్ల రూపాయల ప్రకటనలు చేసిన రేవంత్ రెడ్డి.. పెట్టుబడులు ఏవి కూడా తెలంగాణకు రాలేదు.

రాష్ట్రంలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి. పార్టీ మారిన 10 నియోజకవర్గాల్లో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి. ఇప్పటికే ఈ మేరకు సుప్రీంకోర్టు తీర్పు ఉంది. కాంగ్రెస్ పార్టీ తరఫున అప్పుడు వాధించిన న్యాయవాది ఆర్య సుందరం ఉప ఎన్నికల పైన వాదిస్తున్నారు. ఈ సంవత్సరంలో కచ్చితంగా ఉప ఎన్నికలు వస్తాయి. మాకు ఆ పది నియోజకవర్గాల్లో అనేకమంది పోటీకి సిద్ధంగా ఉన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మా పార్టీ శ్రేణులు ఉత్సాహంగా ఉన్నాయి.

మాకు జైలు కానీ, ప్రభుత్వాల బెదిరింపులు కానీ వేధింపులు కానీ కొత్త కాదు. గతంలో తెలంగాణ కోసం ఇవన్నీ ఎదుర్కొన్నాం. మాపైన విమర్శలు చేస్తున్న బిజెపి నేతలు తమ ఉత్సాహాన్ని.. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీల అమలు చేయకుండా చేస్తున్న మోసాన్ని ఎండగట్టడంలో ఉపయోగించండి. కాంగ్రెస్ పార్టీ చేసిన అమృత్ స్కాం.. బియ్యం స్కాం.. కాంగ్రెస్ నాయకుల పైన ఈ.డి దాడులను ప్రశ్నించడం పైన చూపించండి.

బిజెపి-కాంగ్రెస్, ఈడీ-ఏసీబీ కలిసి కేసులు పెట్టుకున్న మేము ప్రజల తరఫున ప్రశ్నించడం అపము. ఎన్నికల అప్పుడు మాత్రమే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఒకరినొకరు విమర్శించుకుంటారు... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇయ్యకుండా స్థానిక సంస్థల ఎన్నికలకు పోతే ఊరుకోము. బడుగు బలహీన వర్గాల తరఫున కాంగ్రెస్ ను ప్రశ్నిస్తాం.

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి జగిత్యాలలో జరుగుతున్న అంశాల పైన, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాల పైన దృష్టి సారిస్తే మంచిది. సొంత పార్టీ నాయకులను చంపుతున్న కాంగ్రెస్ పై ఫోకస్ చేయాలి. సొంత పార్టీలో ఉండి తమ సొంత పార్టీ నాయకులను హత్య చేస్తే కూడా కాపాడుకోలేని వారు మా గురించి మాట్లాడుతున్నారు. రాహుల్ గాంధీ కూడా నేషనల్ హెరాల్డ్ మరియు ఆర్ఎస్ఎస్ ను తిట్టిన కేసులో సుప్రీంకోర్టులో వేసిన క్వాష్ పిటీషన్ వెనక్కి తీసుకున్నారు. మరి రాహుల్ గాంధీ చేస్తే ఒప్పు. మేము చేస్తే తప్పు అవుతుందా?

నాకు ఉన్న అన్ని న్యాయపరమైన హక్కులను వినియోగించుకుంటే తప్పు ఏమిటి? లేకుంటే ప్రభుత్వం చేస్తున్న దుష్ట ప్రచారాన్ని, తన మీడియా సంస్థలతో చేస్తున్న మీడియా ట్రెయిల్ ను అంగీకరించినట్టే అవుతుంది. అందుకే కోర్టులో నాకు ఉన్న అవకాశాలను ఉపయోగించుకున్న.

విశాఖ ఉక్కుకు రూ.11,440 కోట్లతో ప్యాకేజీ

మొదటి పేజీ తరువాయి..

నెలకొన్న వేళ కేంద్రం గుడ్ న్యూస్ చెప్పింది. స్టీల్ ప్లాంట్ కు భారీ ప్యాకేజీ అనౌన్స్ చేసింది. నష్టాల్లో ఉన్న ప్లాంట్ గట్టెక్కేందుకు ఉపయోగ పడనున్న ఆర్థిక ప్యాకేజీ.. ఆర్థిక కష్టాల్లో ఉన్న వైజాగ్ స్టీల్ ప్లాంట్ ను గట్టెక్కిం చేందుకు ఈ ప్యాకేజీ ఉపయోగపడుతుందనే అభిప్రాయం వ్యక్తమవు తోంది.నష్టాల్లో ఉన్న ఉక్కు పరి శ్రమకు ఈ ప్యాకేజీ కొత్త ఊపిరి అందించనుందని కార్మిక సంఘాలు అభిప్రా యపడ్డాయి. స్టీల్ ప్లాంట్ ఆపరేషనల్ పేమెంట్స్ కోసం ఆర్థిక ప్యాకేజీని కేంద్రం అధికారికంగా ప్రకటించింది.

థ్యాంక్స్.. మోదీజీ!

మొదటి పేజీ తరువాయి..

1996లో స్టీల్ ప్లాంట్‌కు ఇబ్బందులు వస్తే నాటి ప్రధాని వాజ్ పేయితో మాట్లాడి రూ.1650 కోట్లు సాధించాము. స్టీల్ ప్లాంట్ కు ఎప్పుడు ఇబ్బంది వచ్చినా ఆదుకుంది ఎన్డీఏ ప్రభుత్వమే. అదే సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్నదీ తెలుగుదేశమే.

గత పాలకులు స్టీల్ ప్లాంట్ ను నిర్లక్ష్యం చేశారు

గడిచిన ఐదేళ్లలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను నిర్లక్ష్యం చేయడంతో ఇబ్బందులు ఎదురయ్యాయి. స్టీల్ ప్లాంట్ ను కాపాడతామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. ఇందుకోసం విశాఖ ఎంపీ భరత్ తనవంతు కృషి చేశారు. ఢిల్లీలో అనేక సమా వేశాలు నిర్వహించాము. ఒకసారి ఢిల్లీలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ రాత్రి పన్నెండున్నరకు సమీక్ష చేశారు. పట్టుదలతో పనిచేశాం. చిత్తశుద్ధితో ముందుకెళ్లాం. ప్రధాని మోదీ సానుకూలంగా స్పందించారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం

విశాఖ ప్రజల అభీష్టం, కార్మికుల శ్రమ ఫలించింది. నేను విశాఖలో పనిచేసే కార్మికులకు ఒకటే విన్నవిస్తున్నాను. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను సమర్థవంతంగా నిర్వహించడంలో మేనేజ్మెంట్, కార్మికులు బాధ్యత తీసుకోవాలి. ఈ ఫ్యాక్టరీకి సమర్థవంతులైన సీఈవోను నియమిస్తాము. కావాల్సిన వనరులను సమీకరిస్తాం. స్టీల్ ప్లాంట్ కు 20 వేల ఎకరాల భూములున్నాయి. దేశంలో ఎక్కడా ఏ స్టీల్ ప్లాంట్ కు ఇంత విలువైన భూమి లేదు. అందరం కలిసి కష్టపడితే మంచి ఫలితాలు వస్తాయి. నేను కూడా శ్రద్ధ పెడతాను. ప్యాకేజీ ఇచ్చిన కేంద్రం మెచ్చుకొనేలా పనిచేద్దాము.

ఏడు నెలల్లో అద్భుత ఫలితాలు సాధించాం

ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన హామీలన్నీ నెరవేర్చుకుంటూ వస్తున్నాం. అమరావతికి కేంద్రం రూ. 15000 వేల కోట్లు ఈఏపీ ద్వారా ఇప్పించింది. నిలిచిపోయిన పోలవరానికి రూ. 12,157 వేల కోట్లు సాధించాము. రైల్వే జోన్‌కు ప్రధాని శంకుస్థాపన చేశారు. ఏడు నెలల్లో రూ.4 లక్షల కోట్ల పెట్టు బడులకు ఒప్పందాలు జరిగాయి. రూ. 2 లక్షల 8 వేల కోట్ల పనులకు ప్రధాని శంకుస్థాపన, ప్రారం భోత్సవాలు చేశారు. టీసీఎస్ రాకతో యువతకు ఉద్యోగాలు వస్తాయి. గూగుల్, ఏఐ, డేటా సెంటర్ తో మంచి ఫలితాలు వస్తాయి. ఇక్కడి నుంచి సింగపూర్ కు సీ కేబుల్ వేసి అనుసంధానిస్తాము.

గ్రీన్ హైడ్రోజన్ పై ఎన్టీపీసీ, జెన్ కో జాయింట్ వెంచరుగా రూ.లక్షా 80 వేల కోట్లు ఖర్చు పెట్టబోతున్నాం. మిథల్ ప్రాజెక్టుకు 14 మిలియన్ మెట్రిక్ టన్నుల ఐరన్ ఓర్ ఇచ్చేందుకు కేంద్రం ఒప్పుకుంది. ఇది నక్కపల్లి దగ్గర తొందరలోనే ప్రారంభమవుతుంది. ఒక స్టీల్ సిటీ రానుంది. నక్కపల్లిలో స్టీల్ సిటీనే కాకుండా రూ. 14,000 వేల కోట్లతో ఫార్మా సిటీ వస్తోంది. దీని వల్ల 70 వేల మందికి ఉద్యోగాలు వస్తాయి.

త్వరలోనే విశాఖ-అనకాపల్లి కలిసిపోతాయి. ఓర్వకల్లులో రూ.2,786 కోట్లతో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ, కొప్పర్తిలో ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీకి రూ.2,137 కోట్లు మంజూరయ్యాయి. రూ.55 వేల కోట్ల వ్యయంతో జాతీయ రహదారులన్నీ రాబోయే రెండు, మూడేళ్లలో పూర్తవుతాయి. అమరావతికి 8 లైన్ల అవుటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రాన్ని అను మతి కోరాను. రూ.400 కోట్లతో టూరిజం కారిడార్ రాబోతోంది. సూర్యలంక, శ్రీశైలం, రాజమహేంద్ర వరం, సంగమేశ్వరాలయం వంటి ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధి చేస్తాం.

గత ఐదేళ్లలో రాష్ట్రమంతటా చీకట్లే

ఈ ఏడాది రాష్ట్ర వృద్ధి రేటు 12.95 శాతానికి చేరింది. దీన్ని 15 శాతానికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పెట్టుకున్నాము.

అభివృద్ధి సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తున్నాము. ఏడు నెలల క్రితం రాష్ట్రమంతటా చీకటే ఉంది. అన్ని వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. కేంద్ర నిధులనూ దారిమళ్లించారు. మరో నాలుగైదు నెలల్లో అన్ని వ్యవస్థలను గాడిన పెడతాం. 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చి తీరుతాం. ఉన్న ఉద్యోగాలు కాపాడుకుంటూనే కొత్త ఉద్యోగాలు కల్పిస్తాము. మరోసారి విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ఇచ్చిన ప్రధాని మోదీకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు.

ఏబీకి ఒక రూలు.. సునీల్‌కు మరో రూలా?

మొదటి పేజీ తరువాయి..

అనుచరులు.. చంద్రబాబునాయుడు-తులసిబాబు ఫొటోలు, పార్టీ జెండాలతో భారీ సంఖ్యలో ఒంగోలు ఎస్పీ ఆఫీసుకు వచ్చి నానా హంగామా సృష్టించారు. అడ్డుకున్న పోలీసునుద్దేశించి గుడివాడ రండి చూసుకుందాం అని ర భస చేసిన వైనం, అటు పార్టీ వర్గాలను ఆశ్చర్యపరిచింది.

తర్వాత గుడివాడ ఎమ్మెల్యే రాము స్వయంగా కోర్టు వద్దకు వచ్చి, డిప్యూటీ స్పీకర్ రాజు గుండెలపై కూర్చు న్నారనే ఆరోపణలు ఉన్న తులసిబాబును పరామర్శించారు. దీనిపై టీడీపీ సోషల్‌మీడియా సైనికులు శివమెత్తారు. "అసలు టీడీపీ ఎటు పోతోంది? మేనేజ్‌మెంట్ కోటా టికెట్లు ఇస్తే ఇంతే ఉంటుంది. రాజును హింసించిన నిందితుడికి పార్టీ ఎమ్మెల్యే వచ్చి మద్దతునిస్తే పార్టీ ఇంకా ఎందుకు మౌనంగా ఉంది? ఆ ఎమ్మెల్యేకు కనీసం షోకాజ్ నోటీసు ఇచ్చే ధైర్యం పార్టీకి లేదా? పార్టీకి క్రమశిక్షణ కమిటీ ఉందా? ఉంటే అది పనిచేస్తోందా? పార్టీ మౌనం క్యాడర్‌కు ఏం సందేశం పంపిస్తుంది? ఇందుకేనా మేం జగన్‌ను గద్దెదిగాలని ప్రాణాలు పణంగా పెట్టి, కేసులు ఎదుర్కొని పోరాటాలు చేసింది" అంటూ శివాలెత్తారు.

ఈ క్రమంలో తనను హతమార్చేందుకు ప్రయత్నించిన సునీల్‌ను సస్పెండ్ చేసి, ఆయనపై చర్యలు తీసుకోవాలంటూ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు చేసిన ఫిర్యాదు.. ఆమేరకు ఆయన ఇచ్చిన ఆధారాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం.. తాజాగా సునీల్‌పై విచారణ కమిటీ వేసింది. అయితే ఈ నిర్ణయంపై టీడీపీ, పోలీసు వర్గాల్లో విస్మయం వ్యక్తమవుతోంది. సస్పెండ్ చేయకుండా కేవలం విచారణ కమిటీ వేస్తే, ఆయన సాక్షులను ప్రభావితం చేస్తారన్న ముందుచూపు ప్రభుత్వానికి లేకపోవడంపై పోలీసువర్గాల్లో ఆశ్చర్యం వ్యక్తమవుతోంది.

సునీల్‌ను గత ఏడాది అక్టోబర్‌ను ప్రభుత్వం వివరణ కోరగా, ఆయన నవంబరులో వాటికి సమాధానం ఇచ్చారు. అసలు అప్పుడే సస్పెండ్ చేయకుండా మంచి ప్రభుత్వం మీనమేషాలు లెక్కించిందంటూ, టీడీపీ సోషల్‌మీడియా సైనికులు విరుచుకుపడ్డారు.సునీల్‌ను సస్పెండ్ చేయకుండా అడ్డుపడుతున్న శక్తులెవరంటూ విమర్శల వర్షం కురిపిం చారు. జగన్ ప్రభుత్వం నాటి డీజీ ఏబీ వెంకటేశ్వరరావును ఒకే కారణంపై సుప్రీంకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా, రెండుసార్లు సస్పెండ్ చేసిన వైనాన్ని సోషల్‌మీడియా సైనికులు గుర్తు చేశారు

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025

బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్ కౌంటర్

- 19 మంది మావోయిస్టులు మృతి
- జనవరిలోనే ఇప్పటివరకు 27 మంది మావోయిస్టులు మృతి
- 9 మంది భద్రతా బలగాలు మందుపాతర పేలుడులో మృతి
- గత ఏడాది 270 మందికి పైగా మావోయిస్టుల మృతి
- ఈ నెల 6న జరిగిన మందు పాతరలో 9 మంది జవాన్లు మృతి

ఛత్తీస్‌గఢ్: బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఎన్‌కౌంటర్‌లో 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. నిన్న ఉదయం 9 గంటలకు ప్రారంభం అయిన ఎన్‌కౌంటర్‌లో ముందుగా నలుగురు చనిపోగా.. ఆ తర్వాత మృతుల సంఖ్య 12కు పెరిగింది.

ఈ రోజు ఉదయం వరకు మొత్తంగా 19 మంది మావోయిస్టులు మృతి చెందారు. తెలంగాణ సరిహద్దు బీజాపూర్‌లోని మరూర్ బాకా, పూజారి కంకేర్ ప్రాంతంలో మావోయిస్టులకి, భద్రతా బలగాలకు మధ్య కాల్పులు జరిగాయి.

ఈ ఎన్‌కౌంటర్‌లో 19 మంది నక్సలైట్ల మృతి చెందినట్లుగా భద్రత బలగాలు స్పష్టం చేశారు. ఎన్‌కౌంటర్ జరిగిన స్థలం నుండి ఎస్ఎల్ఆర్, బీజీసీ, ఇతర ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఎన్‌కౌంటర్‌లో పాల్గొనేం దుకోసం బీజాపూర్, సుకమా, దంతేవాడ జిల్లా నుంచి కోబ్రా, డీఆర్జీ, సీఆర్పీఎఫ్ జవాన్లు దాదాపుగా వెయ్యి మంది వరకు తరలి వెళ్లినట్లుగా తెలుస్తుంది.మావోయిస్టులు సమావేశం అవుతున్న సమాచారం మేరకు ఈ భద్రత బలగాలు అక్కడికి వెళ్లి కాల్పులు జరిపారు. సమావేశం అనంతరం మావోయిస్టులు అడవిలోకి వెళుతుండగా.. వారి వెంటపడి చంపినట్లుగా తెలుస్తోంది. భారీగా తరలి వచ్చిన భద్రత బలగాలు మావోయిస్టులను ఎవరినీ వదిలిపెట్టకుండా వెంటపడినట్లు తెలుస్తోంది.

ఈ ఒక్క జనవరిలోనే ఇప్పటివరకు 27 మంది మావోయిస్టులు మృతి చెందారు. కాగా భద్రత బలగాలు 9 మంది మందుపాతర పేలుడులో మృతి చెందారు. గత ఏడాది 270 మందికి పైగా మావోయిస్టులు పోలీసుల చేతిలో మృతి చెందారు. బీజాపూర్ జిల్లా కుట్టు వద్ద ఈ నెల 6న జరిగిన మందు పాతరలో 9 మంది జవాన్లు మృతి చెందారు. దీంతో అదే ప్రాంతంలో మావోయిస్టుల ఏరివేతపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. వరుస ఎన్‌కౌంటర్‌లు బీజాపూర్ జిల్లాలోనే పోలీసులు చేపట్టారు.

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేయాలి

- శాఖల వారీగా ప్రతినెలా ఖర్చు వివరాలు వెల్లడించాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్: ప్రతి శాఖలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు సకాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈరోజు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం అమలు తీరుపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశంలో సమావేశం నిర్వహించారు.

సబ్ ప్లాన్ చట్టం ప్రకారం శాఖల వారీగా చేసిన ఖర్చు వివరాలను ప్రతి నెల రోజులకు ఒకసారి వెల్లడించాలని అధికారులను ఆదేశించారు. ఉన్న నిధులను సంపూర్ణ స్థాయిలో వినియోగించాలని కోరారు. సబ్ ప్లాన్ చట్టం ప్రకారం చేస్తున్న వ్యయం ఆయా వర్గాల్లో ఆదాయం బాగా పెరిగేలా, ఆస్తులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.

వీటికి సంబంధించిన పూర్తి వివరాలతో ఈనెల 23న నిర్వహించ బోయే సమావేశానికి రావాలని అధికారులను కోరారు. సబ్ ప్లాన్ చట్టం కోటా ప్రకారం ఇప్పటివరకు నిధులు ఖర్చు చేయని శాఖల అధికారులు రాబోయే రెండు నెలల్లో లక్ష్యాన్ని చేరుకునేందుకు ఎటువంటి ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారని ఆయా శాఖ అధికారులను ప్రశ్నించారు. బడ్జెట్ యేతర నిధులు ఖర్చు చేసే సమయంలోను ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం జనాభా దామాషా లో నిధుల ఖర్చు జరిగిందా? లేదా? అందుకు సంబంధించిన సంపూర్ణ సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు. అమలుకు సంబంధించి గత ఎనిమిది సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్ నివేదికను సమావేశాలు సంబంధిత అధికారులు ప్రదర్శించారు.

సెస్ అధికారులు పరిశీలించిన అంశాలు, వారు పరిశీలించిన అంశాలపై అధికారులు సాధించిన ఫలితాలను డిప్యూటీ సీఎం ఆరా తీశారు. ఇకనుంచి సెస్ అధికా రులు తమ నివేదికలను ఫైనాన్స్, ప్లానింగ్ శాఖ అధికారులకు అందజేసి వారితో తరచూ సమావేశం కావాలని సెస్ అధికారులను ఆదేశించారు. అటవీ భూముల్లో సోలార్ పవర్ ద్వారా మోటార్లు వినియోగించడం. ఆయా భూముల్లో వెదురు, అవకాడో, పామాయిల్ వంటి వాటితోపాటు అంతర పంటల సాగు ప్రాజెక్టులు డిజైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకం పనులను అను సంధానం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రయత్నం ద్వారా అడవులను సంరక్షించ డంతో పాటు ఆదివాసి, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయని తెలిపారు.

మూసి పునర్జీవనం కార్యక్రమంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలను గుర్తించి స్వయం సహాయక సంఘ సభ్యులుగా చేర్పించి వారికి వడ్డీ లేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోరవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు ఆయా వర్గాలకు అందించాలని సూచించారు. ఇందిర జల ప్రభ, మరమ్మతులకు గురైన ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించి ఎస్సీ, ఎస్టీ రైతులకు ఆర్థిక చేయూతను అందించాలన్నారు.

ఆర్థిక సంవత్సరంలో సబ్ ప్లాన్ చట్టం ప్రకారం నిధులు ఖర్చు చేసేందుకు వివిధ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలతో ఎస్సీ, ఎస్టీ శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు సమావేశమై ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, వికాస్ రాజ్, మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, ఎస్టి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబంలో కుటీర పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి

- విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్

విజయవాడ: డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో గ్రామాల్లోని ప్రతి కుటుంబంలో కుటీర పరిశ్రమల ద్వారా స్వయం ఉపాధి సాధించవచ్చు అని తద్వారా కుటుంబాల ఆర్థిక స్థితి పెంచుకోవచ్చని విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. శుక్రవారం విజయవాడ పార్లమెంటు సభ్యుని కార్యాలయంలో జరిగిన జిల్లాలోని అన్ని మండల డ్వాక్రా సంఘాల సమైక్యల అధ్యక్షులు సమావేశంలో కేశినేని శివనాథ్ చిన్ని పాల్గొని వారితో మాట్లాడారు.

ముఖ్యమంత్రి గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త తయారు కావాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని. దాన్ని సాధించడానికి జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ మరియు పంచాయతీరాజ్ ద్వారా అనేక కుటీర పరిశ్రమలు పై ఉపాధి అవకాశాలు అవగాహన కార్యక్రమాలు పెంపొందించడానికి రెండవసారి హైదరాబాదులో ఉన్న జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థ కు ఎన్టీఆర్ జిల్లాలోని అన్ని మండలాల్లోని డ్వాక్రా సంఘాల సమైక్య అధ్యక్షులను పంపిస్తున్నామని అన్నారు.

వీరు అక్కడ ఎన్ ఐ ఆర్ డి నిర్వహిస్తున్న కుటీర పరిశ్రమలను అవగాహన చేసుకుని వారి మండలాల్లోని ఆ కుటీర పరిశ్రమలు వేటికి అణువుగా ఉన్నాయో అధ్యయనం చేసి వాటిని అమలు చేయాలని తద్వారా ప్రతి కుటుంబంలో వ్యాపారవేత్తలను తయారు చేయాలని కోరినారు. ఈ రకంగా జిల్లాలో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే దానికి కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న అనేక పథకాలను ఈ జిల్లాలో అమలు చేయడానికి తను కృషి చేస్తానని అన్నారు.

ఈ అవకాశాన్ని జిల్లాలోని డ్వాక్రా సంఘాల్లోని సభ్యులందరూ మరియు నిరుద్యోగ యువత ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని తో పాటు అధికారులు. అన్ని మండలాల సమైక్యల అధ్యక్షులు మరియు జిల్లా సమైక్య అధ్యక్షురాలు కందుల కల్పన, ప్రోగ్రాం కోఆర్డినేటర్లు జీవీ నరసింహారావు. సొంగ సంజయ్ వర్మ మరియు తెలుగు మహిళా అధ్యక్షురాలు కార్పొరేటర్ చెన్నుపాటి ఉషారాణి . తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలి

- మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట: వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో కంది కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కందుల మద్దతు ధర 7,550 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, రైతులు మద్దతు ధరకు కందులను అమ్ముకోవాలని అన్నారు. వడ్లకు 48 గంటల్లో పేమెంట్ చేశా మని, సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇచ్చామని మంత్రి తెలిపారు.

ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా ఇస్తామని ప్రకటిం చారు. వ్యవసాయ భూముల అన్నింటికి, రైతు భరోసా అర్హులైన లబ్ధిదారులు ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందిస్తామని, భూమిలేని రైతు కూలీలకు రూ 12,000 చెల్లిస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సోమవారం (జనవరి 7వ తేదీ) సిద్దిపేట జిల్లా, అక్కన్నపేట మండలం, రామవరంలో రూ. 25 కోట్లతో చేపట్టే హుస్నాబాద్ – రామవరం డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

హుస్నాబాద్‌లో మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. వ్యవసాయ యోగ్యమైన భూములకు ఏడాదికి రెండు దఫాలుగా ఎకరానికి రూ.12 వేలు రైతుల అకౌంట్‌లో జమ చేస్తామని చెప్పారు. గుట్టలు, రాళ్లు రప్పలు, రోడ్లు, నాలా కన్వెన్షన్ ఉన్న భూములకు రైతు భరోసా పథకం వర్తించదని స్పష్టం చేశారు. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ కానుక కింద రూ.12 వేలు అందజేస్తామని తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని మంత్రి తెలిపారు.

మనకు రావాల్సిన వాటా రావడం లేదు

- విభజన హామీల అమలుకు తెలంగాణ పార్టీలు కూడా సహకరించాలి
- విభజనకు అప్పటి సీఎం రోశయ్య మద్దతు తెలపలేదు
- రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్

మహానాడు: బీజేపీ పెద్దలు, చిరంజీవి స్నేహపూర్వకంగా ముందుకు వెళ్తున్నారని, అంతకు మించి తనకు ఏమీ తెలియదని రాజ్య సభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేశ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అనుభవం వల్ల కూటమి ఏడు నెలల పాలన అద్భుతంగా ఉందని చెప్పారు. విభజన హామీల అమలు దిశగా రేవంత్ రెడ్డి చర్యలు మొదలు పెట్టాలని, విభజన హామీల అమలుకు తెలంగాణ పార్టీలు కూడా సహకరించాలని చెప్పారు. ఏపీ పారిశ్రామికవేత్తలు ఏపీలో ట్యాక్సులు కడుతున్నారని, వాటిలో మనకు రావాల్సిన వాటా రావడం లేదని అన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవ తీసుకోవాలని అన్నారు. ఏపీ సమైక్య రాష్ట్రంగా ఉండాలని పోరాటం మొదలు పెట్టింది తానేనని తెలిపారు. తెలంగాణ విభజనకు అప్పటి సీఎం రోశయ్య మద్దతు తెలపలేదని, ట్యాంక్‌బండ్‌పై విగ్రహాలు పగలగొట్టే ందుకు ఆందోళనకారులు వచ్చినప్పుడు, కృష్ణదేవరాయల విగ్రహం పగలగొట్టే ముందు తమపై దాడి చేయాలని కోరానని, దీంతో ఆందోళనకారులు తమను గౌరవించి వెనక్కి వెళ్లారని చెప్పారు.

ఘనంగా ఆచార్య యార్లగడ్డ విరచిత "సమరశీల ధీర వనిత కమలా హారిస్" పుస్తకావిష్కరణ

- త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి చేతుల మీదుగా నేడు లోక్ నాయక్ పురస్కారాలు

విశాఖపట్టణం: విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు, పద్మ భూషణ్ , ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ విరచిత సమరశీల ధీర వనిత కమలా హారిస్ పుస్తకాన్ని విశాఖపట్నం లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో మాజీ మేయర్ రాజన రమణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ మహిళలు సమాజ పురోగతికి నిత్య నూతనంగా మార్గనిర్దేశం చేస్తారని చెప్పారు.

"మహిళలు సమాజ పురోగతికి మూల స్తంభాలు. వారి శాంతియుత నిబద్ధత సమాజాలను పునరుత్థానపరుస్తుంది, ప్రపంచానికి శక్తివంతమైన ఆదర్శంగా నిలుస్తుంది," అని ఆమె పేర్కొన్నారు. సమరశీల ధీర వనిత కమలాహారిస్ పుస్తకాన్ని తొలి కాపీని ప్రముఖ పారిశ్రామికవేత్త పోర్టు బ్రహ్మానందం స్వీకరించారు. ఆయన పుస్తకంలోని విషయాలను ప్రశంసిస్తూ, మహిళలు అనేక అడ్డంకులను అధిగమించి, భవిష్యత్తు తరాల కోసం ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు.

రచయిత ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పుస్తక రచన ప్రేరణ గురించి వివరిస్తూ "కమలా హారిస్ ధైర్యం, నిర్ణయం, సమానత్వం కోసం నిబద్ధతను ప్రతిబింబిస్తారు," అని అన్నారు. ఈ పుస్తకం కమలా హారిస్ యొక్క రాజకీయ జీవితాన్ని మాత్రమే కాకుండా,ప్రపంచవ్యాప్తంగా మహిళల నాయకత్వం, వారి సాంఘిక పరివర్తనపై ఉన్న ప్రభావాన్ని చూడడానికి కూడా అవకాసం కల్పిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం మహిళల సాధికారత, సాంఘిక న్యాయంపై చర్చించే ఒక ఉత్తేజకరమైన వేదికగా నిలుస్తుందని వివరించారు,

ఎన్టీఆర్ జయంతి సందర్భంగా నేడు లోకనాయక్ ఫౌండేషన్ పురస్కారాలు

పుస్తకావిష్కరణ అనంతరం ఆచార్య యార్లగడ్డ లోక్‌నాయక ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమాజ సేవా కార్యక్రమాల గురించి చెప్పారు. ఈ సంస్థ సాంఘిక న్యాయం కోసం పనిచేస్తున్న వారికి గుర్తింపు ఇవ్వడానికి కట్టుబడి ఉందన్నారు. ప్రతి ఏడాది జనవరి 18న, ఫౌండేషన్ "ఎన్.టి. రామారావు" వారసత్వాన్ని గుర్తించి, వారి సాంఘిక న్యాయపోరాటాన్ని పురస్కరించుకుని సమాజంలోని నాయకులను సత్కరిస్తోందన్నారు. ఎన్.టి. రామారావు నాయకత్వం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం చేసిన పోరాటం రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని, లోక్ నాయక్ ఫౌండేషన్ ఈ వారసత్వాన్ని కొనసాగించడానికి కృషి చేస్తోందని వైఎల్ పి తెలిపారు.

మరోవైపు ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శతాబ్ది ఉత్సవాలు రేపు ముగియబోతున్నాయన్నారు. రాజన రమణి, పోర్టు బ్రహ్మానందం సైతం సాంఘిక మార్పు కోసం కృషి చేస్తున్న వారిని గుర్తించడంవల్ల సమాజంలో చైతన్యం పెరుగుతుందని తెలిపారు.

శనివారం సాయంత్రం 6గంటలకు ఆంధ్రా విశ్వవిద్యాలయం అసెంబ్లీ హాల్‌లో నిర్వహించే లోక్ నాయక్ ఫౌండేషన్ పురస్కారాల ప్రదానోత్సవం కార్యక్రమానికి త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేన రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారు.

ఏపీతో కలిసి పని చేయడానికి సిద్ధం

- ప్రభుత్వానికి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తాం
- స్వర్ణాంధ్ర-2047 సాధనకు తోడ్పడతాం.
- మా సేవలు వినియోగించుకోండి
- ఏపీని కోరిన ఎన్ఐఎస్‌జీ
- ఆర్టీజీఎస్‌లో ప్రభుత్వాధికారులతో సమావేశం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌తో కలిసి పని చేయడానికి తాము ఎంతో ఆసక్తితో ఉన్నామని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ ఇన్సిటిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ (ఎన్ ఐ ఎస్ జీ) సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ బన్సల్ అన్నారు. ప్రభుత్వ శాఖలకు కావాల్సిన సాంకేతిక సహకారం అందివచడానికి తాము సుముఖంగా ఉన్నామన్నారు.

శుక్రవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)లో ఎన్ఐఎస్‌జీ సంస్థ ప్రతినిధుల బృందం రాష్ట్ర ప్రభుత్వాధి కారులతో సమావేశమైంది. ఈ సందర్భంగా రాజీవ్ బన్సల్ మాట్లాడుతూ నేషనల్ ఇన్సిటిట్యూట్ ఫర్ స్మార్ట్ గవర్నెన్స్ సంస్థ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సహా వివిధ రాష్ట్రాల్లో చేపడుతున్న వివిధ కార్యకలాపాల గురించి కూలంకుషంగా వివరించారు. ఆయా రాష్ట్రాలకు వారి అవసరాలను బట్టి ఈ-గవర్నెన్స్, స్ట్రాటజీ ప్లానింగ్, డిజైనింగ్ తదితర రంగాల్లో సహకారం అందించడంతో పాటు ఆధునిక సాంకేతిక ప్రపంచంలో వస్తున్న సరి కొత్త టెక్నాలజీలను ప్రభుత్వాలు సమర్థవంతంగా వినియోగించుకోవడానికి అవసరమైన సహకారం తాము అందిస్తామని చెప్పారు.

తమది ఎలాంటి లాభాపేక్ష లేనటువంటి సంస్థని తెలిపారు. తక్కువ ఖర్చుతోనే ప్రభుత్వానికి తాము కన్సల్టెన్సీ సర్వీసులు అందిస్తామన్నారు. గత రెండు దశాబ్దాలలో తమ సంస్థ ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. 30 వేల మందికిపైగా వివిధ స్థాయిలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు శిక్షణ కల్పించామని, 200లకుపైగా ప్రాజెక్టలను వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో నిర్వహించామన్నారు. ఆంధ్రప్రదేశ్ తమ సంస్థకు మొట్టమొదటి ప్రమోటర్‌గా పని చసిందనే విషయాన్ని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వంతో మరింత దృఢమైన భాగస్వామ్యం ఏర్పరచుకుని ఏపీ ప్రభుత్వంలో విస్తృతంగా కార్యకలాపాలు నిర్వహించాలని, ఏపీ ప్రభుత్వానికి కావాల్సిన సాంకేతిక సహకారం అందించాలని తమ సంస్థ ఎదురు చూస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా రూపొందించిన స్వర్ణాంధ్రఏ2047 లక్ష్యాల సాధానలో కూడా కావాల్సిన సాంకేతిక సహకారం అందించడానికి తాము ఆసక్తిగా ఎదురు చూస్తున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఎన్ ఐఎస్జీతో కలినిపనిచేయడానికి సుముఖంగా ఉందన్నారు. ప్రభుత్వ శాఖలు తమ కార్య కలాపాలు అమలు చేసే సందర్భంలో ఎదురయ్యే సమస్యలకు సాంకేతిక పరిష్కారాలు అవసరమని, ఆ దిశగా ఈ సంస్థ సహకారం అందించాలని కోరారు.

పెట్టుబడులు మౌలిక సదుపాయాల కల్పన శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇప్పటికే డీప్ టెక్నాలజీ, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ తదిరత రంగాలపై చాలా చురుగ్గా పనిచేస్తోందని, ఈ దిశగా ఎన్ ఐఎస్జీ సహకారం కూడా తీసుకుంటామన్నారు. ఐటీ కార్యదర్శి ఎన్.యువరాజ్ మాట్లాడుతూ హైదరాబాద్ తరహాలో అమరావతిలో కూడా ఎన్ఐఎస్జీ ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటే సముచితంగా ఉంటుందని సూచించగా దానికి ఆ సంస్థ ప్రతినిధుల సానుకూలంగా స్పందించారు.

ఎన్ఐఎస్‌జీ సీఈఓ, ఆ సంస్థ ప్రతినిధుల బృందానికి ఆర్టీజీఎస్ సీఈఓ కె. దినేష్ కుమార్ స్వాగతం పలికారు.

ప్రజావాణిలో అందిన 3,053 అర్జీలు

- భారీగా తరలి వచ్చిన ప్రజలు
- సమస్యలపై వెంటనే స్పందించిన ప్రజావాణి ఇంచార్జీ చిన్నారెడ్డి

హైదరాబాద్: మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 3,053 దరఖాస్తులు అందాయి. సమస్యలు తెలిపేందుకు ప్రజలు భారీ ఎత్తున ప్రజా భవన్ కు తరలి వచ్చారు. ప్రజావాణి ఇన్చార్జి, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ దరఖాస్తులలో ఎక్కువ శాతం ఇందిరమ్మ ఇండ్ల కోసం వచ్చాయి. రేషన్ కార్డులు, పెన్షన్ల కోసం కూడా దరఖాస్తులు అందాయి.

పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 111, విద్యుత్ శాఖకు సంబంధించి 100, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 55, ఇందిరమ్మ ఇండ్లు పథకం కోసం 2,691 దరఖాస్తులు వచ్చాయి, ఇతర శాఖలకు సంబంధించి 96 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్.చిన్నారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 ||

మంచు ఫ్యామిలీపై రెండు కేసులు

చంద్రగిరి: మంచు ఫ్యామిలీపై చంద్రగిరి పోలీసులు రెండు కేసులు నమోదు చేశారు. డెయిరీ ఫాం గేటు వద్ద జరిగిన ఘటనపై ఇరు వర్గాల ఫిర్యాదులు చేసిన ఆధారంగా రెండు కేసులు నమోదు చేశారు చంద్రగిరి పోలీసులు. మోహన్ బాబు పిఏ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదుతో మంచు మనోజ్, మౌనిక'లతో పాటు మరో ముగ్గురుపై కేసులు నమోదు కావడం జరిగింది. తనపై తన భార్య మౌనిక లపై దాడికి ప్రయత్నించారని రాత్రి మనోజ్ ఫిర్యాదు చేశారు. దీంతో మోహన్ బాబు పిఏలతో పాటు MBU సిబ్బంది 8 మందిపై కేసులు నమోదు చేశారు చంద్రగిరి పోలీసులు. దీంతో ఈ రెండు కేసులపై పోలీసులు విచారణ చేయనున్నారు.

మోహన్ బాబు పిఏ చంద్రశేఖర్ నాయుడు ఫిర్యాదుతో కింది వారిపై కేసులు..
ఎ-1. మనోజ్, ఎ-2.మౌనిక
ఎ-3.రెడ్డి, A-4.పళని రాయల్, ఎ-5.పవన్

మనోజ్ ఫిర్యాదుతో కింది వారిపై కేసులు
A-1. విజయ్ సింహ, A-2. సురేంద్ర, A-3 బాలాజీ, A-4.సారధి, A-5. కిరణ్, A-6. రవి శేఖర్, A- 7. హేమాద్రి, A-8. జిమ్ చంద్రశేఖర్, ఆ-9. మాప్స్ మనీ..

ఇమ్రాన్‌ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష

- అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన భార్య బుష్రాకు శిక్ష
- బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్ష

పాకిస్థాన్: అల్ ఖాదిర్ కేసులో పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీలను కోర్టు దోషులుగా తేల్చింది. ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష, బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. ఇమ్రాన్ కు 10 లక్షలు, బుష్రాకు 5 లక్షల పాకిస్థానీ రూపాయల జరిమానా విధించింది. అడియాలా జైల్లో కట్టుదిట్టమైన భద్రత మధ్య న్యాయమూర్తి తుది తీర్పును చదివి వినిపించారు. ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు ఉన్నాయి. 2023 ఆగస్ట్ నుంచి ఆయన జైలు జీవితం గడుపుతున్నారు.

అల్ ఖాదిర్ ట్రస్టు కేసు వివరాల్లోకి వెళితే... లండన్ లో ఉంటున్న పాకిస్థాన్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19 కోట్ల పౌండ్లను, బ్రిటన్ ప్రభుత్వం పాకిస్థాన్ కు పంపగా, ఆ సొమ్మును ఇమ్రాన్ దంపతులు గోల్ మాల్ చేశారనేది వారిపై ఉన్న ఆరోపణ.

ఆ సొమ్మును జాతీయ ఖజానాలో జమ చేయకుండా, సుప్రీంకోర్టు అంతకు ముందు రియాజ్ హుసేన్ కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదు నుంచి కట్టడించారనేది వీరిపై ఉన్న అభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతులు నెలకొల్పబోతున్న అల్ ఖాదిర్ విశ్వవిద్యాల యానికి 57 ఎకరాలను రియాజ్ హుస్సేన్ ఇచ్చినట్టు చెపుతున్నారు.

రెండు విడతలుగా పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

- తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు
- రెండో విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకూ

ఢిల్లీ: పార్లమెంటు సమావేశాల షెడ్యూల్ ప్రకారం, ఈనెల 31న పార్ల మెంటులో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో సమావేశాలు ప్రారంభవుతాయి. తొలి విడత జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు జరుగుతాయి. రెండో విడత సమావేశాలు మార్చి 10 నుంచి ఏప్రిల్ 4 వరకూ జరుగుతాయి. ఫిబ్రవరి 1న 2025-26 ఆర్థిక సంవత్సరానికి

సంబంధించిన సాధారణ బడ్జెట్‌ను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పార్ల మెంటులో ప్రవేశపెడతారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల కారణంగా ఫిబ్రవరి 5న, రవిదాస్ జయంతి నేపథ్యంలో ఫిబ్రవరి 12న పార్లమెంటు కార్యకలాపాలకు సెలవు ఇవ్వాలని నిర్ణయించారు.

20న వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు

- భక్తులకు టీటీడీ కీలక సూచనలు

తిరుమల: వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి టోకెన్ల పంపిణీ నేటితో ముగియనున్నట్లు టీటీడీ తెలిపింది. ఈ నెల 19తో వైకుంఠద్వార దర్శనం

ముగుస్తున్న సంగతి తెలిసిందే. దీంతో ఈ నెల 20న దర్శనం చేసుకునే భక్తులను సర్వదర్శనం క్యూలైన్లో మాత్రమే అనుమతిస్తామని తెలిపింది. ఈ నెల 20న ప్రోటోకాల్ భక్తులను మినహాయించి వీఐపీ బ్రేక్ దర్శనం రద్దు చేసింది. వీటిని దృష్టిలో పెట్టుకుని భక్తులు సహకరించాలని అధికారులు కోరారు.

99 మంది కార్యదర్శుల సర్వీస్ బ్రేక్!

- కలెక్టర్ త్రిపాఠి కఠిన నిర్ణయం
- మానవత్వంతో మళ్ళీ విధుల్లోకి అనుమతి మంజూరు

నల్గొండ, మహానాడు: కలెక్టర్ త్రిపాఠి సంచలన నిర్ణయం తీసుకున్నారు. 99 మంది పంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేశారు. పోటీ పరీక్షల పేరుతో నెలల తరబడి విధులకు గైర్హాజరు కావడంతో కలెక్టర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. కలెక్టర్ నిర్ణయాన్ని పంచాయతీ కార్యదర్శులు వ్యతిరేకించారు. అయితే, కలెక్టర్ మాట్లాడుతూ అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన వారిని నిబంధనల ప్రకారం సస్పెండ్ చేయాలి.. అయినా మానవత్వంతో సర్వీస్ బ్రేక్ మాత్రమే చేశాం.. మళ్ళీ విధుల్లోకి తీసుకున్నామని కలెక్టర్ త్రిపాఠి ఈ వ్యవహారానికి ముగింపు పలికారు.

విశాఖ ఉక్కుకి భరోసా కల్పించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు

- రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్

అనకాపల్లి: విశాఖ ఉక్కుని నష్టాల నుంచి కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం రూ.11,440 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. విశాఖ ఉక్కుకి భరోసా కల్పించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేకంగా ధన్యవాదములు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక ప్యాకేజీ ద్వారా స్టీల్ ప్లాంట్ నష్టాల భారి నుంచి బయట పడటంతోపాటు, ప్లాంట్ అభివృద్ధికి కూడా దోహద పడే అవకాశాలున్నాయన్నారు. విశాఖ స్టీలు ప్లాంట్ కారణంగా ప్రత్యక్షంగా పరోక్షంగా ఎన్నో వేల మంది జీవనోపాధి పొందుతున్నార న్నారు. అలాంటి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో ఇంత కాలం ఆందోళనలు జరిగినప్పటికీ, కేంద్రం ఉక్కు విషయంలో ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించం ద్వారా మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయన్నారు. ఉక్కు కర్మాగారంలో పనిచేస్తున్నవారికి పెండింగ్ జీతాలు ఇవ్వడంతోపాటు, ఉద్యోగుల సమస్యలు కూడా పరిష్కారం అయ్యే అకాశాలు కనిపిస్తున్నాయన్నారు.

ప్రైవేటుపరం అయిపోతుందని అంతా భావించిన తరుణంలో కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించడం ద్వారా విశాఖ ఉక్కుకి ఏం ఢోకా లేదనే సంకేతం ఇచ్చినట్టు అయ్యిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వ సారధ్యంలో విశాఖ ఉక్కు ఇక డోకా లేకుండా పనిచేయడంతోపాటు మళ్లీ పూర్వ వైభవం రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కేంద్ర ప్రభుత్వానికి మరియు విశాఖ ఉక్కు కోసం ఆలోచన చేసిన సీఎం చంద్రబాబుకి, యువగళంలో మాట ఇచ్చి నిలబెట్టిన నారా లోకేష్‌కి మరియు స్టీల్ ప్లాంట్ లో సభ పెట్టి భరోసా నిచ్చిన డిప్యూటీ సీ.ఎం పవన్ కళ్యాణ్‌కి స్టీల్ ప్లాంట్ కార్మికుల తరఫున మరియు ఉత్తరాంధ్ర వాసులు తరుపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

ఆలిం కోర్సు సర్టిఫికేట్ల పంపిణీ

దాచేపల్లి, మహానాడు: దాచేపల్లి మండలం గామాలపాడు గ్రామ శివారులోని మసీద్‌లో మదర్సా ఇస్లాహుల్ బనాత్ బాలికల అరబిక్ పాఠశాలలో ఆలిం కోర్స్ పూర్తి చేసుకున్న బాలికలకు సర్టిఫికెట్స్ ప్రదానం కార్యక్రమం జరిగింది. నర్సరావుపేట పార్ల మెంట్ సభ్యుడు లావు కృష్ణదేవరాయలు, శాసనమండలి సభ్యుడు, టీటీడీ పాలకమండలి సభ్యుడు జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథులుగా పాల్గొని, సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడారు. అల్లా బోధనలను పాటించి అందరికీ మంచి జరిగే విధంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి నగర పంచాయతీ ఇండిపెండెంట్ కౌన్సిలర్ షేక్ షరీఫ్, ముస్తఫా మౌలానా , ఫారుక్ మౌలానా, యూసుఫ్ మౌలానా, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు

- పారదర్శకంగా గ్రామసభల్లో ఇందిరమ్మ లబ్దిదారుల జాబితాలు
- త్వరలో సర్వేయర్ల, గ్రామాధికారుల నియామకం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్: ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే బాధ్యత ఈ ప్రభుత్వానిదేనని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

మొదటి విడతలో ఇండ్ల స్థలం ఉన్నవారికి, రెండవ విడతలో ఇంటి స్థలంతో పాటు ఇందిరమ్మ ఇల్లును నిర్మించి ఇస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్లు, గ్రామాలలో రెవెన్యూ వ్యవస్థ, సర్వేయర్ల నియామకంపై డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలోని తన కార్యాలయంలో శుక్రవారంనాడు చీఫ్ సెక్రటరీ శాంతికుమారితో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి సవీన్ మిట్టల్ , హౌసింగ్ సెక్రటరీ జ్యోతి బుద్ధ ప్రకాష్, హౌసింగ్ కార్పోరేషన్ ఎండీ వి.పి.గౌతమ్,జిహెచ్ ఎంసీ కమీషనర్ ఇలంబర్తి, సిఎంఆర్‌వో డైరెక్టర్ మకరంద్ తదితరులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన ఇంజనీరింగ్ విభాగాన్ని సమకూర్చుకోవడం, ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారి నియామకం, సర్వేయర్ల నియామకంపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్దిదారులకు సంబంధించిన నివాస స్థలం ఉన్నవారి జాబితా, నివాస స్థలం లేని వారి జాబితా రెండు జాబితాలను గ్రామసభల్లో పెట్టాలని అధికారులకు సూచించారు. దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని తెలిపారు.

ప్రస్తుతం హౌసింగ్ కార్పొరేషన్‌లో 274 మంది ఇంజ నీర్లు మాత్రమే ఉన్నారని రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణకు మరో 400 మంది ఇంజనీర్లు అవసరమని ఈ సందర్భంగా అధికారులు మంత్రిగారి దృష్టికి తీసుకువచ్చారు. ఇతర ప్రభుత్వ విభాగాలలో ఇంజనీరింగ్ సిబ్బంది సేవలను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చు వంటి అంశాలను పరిశీలించాలని ఈ సందర్భంగా మంత్రిసిఎస్ కి సూచించారు.

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఇండ్ల నిర్మాణానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు. విలేజీ రెవెన్యూ వ్యవస్థకు సంబంధించి ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తామని ఇందుకోసం విఆర్వో, విఆర్ఎ నుంచి అర్హులైన వారిని ఎంపిక చేసి ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించాలని, ఈ పరీక్షకు సంబంధించిన విధివిధానాలను తక్షణమే రూపొం దించి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

రాష్ట్రంలో ప్రస్తుతం 450 మంది సర్వేయర్లు ఉన్నారని అద నంగా మరో వెయ్యి మంది సర్వేయర్లు అవసరమున్న నేపథ్యంలో సర్వేయర్ల ఎంపికకు కావలసిన ప్రణాళిక తయారు చేయాలని ఎంపిక విధానం పారదర్శకంగా ఉండాలని అధికారులకు సూచించారు.

ఇక నుంచి ఆధార్ కార్డు ఉంటేనే సిమ్ కార్డ్

సైబర్ మోసాలు పెరుగుతుండటంతో కొత్త సిమ్ కార్డుల జారీపై కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇక నుంచి ఆధార్ బేస్డ్ బయోమెట్రిక్ వెరిఫికేషన్ కచ్చితమని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఓటర్ ఐడీ, పాస్పోర్ట్ తదితర ప్రభుత్వ ఐడీలు ఉంటే కొత్త సిమ్ ఇచ్చేవారు. కానీ తాజా నిబంధన ప్రకారం ఇక నుంచి ఆధార్ వెరిఫై చేయించాల్సిందే. అంటే ఆధార్ లేనిదే సిమ్ కార్డు ఇవ్వరు.

నష్టపరిహారానికి లంచం అడుగుతున్న అధికారులు

- కాలువ కోసం భూమిని తీసుకున్న ప్రభుత్వం

నారాయణపేట: నర్వ మండలం లంకాల గ్రామానికి చెందిన రైతులు అయ్యపోల్ల వెంకటేశ్వర్ రెడ్డి, చిన్న కిష్టయ్య, వీరన్న గౌడ్, నల్ల హనుమంతుకు చెందిన 1 ఎకరం 36 గుంటలు సంగం బండ కాలువ భూసేకరణలో పోయింది. ఇందుకుగాను నష్టపరిహారం

కింద సుమారు రూ.28 లక్షలకు సంబంధించి డాక్యుమెంటేషన్ అంతా పూర్తై చెక్ రెడీ అయ్యే దశలో ఉంది.
అయితే కలెక్టరేట్లో భూసేకరణ కార్యాలయంలో పని చేసే రవీందర్ రెడ్డి వచ్చిన దాంట్లో తనకు రూ.8లక్షలు ఇస్తేగాని చెక్ ఇవ్వనంటూ వేధింపులకు గురి చేస్తున్నాడని, తమకు న్యాయం చేయాలని రైతులు వేడుకుంటున్నారు.

రైతులకు నాణ్యమైన విత్తనాలు, సాగు నీరు

- కృష్ణా జలాలపై 500 టీ.ఎం.సీ. లకు తగ్గేదేలే
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ.చిన్నారెడ్డి

హైదరాబాద్: సారవంతమైన నేల, సాగుకు అవసరమయ్యే నీరు, నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించినట్లయితే వారు బంగారు పంటలు పండిస్తారని, అందుకోసం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి అన్నారు. అందుకోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సహకారంతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు నేతృత్వంలో కృషి జరుగుతుందన్నారు.

తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ కేంద్ర సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో 2025 అగ్రికల్చర్ డైరీ, క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను డాక్టర్ జి.చిన్నారెడ్డి ఆవిష్కరించారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ వెబ్సైట్ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా డాక్టర్ జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ, అధికారం లోకి వచ్చిన సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగం కోసం రూ.54వేల కోట్లను ఖర్చు చేసిందన్నారు. ఫిబ్రవరి, మార్చి నెలలో ప్రవేశపెట్టనున్న తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న అన్ని పథకాలను తిరిగి పునఃప్రారంభించడానికి ముఖ్యమంత్రి ఆలోచనలో ఉన్నారన్నారు. డ్రిప్ ఇరిగేషన్, పనిముట్లపై సబ్సిడీలు, పంటల భీమా పథకం లాంటి అనేక పథకాలను తిరిగి ప్రారం భించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 66 లక్షల ఎకరాలలో వరి సాగు చేసి దేశంలోనే ఎక్కువ వరి ఉత్ప త్తులను పండించిన రాష్ట్రంగా తెలం గాణ ప్రసిద్ధికెక్కిందన్నారు. 50 లక్షల ఎకరాల పత్తి సాగు చేయడం కూడా తెలంగాణ కే దక్కిం దన్నారు. వ్యవసాయ శాఖలో ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, వ్యవసాయ అధికారులకు కూడా ప్రమోషన్లు ఇవ్వడం జరుగతుందన్నారు.

జిల్లాల వారీగా గతంలో ఆత్మ ప్రాజెక్టులలో ఉండే పోస్టులను తిరిగి నియమించేటట్లు ముఖ్యమం త్రి. వ్యవసాయశాఖ మంత్రుల దృష్టికి తీసుకువెళతానన్నారు. రాష్ట్రంలో భూసార పరీక్షలు జర గడం లేదని అంటున్నారని, అలా కాకుండ రైతుకు అవసరమయ్యే

భూసార పరీక్షలు, సాగుకు అవసరమయ్యే నీరు. నాణ్యమైన విత్త నాలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యంగా ఉంద న్నారు. భూసార పరీక్షలు నిర్వహించడంతో పాటు వర్మి కంపోస్ట్ ఎరువుల తయారీకి పశువుల పెంటను వాడుకునే విదంగా రైతులను చైతన్యం చేస్తామన్నారు. తెలంగాణ కు రావాల్సిన క్రిష్ణా జలాల సాధన కోసం ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడుతున్నారన్నారు. ప్రస్తుతం 299 టీఎంసీల క్రిష్ణా జలాలను మాత్రమే తెలంగాణకు ఇస్తున్నారని, 500 టీఎంసీల సాగు నీరు రాబట్టేం దుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించే విదంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. వీటన్నింటిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు బాగస్వాములు కావాలన్నారు. తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసియేషన్ చేసిన సూచనలు, సలహాలను వ్యవసాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి సాధ్యమైనన్ని సమస్యలను పరిష్కరించడానికి చొరవ తీసుకుంటానని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి.చిన్నారెడ్డి తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రికల్చరల్ ఆఫీసర్స్ అసోసి యేషన్ చైర్మన్ బి.కృపాకర్ రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్, ప్రధాన కార్యదర్శి జి.కృపాకర్ రెడ్డి, కోశాధికారి ఎన్.రవీందర్, సత్యనారాయణ, రంగారెడ్డి, కాంతారావు, కె.అనురాధ, వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ సి. నరేందర్ రెడ్డి, మాజీ డీన్ విష్ణువర్ధన్ రెడ్డి, తెలంగాణ అగ్రికల్చరల్ సైంటిస్ట్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ బొక్క విద్యాసాగర్ పాల్గొన్నారు.

రూ.400 కోట్ల మద్యం తాగేశారు

విజయవాడ: రాష్ట్రంలో పండుగ 3 రోజుల్లో దాదాపు 400 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. సంక్రాంతి, కనుమ రోజుల్లో 150కోట్ల చొప్పున అమ్ముడైనట్లు తెలుస్తోంది. సాధారణ రోజుల్లో రోజుకు 80కోట్ల సేల్ జరుగుతుండగా, ఈ 3 రోజుల్లో 160cr అదనంగా అమ్ముడైంది. ఈనెల 10 నుంచి 15 వరకు 6.99 లక్షల కేసుల లిక్కర్, 2.29 కేసుల బీరు అమ్ముడైంది. గతంలో సంక్రాంతికి ఎప్పుడూ ఈ రేంజ్ లో అమ్మకాలు జరగలేదని ఎక్సైజ్ వర్గాలుతెలిపాయి.

ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ తమ కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025

పురందేశ్వరి చొరవ...నేషనల్ హైవే వంతెనలకు అనుమతులు

విజయవాడ, మహానాడు: వాడ్రేవు నుండి పిడుగురాళ్ల జాతీయ రహదారి ఫోర్ లైన్ అభివృద్ధి లో భాగంగా పర్చూరు, బాపట్ల ఆర్ అండ్ బి రోడ్డు పరిధి లో వంతెన నిర్మాణం కోసం ఆ ప్రాంతంలోని 19 గ్రామాల ప్రజలు భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరికి అభ్యర్థించారు.

ఆమె వెంటనే స్పందించి జాతీయ రహదారి విభాగం అధికారి రాకేష్ కుమార్, సంజీవనాయుడుల దృష్టికి తీసుకొని వెళ్ళి వంతెన నిర్మాణానికి అనుమతి మంజూరు చేయించారు. అదేవిధంగా కారంచేడు సమీపంలో ఇదే జాతీయ రహదారికి రెండు అండర్ పాస్ లు నిర్మాణానికి అనుమతి మంజూరు చేయించారు. ఈ సందర్భంగా పురందేశ్వరికి ఆయా గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

చిరస్మరణీయుడు తారక రాముడు

నందమూరి తారక రామారావు.. తెలుగు జాతికి పరిచయం అక్కర్లేని పేరు.. ప్రపంచంలో ఏ మూలాన ఉన్న తెలుగు వారికైనా 'అన్న' అనే పదం వినబడితే చాలు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్ఫురణకు వస్తారు. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టిన మహనీయుడు ఆయన.. సామాన్యుడుకి సగం ధరకే జనతా వస్త్రాలు కట్టబెట్టిన అసమాన్యుడు ఆయన.. అట్టడుగు వర్గాల వారికి పక్కా ఇళ్ళు కట్టించిన ప్రజా నాయకుడు ఆయన.. పేదవాడికి కూడు, గూడు, గుడ్డ.. నినాదంతో దేశానికి సంక్షేమ పథకాల మార్గదర్శనం చేసిన దార్శనీకుడు ఆయన.. తెలుగు సినీ రంగంలో అగ్రశ్రేణి నటుడుగా.. దర్శకునిగా.. నిర్మాతగా ప్రజా హృదయాలను గెలుచుకున్న ఎన్టీఆర్ రాజకీయాలలోను రాజీ లేని తనదైన ముద్ర వేశారు. భౌతికంగా మనకు దూరమైనా మన మనసులలో చిరంజీవిగా కొలువై ఉన్నారు ఎన్టీఆర్.

1928 మే 28వ తేదీన కృష్ణా జిల్లా నిమ్మకూరులో సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ సినీ రంగంలో స్వయంశక్తితో ఎదిగి మకుటం లేని మహారాజుగా వెలుగొందారు. 1982లో తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల అనతికాలంలో ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టించిన ఎన్టీఆర్ పాలనలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చారు. మూడుసార్లు ముఖ్యమంత్రిగా పని చేసిన ఆయన అధికార దర్పంతో కాకుండా పేదల పట్ల ఆపేక్షతో తన బాధ్యతలు నిర్వహించారు.1996 జనవరి 18న ఆయన భౌతికంగా మనకు దూరమయ్యారు.

తెలుగు సినిమా నటుడు, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్. తెలుగువారు "అన్నగారు" అని అభిమానంతో పిలుచుకొనే ఎన్.టి.రామారావు.. తెలుగు, తమిళం, హిందీ, గుజరాతీ భాషలలో కలిపి దాదాపు 303 చిత్రాలలో నటించారు. పలు చిత్రాలను నిర్మించి, మరెన్నో చిత్రాలకు దర్శకత్వం కూడా వహించారు. అనేక పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాలలో వైవిధ్యభరితమైన పాత్రలెన్నో పోషించి మెప్పించారు. రాముడు, కృష్ణుడు వంటి పౌరాణిక పాత్రలతో తెలుగు వారి హృదయాలలో శాశ్వతంగా, ఆరాధ్య దైవంగా నిలచిపోయారు ఎన్టీఆర్.

నందమూరి తారక రామారావు 1982 మార్చి 29న తెలుగుదేశం పేరుతో ఒక రాజకీయ పార్టీని స్థాపించి కేవలం 9 నెలల్లోనే ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ పార్టీ ఏకచ్ఛత్రాధిపత్యానికి తెర దించుతూ అధికారాన్ని కైవసం చేసుకున్నాడు. ఆ తరువాత మూడు దఫాలు, 7 సంవత్సరాల పాటు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పని చేసి, అప్పటి వరకు అత్యధిక కాలం పని చేసిన ముఖ్యమంత్రిగా నిలిచారు.

నందమూరి తారక రామారావు 1923 మే 28వ తేదీన సాయంత్రం 4:32కి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కృష్ణా జిల్లా పామర్రు మండలంలోని నిమ్మకూరు గ్రామంలో లక్కయ్య, వెంకట రామమ్మ దంపతులకు జన్మించాడు. మొదట కృష్ణ అని పేరు పెట్టాలని తల్లి అనుకున్నప్పటికీ, మేనమామ తారక రాముడయితే బాగుంటుంది అని చెప్పడంతో ఆ పేరే

పెట్టారు. తరువాత అది కాస్తా తారక రామారావుగా మారింది. పాఠశాల విద్య విజయవాడ మునిసిపల్ ఉన్నత పాఠశాలలో చదివారు. తరువాత విజయవాడ ఎస్.ఆర్.ఆర్. కాలేజీలో చేరారు. ఇక్కడ విశ్వనాథ సత్యనారాయణ తెలుగు విభాగానికి అధిపతి.

ఒకసారి రామారావును ఒక నాటకములో ఆడవేషం వేయమన్నారు. అయితే రామారావు తన మీసాలు తీయటానికి 'ససేమిరా' అన్నారు. మీసాలతోటే నటించడం వలన అతనికి "మీసాల నాగమ్మ" అనే పేరు తగిలించారు. 1942 మే నెలలో 20 ఏళ్ళ వయసులో మేనమామ కుమార్తె అయిన బసవ రామతారకాన్ని ఎన్టీఆర్ పెళ్ళి చేసుకున్నారు. వివాహో విద్యానాశాయ అన్నట్లు పెళ్ళయిన తరువాత పరీక్షల్లో రెండుసార్లు తప్పారు. తర్వాత గుంటూరు ఆంధ్రా క్రిస్టియన్ కళాశాలలో చేరారు. అక్కడ కూడా నాటక సంఘాల కార్యకలాపాలలో ఆయన చురుకుగా పాల్గొనేవారు.

ఆ సమయంలోనే నేషనల్ ఆర్ట్ థియేటర్ గ్రూప్ అనే నాటక సంస్థను స్థాపించి కొంగర జగ్గయ్య, ముక్కామల, నాగభూషణం, కె.వి.ఎస్.శర్మ తదితరులతో 'చేసిన పాపం' వంటి ఎన్నో నాటకాలు ఆడారు. తర్వాతి కాలంలో ఈ సంస్థ కొన్ని చిత్రాలను కూడా నిర్మించింది. ఎన్టీఆర్ మంచి చిత్రకారుడు కూడా. రాష్ట్ర వ్యాప్త చిత్రలేఖన పోటీలలో అతనికి బహుమతి కూడా వచ్చింది. తారక రామారావు, బసవతారకం దంపతులకు 11 మంది సంతానం. పదకొండు మందిలో ఏడుగురు కుమారులు, నలుగురు కుమార్తెలు. జయకృష్ణ, సాయికృష్ణ, హరికృష్ణ, మోహనకృష్ణ, బాలకృష్ణ, రామకృష్ణ, జయశంకర్ కృష్ణ కుమారులు కాగాబీ గారపాటి లోకేశ్వరి, దగ్గుబాటి పురంధరేశ్వరి, నారా భువనేశ్వరి, కంటమనేని ఉమామహేశ్వరి కుమార్తెలు.

రామారావు కాలేజీలో విద్యాభ్యాసం చేస్తున్నప్పుడు వారి ఆస్తి మొత్తం ఏవో కొన్ని కారణాల వల్ల హరించుకు పోయింది. అప్పుడు యుక్త వయసులో ఉన్న రామారావు జీవనం కోసం అనేక పనులు చేసాడు. కొన్ని రోజులు పాల వ్యాపారం, తరువాత కిరాణా కొట్టు, ఆపై ఒక ముద్రణాలయాన్ని కూడా నడిపారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అప్పు చేసే వారు కాదు ఆయన.

రామారావు 1947లో పట్టభద్రుడయ్యారు. తదనంతరం మద్రాసు సర్వీసు కమిషను పరీక్ష రాసారు. పరీక్ష రాసిన 1100 మంది నుండి ఎంపిక చేసిన ఏడుగురిలో ఒకడుగా నిలిచారు. అప్పుడు అతనికి మంగళగిరిలో సబ్-రిజిస్ట్రారు ఉద్యోగం లభించింది. అయితే సినిమాలలో చేరాలనే ఆశయం కారణంగా ఆ ఉద్యోగంలో మూడు వారాల కంటే ఎక్కువ ఉండలేకపోయారు.

ప్రముఖ నిర్మాత బి.ఏ.సుబ్బారావు ఎన్టీఆర్ ఫొటోను ఎల్వీ ప్రసాదు దగ్గర చూసి, వెంటనే అతన్ని మద్రాసు పిలిపించి 'పల్లెటూరి పిల్ల' సినిమాలో కథానాయకుడిగా ఎంపిక చేసారు. దీనికి గాను రామారావుకు వెయ్యి నూటపదహార్ల పారితోషికం లభించింది. వెంటనే అతను తన సబ్-రిజిస్ట్రారు ఉద్యోగానికి రాజీనామా చేసేసారు. కానీ సినిమా నిర్మాణం వెంటనే మొదలవలేదు. ఈలోగా 'మనదేశం' అనే సినిమాలో అవకాశం రావడంతో దానిలో నటించారు. అంచేత అతను మొదటిసారి కెమెరా ముందు నటించిన సినిమా మనదేశం అయింది. 1949లో వచ్చిన ఆ సినిమాలో అతను ఒక పోలీసు ఇన్స్పెక్టర్ పాత్ర పోషించారు.

1950లో 'పల్లెటూరి పిల్ల' విడుదలైంది. అదే సంవత్సరం ఎల్వీ



ప్రసాదు 'షావుకారు' కూడా విడుదలైంది. అలా నందమూరి తారక రామారావు చలనచిత్ర జీవితం ప్రారంభమైంది. రెండు సినిమాల తరువాత ఎన్టీఆర్ తన నివాసం మద్రాసుకు మార్చివేశారు. థౌజండ్ లైట్స్ ప్రాంతంలో ఒక చిన్న గదిని అద్దెకు తీసుకొని అందులో ఉండేవారు. ఆయనతో పాటు ఆ గదిలో యోగానంద్ ఉండేవారు. తరువాతి కాలంలో ఆయన నిర్మాత అయ్యారు. 1951లో కె.వి.రెడ్డి 'పాతాళభైరవి', దాని తరువాత అదే సంవత్సరం బి.ఎన్.రెడ్డి 'మల్లీశ్వరి', 1952లో ఎల్వీ ప్రసాదు 'పెళ్ళిచేసి చూడు', ఆ తరువాత వచ్చిన కమలాకర కామేశ్వరరావు చిత్రం 'చంద్రహారం' ఎన్టీఆర్ కు నటుడిగా గొప్ప కీర్తిని సంపాదించి పెట్టాయి. ఈ సినిమాలన్నీ విజయా వారివే. ప్రతీ సినిమాకు నెలకు 500 రూపాయిలు జీతం, 5000 రూపాయిల పారితోషికమూ ఇచ్చారు.

'పాతాళభైరవి' 10 కేంద్రాలలో 100 రోజులు ఆడింది. 1956 లో విడుదలైన 'మాయాబజార్'లో అతను తీసుకున్న 7500 రూపాయల పారితోషికం అపట్లో అత్యధికం అని భావిస్తారు. 1959లో ఏ.వి.యం. ప్రొడక్షన్స్ వారు నిర్మించి, విడుదల చేసిన 'భూకైలాస్' చిత్రంలో రావణబ్రహ్మ పాత్రకు రామారావు ప్రాణప్రతిష్ఠ చేసారు. 1960లో విడుదలయిన శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం భారీ విజయం సాధించింది. శ్రీమద్విరాట పర్వములో ఎన్టీఆర్ ఐదు పాత్రలు పోషించారు. ఆ విధంగా 1950లలో ఎన్టీఆర్ ఎంతో ప్రజాదరణ పొందిన నటుడిగా ఎదిగారు.

సంవత్సరానికి 10 సినిమాల చొప్పున నటిస్తూ ఉండేవారు. 1963లో విడుదలైన లవకుశ అతి పెద్ద విజయాన్ని నమోదు చేసింది. ఎన్టీఆర్ సినిమాల్లోకి వచ్చిన 22 సంవత్సరముల వరకు అతను పారితోషికం 4 లేదా 5 అంకెల్లోనే ఉండేది. 1972 నుంచి ఆయన పారితోషికం లక్షల్లోకి చేరింది.

ఎన్టీఆర్ దర్శకత్వంలో వచ్చిన మొదటి చిత్రం 1961లో విడుదలైన 'సీతారామ కళ్యాణం'. ఈ చిత్రాన్ని తన సోదరుడు త్రివిక్రమరావు ఆధీనంలోని "నేషనల్ ఆర్టు ప్రొడక్షన్సు" పతాకంపై విడుదల చేసారు. 1977లో విడుదలైన 'దాన వీర శూర కర్ణ'లో అతను మూడు పాత్రల్లో నటిస్తూ స్వయంగా దర్శకత్వం చేసారు. 1978లో విడుదలైన 'శ్రీరామ పట్టాభిషేకం' సినిమాకు కూడా ఆయన దర్శకత్వం వహించారు. ఎన్టీఆర్ నటించిన సాంఘిక చిత్రాలు 'అడవిరాముడు', 'యమగోల' గొప్ప బాక్సాఫీసు విజయం సాధించాయి. 1991 ఎన్నికల ప్రచారం కోసం అతను నటించి, దర్శకత్వం వహించిన 'బ్రహ్మర్షి విశ్వామిత్ర' 1990లో విడుదలైంది.

ఎన్టీఆర్ క్రమశిక్షణలో చాలా కచ్చితంగా ఉండేవారు. గంభీరమైన తన స్వరాన్ని కాపాడుకోవడానికి ప్రతిరోజూ మద్రాసు మెరీనా బీచిలో అభ్యాసం చేసేవారు. 'నర్తనశాల' సినిమా కోసం అతను వెంపటి చినసత్యం దగ్గర కూచిపూడి నేర్చుకున్నారు. వృత్తి పట్ల ఆయన నిబద్ధత అటువంటిది. కెమెరా ముందు ఎన్టీఆర్ తడబడిన దాఖలాలు లేవని చెబుతూంటారు. ఎందుకంటే ఆయన డైలాగులను ముందుగానే కంఠతా పట్టేసేవారు.

విశ్వ విఖ్యాత, నటసార్వభౌముడుగా బిరుదాంకితుడైన రామారావు తన 44 ఏళ్ళ సినిమా జీవితంలో 13 చారిత్రికాలు, 55 జానపద, 186 సాంఘిక, 44 పౌరాణిక చిత్రాలు చేశారు. 1968లో భారత ప్రభుత్వం నుండి 'పద్మశ్రీ' పురస్కారం అందుకున్నారు. 1978లో ఆంధ్రా విశ్వవిద్యాలయం నుండి గౌరవ డాక్టరేటు 'కళాప్రపూర్ణ ' స్వీకరించారు.

1978లో ఆంధ్రప్రదేశ్‌లో అధికారానికి వచ్చిన కాంగ్రెసు ప్రభుత్వం అంతర్గత కుమ్ములాటల వలన అపకీర్తి పాలయ్యింది. తరచూ ముఖ్యమంత్రులు మారుతూ ఉండేవారు. ఐదు సంవత్సరాల కాలంలో నలుగురు ముఖ్యమంత్రులు మారారు. ముఖ్యమంత్రిని ఢిల్లీలో నిర్ణయించి, రాష్ట్రంలో శాసనసభ్యుల చేత నామకార్థం ఎన్నిక చేయించే వారు. ఈ పరిస్థితి కారణంగా ప్రభుత్వం అప్రదిష్ట పాలయింది.

1981లో ఊటీలో 'సర్దార్ పాపారాయుడు' చిత్రం షూటింగు విరామసమయంలో ఒక విలేఖరి.. "మీకు ఇంకో 6 నెలల్లో 60 సంవత్సరాలు నిండుతున్నాయి కదా, మరి మీ జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటున్నారా?" అని అడిగారు. దానికి జవాబుగా.. "నేను నిమ్మకూరు అనే చిన్న గ్రామంలో పుట్టాను. తెలుగు ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. వారికి నేనెంతో రుణపడి ఉన్నాను. కాబట్టి నా తరువాతి పుట్టిన రోజు నుంచి నా వంతుగా ప్రతీనెలలో 15 రోజులు తెలుగుప్రజల సేవ కోసం కేటాయిస్తాను" అని చెప్పారు. ఆయన చేయబోయే రాజకీయ ప్రయాణానికి అది మొదటి సంకేతం. అప్పటి నుండి ఎన్టీఆర్ తాను నటించవలసిన సినిమాలు త్వరత్వరగా పూర్తి చేశారు.

1982 మార్చి 21న హైదరాబాదు వచ్చినప్పుడు అభిమానులు అతనికి ఎర్రతివాచీ పరిచి స్వాగతం పలికారు. 1982 మార్చి 29 సాయంత్రము 2:30లకు కొత్త పార్టీ పెడుతున్నట్లు చెప్పారు. ఆ సమయంలోనే తన పార్టీ పేరు తెలుగుదేశంగా నిర్ణయించి, ప్రకటించారు. పార్టీ ప్రచారానికై తన పాత చెవ్రోలెటు వ్యానును బాగు చేయించి, దానిని ఒక కదిలే వేదికగా తయారు చేయించారు. దానిపై నుండే అతను తన

ప్రసంగాలు చేసేవారు. దానికి ఆయన "చైతన్యరథం" అని నామకరణం చేశారు. ఆ రథంపై "తెలుగుదేశం పిలుస్తోంది, రా! కదలి రా!!" అనే నినాదం రాయించారు. ఆ తరువాతి కాలంలో భారత రాజకీయాల్లో పరుగులెత్తిన ఎన్నో రథాలకు ఈ చైతన్యరథమే స్ఫూర్తి.

ఎన్టీఆర్ ప్రజలను చైతన్య పరుస్తూ చైతన్యరథంపై ఆంధ్రప్రదేశ్ నలుమూలలకూ ప్రచార యాత్రను సాగించారు. చైతన్యరథమే ప్రచార వేదికగా, నివాసంగా మారిపోయింది. ఒక శ్రామికుడి వలె ఖాకీ దుస్తులు ధరించి, నిరంతరం ప్రయాణిస్తూ, ఉపన్యాసాలిస్తూ ప్రజల హృదయాలను దోచుకున్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణ అనే ఒక ఉద్వేగభరితమైన అంశాన్ని తీసుకుని ప్రజల మనోభావాలను తీవ్రంగా ప్రభావితం చేసారు. కాంగ్రెసు అధికారాన్ని కూకటివేళ్ళతో పెకలించి వేసిన ప్రచార ప్రభంజనమది.

ఎన్టీఆర్ ప్రసంగాలు ఉద్వేగభరితంగా, ఉద్రేకపూరితంగా ఉండి, ప్రజలను ఎంతో ఆకట్టుకునేవి. ముఖ్యమంత్రులను తరచూ మార్చడం.., అదీ ఢిల్లీ పెద్దల నిర్ణయం ప్రకారమే తప్ప, శాసనసభ్యుల మాటకు విలువ లేకపోవడం వంటి వాటిని లక్ష్యంగా చేసుకుని తన ప్రసంగాలను మలచుకున్నారు. కాంగ్రెసు నాయకులు కుక్కమూతి పిందెలనీ, కొజ్జాలనీ, దగాకోరులనీ, దగుల్బాజీలని, అధిష్టానం చేతిలో కీలుబొమ్మలనీ తీవ్ర పదజాలంతో విమర్శించాడు.

కాంగ్రెస్ పార్టీ కారణంగా తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్నదనీ, దాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారనీ విమర్శిస్తూ, ఆ ఆత్మగౌరవ పునరుద్ధరణకే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. కాంగ్రెసు నిర్వాకానికి అప్పటికే విసుగు చెందిన, ప్రజలు అతని నినాదం పట్ల ఆకర్షితులయ్యారు.

1983 జనవరి 7న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాలను ప్రకటించారు. తెలుగుదేశం 199, కాంగ్రెసు 60, సిపిఐ 4, సిపిఎం 5, బిజెపి 3 సీట్లు గెలుచుకున్నాయి. 97 ఏళ్ళ సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెసు పార్టీ 9 నెలల తెలుగుదేశం పార్టీ చేతుల్లో ఓడిపోయింది. అతని విజయానికి అప్పటి దినపత్రికలు ఎంతో తోడ్పడ్డాయి.

1970లలో ఎదుర్కొన్న చిన్నపాటి ఒడిదొడుకులు తప్పించి ఎన్టీఆర్ సినిమా జీవితం విజయవంతంగా, అప్రతిహతంగా సాగిపోయింది. అయితే అతను రాజకీయ జీవితం అలా, నల్లేరుపై నడకలా సాగలేదు. అద్భుతమైన విజయాలకూ, అవమానకరమైన అపజయాలకూ మధ్య తూగుటూయలలా సాగింది. ఎన్నికల ప్రచార సమయంలో ఎన్టీఆర్ కాంగ్రెసు నాయకులపై చేసిన ఆరోపణల కారణంగానూ, ఎన్నికల్లో తెలుగుదేశం చేతిలో కాంగ్రెసు పొందిన దారుణ పరాభవం వల్లనూ, ఆ రెండు పార్టీల మధ్య వైరి భావం పెరిగింది. రాజకీయ పార్టీల మధ్య ఉండే ప్రత్యర్థి భావన కాక శత్రుత్వ భావన నెలకొంది. ఇది తెలుగుదేశం పాలిత ఆంధ్రప్రదేశ్ కు.. కాంగ్రెసు పాలిత కేంద్రానికీ మధ్య వివాదంగా మారే వరకు వెళ్ళింది. "కేంద్రం మిథ్య" అనేంత వరకు ఎన్టీఆర్ వెళ్ళారు.

1983 శాసనసభ ఎన్నికల్లో ఎన్టీఆర్ సాధించిన అపూర్వ విజయం ఆయన రాజకీయ జీవితంలో అత్యున్నత ఘట్టం. అధికారం చేపట్టిన తరువాత, అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ తగ్గింపు వీటిలో ప్రధానమైనది. ఈ నిర్ణయాల కారణంగా చాలా వేగంగా ఆయన కొన్ని వర్గాల నుండి తీవ్ర వ్యతిరేకత ఎదుర్కోవలసి వచ్చింది. అయితే ఆయనకు గల ప్రజాభిమానంతో ఈ వ్యతిరేకతలను

ఆయన అధిగమించారు.

1984 ఆగస్టు 16న నాదెండ్ల భాస్కరరావు, అప్పటి గవర్నరు రాంలాల్, ప్రధానమంత్రి ఇందిరా గాంధీల లోపాయికారీ సహకారంతో రామారావును అధికారం నుండి తొలగించి, తాను దొడ్డిదారిన గద్దెనెక్కడంతో తిరిగి రామారావు ప్రజల్లోకి వెళ్ళారు. జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటారు. ఈ ప్రజాస్వామ్య పునరుద్ధరణ ఉద్యమంలో మిత్రపక్షాలు అతనికి ఎంతో సహాయం చేసాయి. ఫలితంగా సెప్టెంబరు 16న రామారావును తిరిగి ముఖ్యమంత్రిగా ప్రతిష్ఠించడం కేంద్ర ప్రభుత్వానికి తప్పింది కాదు. నెలరోజుల్లోనే ఆయన ప్రభ తిరిగి శిఖరాగ్రానికి చేరిన సందర్భమిది.

ఆంధ్రప్రదేశ్ లో మొదటి కాంగ్రెసేతర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత ఆయన ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. 1984లో సినిమారంగంలో "స్లాబ్ విధానము"ను అమలుపరిచారు. ప్రభుత్వానికి ఖర్చు తప్ప ఎందుకూ పనికిరాదని శాసనమండలిని రద్దు చేశారు.

1985 జూన్ 1న అధికారికంగా మండలి రద్దయింది. హైదరాబాదులోని హుస్సేన్‌సాగర్ కట్ట ట్యాంకుబండ్ పై సుప్రసిద్ధులైన తెలుగువారి విగ్రహాలు నెలకొల్పారు. నాదెండ్ల కుట్ర కారణంగా శాసనసభలో తనకు తగ్గిన ఆధిక్యతను తిరిగి సంపాదించే ఉద్దేశంతో 1985 మార్చిలో ప్రజలతీర్పు కోరుతూ మధ్యంతర ఎన్నికలకు వెళ్ళారు. ఆ ఎన్నికలలో 202 స్థానాల్లో గెలిచి తిరిగి అధికారంలోకి వచ్చారు.

1985-89 మధ్య కాలంలో తన ఏకస్వామ్య పాలన వలన ఎన్టీఆర్ ఎంతో అప్రదిష్ట పాలయ్యాడు. పార్టీలోను, ప్రభుత్వంలోను అన్నీ తానే అయి నడిపించాడు. ప్రజల్లో నిరసన భావం కలగడానికి ఇది ప్రధాన కారణమైంది. 1989లో ఎన్నికలకు కొద్ది నెలల ముందు మొత్తం మంత్రివర్గాన్ని ఏకపక్షంగా రద్దుపరచి కొత్త మంత్రుల్ని తీసుకున్నారు. ఈ కాలంలో జరిగిన కొన్ని కులఘర్షణలు కూడా ప్రభుత్వ ప్రతిష్ఠను



దెబ్బతీసాయి. 1989 ఎన్నికల్లో ఇది తీవ్ర ప్రభావం చూపింది.

కాంగ్రెసు తెలుగుదేశాన్ని చిత్తుగా ఓడించి తిరిగి అధికారానికి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినా భారతదేశంలోని ప్రాంతీయ పార్టీలన్నిటినీ, కమ్యూనిస్టులతో కలిపి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా నేషనల్ ఫ్రంట్ అనే ఒక సంకీర్ణాన్ని ఏర్పాటు చేయటంలో ఎన్టీఆర్ విజయం సాధించారు. 1991లో నంద్యాల లోక్‌సభ ఉప ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థిగా అప్పటి ప్రధానమంత్రి పి.వి. నరసింహారావు నిలబడగా, ప్రధానమంత్రి అయిన ఒక తెలుగువాడికి గౌరవ సూచకంగా ఎన్టీఆర్ ఎవరినీ పోటీగా నిలబెట్టలేదు.

1989-94 మధ్యకాలం ఎన్టీఆర్ రాజకీయ చరిత్రలో అత్యంత నిమ్నదశగా చెప్పవచ్చు. ప్రతిపక్ష నాయకుడిగా శాసనసభలో అధికార కాంగ్రెసు పార్టీ చేతిలో అవమానాలు పొందారు. శాసనసభలో అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య ఘర్షణ ఏ స్థాయిలో ఉండేదంటే - ఈ కాలంలో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులను 9 సార్లు సభ నుండి బహిష్కరించారు. ఈ కాలంలో ఎన్టీయార్ నాలుగు సినిమాలలో నటించారు కూడా. తన జీవితకథ రాస్తున్న లక్ష్మీపార్వతిని 1993 సెప్టెంబరులో పెళ్ళి చేసుకున్నారు. రామారావు వ్యక్తిగత జీవితంలో ఇదో కీలకమైన మలుపు. ఈ పెళ్ళి కారణంగా అతని వ్యక్తిగత జీవితంపై, కుటుంబ సభ్యులతో అతని సంబంధాలపై నీడలు కమ్ముకున్నట్లు కనిపించాయి.

1994లో కిలో బియ్యం రెండు రూపాయలు, సంపూర్ణ మద్య నిషేధం వంటి హామీలతో.. మునుపెన్నడూ ఏపార్టీ కూడా సాధించనన్ని స్థానాలు గెలిచి ఎన్టీఆర్ మళ్ళీ అధికారంలోకి వచ్చారు. ప్రభుత్వ ఖజానాకు ఎంత భారం పడినా కూడా ఎన్టీఆర్ తన హామీలను అమలుపరిచారు.

అయితే ఆయన రెండవ భార్య లక్ష్మీపార్వతి పార్టీ, ప్రభుత్వ విషయాలలో విపరీతంగా కలుగజేసుకొన్నారనే కారణంతో ప్రముఖులు అభద్రతా భావానికి లోనయ్యారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు చంద్రబాబును ముఖ్యమంత్రిగా ఎన్నుకోవడంతో రామారావు ముఖ్యమంత్రి పదవిని కోల్పోయారు. అంతటితో ఎన్టీఆర్ రాజకీయ జీవితం ముగిసినట్లయింది. తర్వాత, 1996 జనవరి 18న 73 సంవత్సరాల వయసులో గుండెపోటుతో ఎన్టీఆర్ మరణించారు.

ముప్పైమూడేళ్ళ తెర జీవితంలోను, పదమూడేళ్ళ రాజకీయ జీవితంలోను నాయకుడిగా వెలిగిన ఎన్టీఆర్ చిరస్మరణీయుడు. అతను మరణించినపుడు ఈనాడు పత్రికలో శ్రీధర్ వేసిన కార్టూను ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ పట్ల ఉన్న అభిమానానికి అద్దం పడుతుంది.

నందమూరి తారక రామారావు జన్మదినం సందర్భంగా ప్రతీ సంవత్సరం మే 28న తెలుగుదేశం పార్టీ మహానాడు ఉత్సవంలా చేసుకుంటారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీ రామారావు శతజయంతి ఉత్సవాలు ఏడాది పాటు వేడుకగా జరిగాయి.

భారత ప్రభుత్వం వారిచే విడుదల చేయబడిన స్టాంపు, ఎన్టీఆర్ పేరిట సినిమా ప్రముఖులకు జీవిత కాలంలో చేసిన సేవకు గుర్తింపుగా ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1996లో నెలకొల్పింది. 2002 వరకు ఇస్తూ వచ్చిన ఈ అవార్డును ప్రభుత్వం తరువాత నిలిపివేసింది. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా 2006 జనవరి 18న ఈ పురస్కారాన్ని పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

సినీ, రాజకీయ రంగాలలో చెరగని ముద్ర వేసిన నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఎన్.టి.ఆర్ 100 రూపాయల స్మారక నాణేన్ని 2023 ఆగస్టు 28 న విడుదల చేసింది. సిసలైన ప్రజానాయకుడు ఎన్టీఆర్. ఆంధ్రప్రదేశ్ లో, అతను సమకాలికుల్లో ఆయనంతటి ప్రజానాయకుడు మరొకరు లేరు. వటవృక్షంలాంటి కాంగ్రెసు పార్టీకి ఆంధ్రప్రదేశ్ లో దీటైన ప్రత్యామ్నాయాన్ని నిలబెట్టిన గొప్పదనం పూర్తిగా ఎన్టీఆర్‌దే.

పట్టుదలకూ, క్రమశిక్షణకు మారుపేరైన వ్యక్తి అతను. ఈ కారణాల వల్లనే కాంగ్రెసు పార్టీని ఎదుర్కొని స్థిరమైన ప్రభుత్వాన్నీ, ప్రభావవంతమైన ప్రతిపక్షాన్ని రాష్ట్ర ప్రజలకు ఇవ్వగలిగారు.

తెలుగుజాతికీ, తెలుగుభాషకూ దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చిన వ్యక్తి ఎన్టీఆర్. స్త్రీలకు ఆస్తిలో వాటా ఉండాలని చట్టం తెచ్చిన ఘనత రామారావుదే. తెలుగుగంగ ప్రాజెక్టులో పట్టుబట్టి రాయలసీమ సాగునీటి అంశాన్ని చేర్చిన ఘనత కూడా ఎన్టీఆర్‌దే. దేశంలో ప్రధాన ప్రతిపక్షాలను ఒకతాటిపైకి తెచ్చిన నేత అతను. ఎందరో కొత్తవారిని, బాగా చదువుకున్న వారిని రాజకీయాలకు పరిచయం చేసి, ఒంటిచేత్తో వారిని గెలిపించిన ప్రజానాయకుడు ఆయన.

దేవేందర్ గౌడ్, కె.చంద్రశేఖరరావు మొదలైన నేతలు ఎన్టీఆర్ పరిచయం చేసిన వారే. "నక్సలైట్లు కూడా దేశభక్తులే బ్రదర్" అంటూ ఎన్టీఆర్ సమర్థించటం ఒక విశేషం. సినీ నటుడుగా మదరాసులో ఆయన నివసించినపుడు తిరుపతి వెళ్ళిన తెలుగు యాత్రీకులు మొక్కుబడిగా మదరాసు వెళ్ళి ఆయనను దర్శించుకుని వచ్చేవారు. మహిళలకు ఆస్తి హక్కు, వెనుకబడిన కులాల వారికి రిజర్వేషన్లు, పురోహితులుగా ఎవరైనా ఉండవచ్చుననే అంశం ఆయన పాలనలో ఒక సెన్సేషన్. రామారావు గారికి బాబాలు, మాతల పిచ్చి లేదు. దేవుని పట్ల భక్తి ఉంది. బుద్ధుని పట్ల అపార గౌరవమున్నది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అప్పటిదాకా రెడ్డి కులం వారికి మాత్రమే అన్ని రాజకీయ పదవులను కట్టబెట్టడంతో, ఎన్టీఆర్ మిగతా కులముల వారికి ఆశాకిరణంలాగ కనిపించారు. ఎన్టీఆర్ మొట్టమొదటిసారిగా అన్ని కులముల వారికి, ముఖ్యంగా బడుగు బలహీన వర్గాల వారికి తెలుగుదేశం పార్టీలో ఉన్నత పదవులు కల్పించారు. ఆయన చేసిన కృషి ఫలితంగా ఈనాటికి బడుగు, బలహీన వర్గాలు తె

06

జనం గుండె చప్పుడు

మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 ||

'ఉక్కు'కు ప్యాకేజీ... టీడీపీ సంబరాలు

విశాఖపట్నం, మహానాడు: కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమకు ప్యాకేజీ ప్రకటించడంతో తెలుగుదేశం పార్టీ(టీడీపీ) శ్రేణులు శుక్రవారం సంబరాలు జరుపుకొన్నాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో దక్షిణ నియోజకవర్గం ఇన్‌ఛార్జి, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్యశాల చైర్మన్ సీతం రాజు సుధాకర్ మాట్లాడారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి ఫలించి,

విశాఖ ఉక్కు పరిశ్రమకు రివైవల్ ప్యాకేజీ కింద కేంద్ర ప్రభుత్వం 11,500 కోట్లు ప్రకటించిందని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వం స్టీల్ ప్లాంట్ పరిరక్షణపై కనీసం దృష్టి పెట్టలేదని, జగన్ సొంత ప్రయోజనాల కోసం కేంద్రంతో సంప్రదింపులు జరిపారు తప్ప ఒక్కసారి స్టీల్ ప్లాంట్ కోసం మాట్లాడలేదని విమర్శించారు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రజలకు మేలు చేసే ఒక్క పనిచేయలేదు.

నాకు ఎంత? మీకు ఎంత? అన్నచందంగా గత అయిదేళ్ళు వైసీపీ ప్రభుత్వం పాలన సాగిందని ఎద్దేవా చేశారు. సైకో పాలన నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడిప్పుడే తెరుకుంటుందన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు ప్యాకేజీని ప్రకటించిన కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కార్పొరేటర్లు విల్లూరి భాస్కరరావు, ఉరుకుటి నారాయణరావు, వార్డు అధ్యక్షులు బంటుపల్లి సూర్యనారాయణ

ఉరుకుటి గణేష్ , ఐతా మధు, కోరాడ చిన్న , బంగారు రవి శంకర్, సారిపల్లి మహేష్, గణపతి, ముక్కి రామకృష్ణ , షేక్ జుబేర్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం ఆవరణలో బాణసంచా కాల్చారు.

గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌లో శుక్రవారం సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన ఎల్.వో.సి పత్రాలను ఎంపి కేశినేని శివనాథ్ ముగ్గురు లబ్ధిదారులకు అందజేశారు.

లోకేష్ ఆదేశాలతో దుర్గగుడి వద్ద మంచినీటి సౌకర్యం

- ప్రసాదం కౌంటర్ వద్ద మంచినీరు అందుబాటులో లేదని భక్తుల అసహనం
- భక్తులను క్షమాపణలు కోరిన మంత్రి

అమరావతి, మహానాడు: విజయవాడ కనకదుర్గమ్మ గుడి ప్రాంగణంలోని ప్రసాదం కౌంటర్ వద్ద నెలకొన్న మంచినీటి సమస్యపై మంత్రి నారా లోకేష్ తక్షణమే స్పందించారు. మంత్రి ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగి భక్తులకు మంచినీటి సౌకర్యం కల్పించారు. ఉదయం దుర్గగుడిలోని ప్రసాదం కౌంటర్ వద్ద మంచినీటి అందుబాటులో లేదని ఎక్స్ ద్వారా భక్తులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. సరైన నిర్వహణ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి నారా లోకేష్.. భక్తులకు కలిగిన అసౌకర్యంపై క్షమాపణలు చెప్పారు. తన టీం ద్వారా సమస్యను సంబంధిత శాఖ దృష్టికి తీసుకువెళ్లారు. భవిష్యత్ లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి ఆదేశాలతో తక్షణమే రంగంలోకి దిగిన అధికారులు.. భక్తులకు కావాల్సిన మంచినీటిని అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో మంత్రి చొరవ పట్ల భక్తులు ధన్యవాదాలు తెలిపారు.

విశాఖ ఉక్కుకు కొత్త ఊపిరులూదిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

- హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత

అమరావతి: విశాఖ ఉక్కుకు కొత్త ఊపిరులూదిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు నినాదం వెనుక దాగున్న తెలుగుప్రజల భావోద్వేగాలని, దాని ప్రతిష్టను తెలియజేస్తూ పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, భారత ప్రధాని మోదీతో సహా కేంద్రమంత్రులతో జరిపిన

చర్చలకు దక్కిన ఫలితం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కేంద్రమంత్రిఅశ్విని వైష్ణవ్ నేడు అధికారికంగా రూ.11,440 కోట్లతో ఆర్థిక ప్యాకేజీ ప్రకటించడం కూటమి ప్రభుత్వం సాధించిన ఘనవిజయం. నాడు ఉమ్మడి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు చొరవతీసుకుని స్వర్గీయ వాజ్ పేయ్ ప్రధానిగా ఉన్న సమయంలో రూ.1600 కోట్ల రుణాలను మాఫీ చేసిన విషయం చెప్పుకోవడం కూడా అనివార్యం. అది మా అధినాయకుడు చంద్రబాబుగారి దార్శనికత, చిత్తశుద్ధి, అంకితభావానికి నిదర్శనం.

మెడలు వంచుతామని ప్రజలకిచ్చిన మాటను వమ్ము చేస్తూ 23 మంది ఎంపీలనిచ్చినా తలొగ్గి గత జగన్ ప్రభుత్వం మొక్కుబడిగా లేఖలు రాసి చేతులు దులుపుకుంది. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రజలకు ఇచ్చిన మాటను చేతల్లో నిలబెట్టుకుంది. ప్రధాన మంత్రి మోదీకి, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్ గారికి, కుమారస్వామిగారికి, అశ్విని వైష్ణవ్ గారికి ఆంధ్రప్రదేశ్ ప్రజలు, విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు.

రక్తదానం అంటే ఒక వ్యక్తి ప్రాణాల్ని కాపాడడమే

- జీవీ ఆంజనేయులు

వినుకొండ, మహానాడు: సమాజంలో ప్రతిఒక్కరూ అపోహలు వీడి రక్తదానం చేయడానికి ముందుకు రావాలని, రక్తదానం చేయడమంటే ఒక వ్యక్తి ప్రాణాలు నిలబెట్టడమే అని గుర్తుంచుకోవాలని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం పట్టణంలోని గంగినేని ఫంక్షన్‌లో నిర్వహించబోతున్న లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్‌లో ప్రజలంతా పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడం ద్వారా ఆ మహనీయుడికి సరైన నివాళి అర్పించినట్లు అవు తుందని అన్నారు.

దిగులు మబ్బులు

సంక్రాంతి సంబరాలకు
స్వస్తి చెప్పి
అనుబంధాలను,
ఆత్మీయతలను
సశేషంగా మిగిల్చి
హృదయం నిండా
వెలితి నింపుకొని
తిరుగు ప్రయాణంలో
అందరం...!

బతుకు పోరాటానికి
పునర్నిమగ్నం !
ఇష్టమున్నా లేకపోయినా
కష్టమైనా నష్టమైనా
జీవన గమనం అనివార్యం !

దూరాలను దగ్గర చేసి
భారాలనను దింపుడు చేసి
కేరింతలను కమనీయం చేసి
సరదాలను వేడుకగా చేసిన
పండుగలకు
కృతజ్ఞతలు!

జన్మభూమిని స్పృశించి
రక్తసంబంధీకుల్ని పలకరించి
మిత్ర బృందంతో పులకరించి
మధుర స్మృతులను
మూటను గట్టిన
సంక్రాంతికి ధన్యవాదాలు!

ఉత్తరాయణం నుండి
మరలా ఉత్తరాయణం కోసం
ప్రయాణం సాగిద్దాం !
నిరీక్షణలోనేజి
ఆనందం వెదుకుదాం !

- పి.లక్ష్మణ్ రావ్
అసిస్టెంట్ రిజిస్ట్రార్
సహకార శాఖ
విజయనగరం
9441215989

పెళ్లిపేరుతో సొమ్ములు కొట్టేసి యువతి హత్యకు దివ్యశేఖర్ కుట్ర!

- భూ సమస్యలు, ఇతర సమస్యలపై వినతులు
- అర్జీలు స్వీకరించి పరిష్కారానికి కృషి చేసిన మాజీ మంత్రి ఆనంద్ బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్

మంగళగిరి, మహానాడు: ఎస్టీ కులానికి చెందిన తనను నమ్మించి పెళ్లి చేసుకుని, ఆరు నెలలు కాపురం చేశాక తన దగ్గర ఉన్న డబ్బులు మొత్తం వ్యాపారం కోసమని ఖర్చుపెట్టించి తరువాత తనను చంపేందుకు తూర్పు గోదావరి జిల్లా కొలమూరికి చెందిన దివ్యశేఖర్ అనే వ్యక్తి కుట్ర పన్నాడని ఓ బాధితురాలు గ్రీవెన్స్ లో వాపోయింది. అతని కుటుంబ సభ్యులతో తనను బందించి బ్లేడ్ లతో శరీరంపై గాయపరిచి ఒంటిపై పెట్రోల్ పోసి నిప్పంటించారని కన్నీటిపర్యంతం అయ్యింది. తన శరీరం తీవ్రంగా కాలిపోయిందని.. దోషులను శిక్షించి తనకు న్యాయం చేయాలని పోలీసు అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం తన గోడు వెళ్లబోసుకుంది. అంతే కాకుండా తాను కొలమూరులో తిరిగితే చంపేస్తానని దివ్యశేఖర్ వారి కుటుంబ సభ్యులు బెదిరిస్తున్నారని.. వారు తనను బెదరించే ఆధారాలు కూడా తన వద్ద ఉన్నాయని.. దయ చేసి వెంటనే అధికారులు స్పందించి తనను చంపేందుకు యత్నించిన వారిని కఠినంగా శిక్షించి తనకు ప్రాణ హానీ లేకుండా చూడాలని బాధితురాలు తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో కోరింది. నేతలు మాజీ మంత్రి నక్కా ఆనంద్ బాబు, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చి రాంప్రసాద్ లకు అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేశారు. అర్జీని స్వీకరించిన నేతలు బాధిత మహిళకు న్యాయం జరిగేలా

చూస్తామని భరోసా ఇచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి విచారించి దోషులకు కఠిన శిక్ష పడేలా చూడాలని ఆదేశించారు.

- గుంటూరు జిల్లా పెద్ద నెమలిపురి గ్రామానికి చెందిన శంకరయ్య అనే వ్యక్తి విజ్ఞప్తి చేస్తూ.. తనకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆన్ లైన్ చేయమంటే అధికారులు పట్టించుకోవడం లేదని.. ఆ భూమిని మరోకరు కబ్జా చేయాలని చూస్తున్నారని దయ చేసి తమ భూమిని తమకు ఆన్ లైన్ చేయాలని అర్జీ ఇచ్చి విన్నవించుకున్నాడు.
- చిత్తూరు జిల్లా విజయపురి మండలం కాళికాపురం గ్రామానికి చెందిన కె. వీరరాఘవులు విజ్ఞప్తి చేస్తూ.. గత ప్రభుత్వంలో తమ భూమిని వైసీపీ నాయకుడు ఆక్రమించుకున్నాడని.. దీనిపై అధికారులు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని. దయ చేసి సర్వే చేసి తన భూమి తనకు ఉండేలా చూడాలని విజ్ఞప్తి చేశాడు.
- గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన కూనపరెడ్డి రమేష్ విజ్ఞప్తి చేస్తూ.. విజయవాడ కృష్ణలంకకు చెందిన యశ్వంత్ రెడ్డి, వీరాస్వామిలు తన వద్ద అప్పుగా రూ. 17 లక్షలు డబ్బులు తీసుకొని తిరిగి ఇవ్వమంటే ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని.. వారిపై చర్యలు తీసుకొని తనకు డబ్బులు వచ్చేలా చూడాలని వేడుకున్నాడు.
- తాము ధర్మారావు కో ఆపరేటీవ్ షుగర్స్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసి, ఉన్నామని తమకు 2013 నుండి 2022 వరకు రావాల్సిన జీతాలు ఇంకా రాలేదని వెంటనే తమకు రావాల్సిన పెండింగ్ జీతాలు ఇప్పించి ఆదుకోవాలని వారు వేడుకున్నారు.
- నంద్యాల జిల్లా ఆత్మకూరు గ్రామం నల్లకాలువ గ్రామానికి చెందిన శాబోలు పెద్ద వెంకట స్వామి విజ్ఞప్తి చేస్తూ.. తన జీవనోపాధికి ఏదైనా ఉద్యోగ అవకాశం కల్పించి సాయం చేయాలని నేతలకు అర్జీ ఇచ్చి కోరాడు.
- గుంటూరు జిల్లా నంది వెలుగు మండలం చింతలపూడి గ్రామానికి చెందిన వృద్ధురాలు గంగా దేవి విజ్ఞప్తి చేస్తూ.. తనకు పక్షవాతం వచ్చిందని చేతలు కాళ్లు పనిచేయడం లేదని.. తనకు పింఛన్ ఇచ్చి ఆదుకోవాలని వేడుకుంది.

కుట్రల వైసీపీ ఇప్పటికైనా కళ్లు తెరవాలి

- విశాఖ 'ఉక్కు'కు ప్యాకేజీపై హర్షం
- మంత్రి కొల్లు రవీంద్ర

అమరావతి, మహానాడు: విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రివైవల్ ప్యాకేజీ ప్రకటించడం పట్ల మంత్రి కొల్లు రవీంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడారు. నిధులు కేటాయించడం కూటమి ప్రభుత్వ పని తీరుకి నిదర్శనం. ఉత్తరాంధ్ర మణిహారం విశాఖ ఉక్కు పరిశ్రమకు ఈ నిధులు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్టు పేర్కొన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... గత పాలకులు విశాఖ ఉక్కుని నాశనం చేసేందుకు కుట్రలు చేశారు. స్టీల్ ప్లాంట్ ఆస్తుల్ని కబ్జా చేసేందుకు పోస్కో కంపెనీతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ మొత్తాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేసినట్లు మాజీ సిఎస్ బయటపెట్టారు. కూటమి అధికారంలోకి రాగానే విశాఖ కేంద్రంగా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు విశాఖకు తలమానికంగా నిలిచే విశాఖ ఉక్కు పరిశ్రమను ఆదుకోవడానికి భారీ ప్యాకేజీ సాధించాం. విశాఖ ఉక్కు విషయంలో కూటమి ప్రభుత్వ చొరవ పట్ల ఉక్కు దిగ్గజం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కుట్రలు చేయడం తప్ప అభివృద్ధి చేతకాని వైసీపీ నేతలు ఇప్పటికైనా కళ్లు తెరవాలి. జగన్ అండ్ కో.. రాజధాని పేరుతో విశాఖలో లూటీ చేశారు. రుషికొండకు బొడుగుండు కొట్టి ప్రజల సొమ్ముతో జల్సా చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన రోజు నుండి అభివృద్ధిపై దృష్టి పెట్టాం.

ప్రజల కోసం ఆలోచించే వారికి.. ప్రజల్ని పీక్కు తినేవారికి తేడాను ప్రజలు తెలుసుకున్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

ఉక్కు కర్మాగారానికి కొత్త ఊపిరి

- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

గాజువాక, మహానాడు: ఉక్కు కర్మాగారానికి కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించడంపై తెలుగుదేశం పార్టీ(టీడీపీ) రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు స్పందించారు. ఇది నా జీవితంలో శాశ్వతంగా గుర్తుండిపోయే రోజు. నాపై ఎన్నో బాధ్యతలు పెట్టి అత్యధిక మెజారిటీతో రాష్ట్రంలో గెలిపించిన గాజువాక ప్రజలకు ప్రత్యేకించి ధన్యవాదములు.. ఉక్కు కార్మిక సోదరులకు నేను ఇచ్చిన హామీ లో కొంత నెరవేరుస్తున్నందుకు నాకు ఎంతో ఆనందంగా ఉంది. కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కోసం గొప్ప ఆర్థిక ప్యాకేజీని ప్రకటించడం ఎంతో ఆహ్వానించదగ్గ పరిణామం. ఇది విశాఖ ఉక్కు కర్మాగారానికి కొత్త ఊపిరిని ఇస్తోందనడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. రాష్ట్రీయ ఇస్పాత్ నిగం బోర్డు లో కింద ట్యాగ్ లైన్ చెప్తుంది నథింగ్ ఈజ్ ఇంపాజిబుల్ అని... అది ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

కేంద్ర మంత్రి కుమారస్వామి ఉక్కు ప్యాకేజీ ప్రకటించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గాజువాక సమావేశంలో స్పష్టంగా చెప్పారు.. మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉక్కు కర్మాగారాన్ని మళ్ళీ పుంజుకునేలా చేస్తామని. ఆ మాట నిలబెట్టుకునేందుకు ఆయన చేయని ప్రయత్నం లేదు. జనసేన అధినేత ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉక్కు దగ్గర సమావేశం పెట్టినప్పుడు కూడా ఇదే అంశాన్ని చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్రమంత్రి యువనేత నారా లోకేష్ తన యువగళం పాదయాత్రలో కూడా దీనిపై స్థిరమైన హామీని ఇచ్చారు. ఈ ముగ్గురు తమ మాటను నిలబెట్టుకోవడానికి ప్రధానమంత్రి మోదీతో, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ తో, ఉక్కు మంత్రి కుమారస్వామితో, పలు దఫాలు కలిసినప్పుడు చెప్పడం సకాలంలో దాన్ని ఇప్పించేలా చేయడంలో సఫలీకృతులు అయ్యారని తెలిపారు. కేంద్ర ఉక్కు మంత్రి ప్రకటించినట్టుగా ఇది తొలి సహాయం మాత్రమే. భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం సహాయం కొనసాగుతూనే ఉంటుంది. నిర్దేశించిన రెండేళ్లలోగా తిరిగి లాభాల బాటలో పయనించాలన్న ఉక్కు మంత్రిత్వ శాఖ సంకల్పం నెరవేర్చేందుకు ప్రతి ఒక్క కార్మికుడు శ్రమించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన పేర్కొన్నారు.

రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డు నిర్మాణం

- ఎమ్మెల్యే గద్దె రామమోహన్ సమావేశం

విజయవాడ, మహానాడు: కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డుతో పాటుగా డ్రైనేజీ, పంపింగ్ స్టేషన్ల నిర్మాణం పూర్తి చేసి అక్కడి నివాసులకు ఏవిధమైన ఇబ్బంది లేకుండా జీవనం సాగించేలా చూడాలని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం పటమట అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో నియోజకవర్గంలోని పలు ప్రాజెక్టుల గురించి ఎమ్మెల్యే ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులు, కన్సల్‌టెంట్స్‌తో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ తూర్పు నియోజకవర్గ పరిధిలోని రామలింగేశ్వరనగర్‌లోని రుద్రభూమి దగ్గర నుంచి భూపేష్‌గుప్తా నగర్ వరకు కృష్ణా రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డు నిర్మాణం చేయాలని చెప్పారు. రిటైనింగ్ వాల్ పక్కన రోడ్డు, డ్రైనేజీ సౌకర్యంతో పాటుగా జనరేటర్లతో కూడిన ఐదు పంపింగ్ స్టేషన్లు నిర్మాణం చేసేందుకు ఎస్టిమేషన్లు తయారు చేయాలని సూచించారు. సీఈ శ్రీధర్ రెడ్డి, ఈఈ సామ్రాజ్యంతో పాటుగా కన్సల్‌టెంట్స్ ప్రతినిధులు కేవీ మనోజ్, కృష్ణ చైతన్య, గద్దె రమేష్ పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 ||

గర్భిణీలకు రూ.21,000, మహిళలకు నెలకు రూ.2,500

- మురికివాడల్లో అటల్ క్యాంటీన్ల ద్వారా రూ.5కే పౌష్టికార భోజనం
- రూ.5 లక్షల ఆరోగ్య బీమాకు అదనంగా మరో రూ.5 లక్షల ఆరోగ్య రక్షణ
- ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ హామీలు: బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

న్యూఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలో ఫిబ్రవరి 5న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల కోసం బీజేపీ హామీలు గుప్పించింది. గర్భిణీలకు రూ.21,000, మహిళలకు నెలకు రూ.2,500, గ్యాస్ సిలిండర్‌పై రూ.500 రాయితీ ఇస్తామని ప్రకటించింది. ఎన్నికల హామీలకు సంబంధించిన 'సంకల్ప్ పత్రాన్ని' బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళా సమృద్ధి యోజన కింద ఢిల్లీలోని ప్రతి మహిళకు నెలకు రూ.2,500 అందిస్తామని తెలిపారు. తొలి క్యాబినెట్ సమావేశంలోనే ఈ స్కీమ్‌ను ఆమోదిస్తామని చెప్పారు. అలాగే గర్భిణీలకు రూ.21,000 అందుతుందని అన్నారు. కాగా, ఎల్పీజీ వాడుతున్న కుటుంబాలకు సిలిండర్‌పై రూ.500 సబ్సిడీ లభిస్తుందని జేపీ నడ్డా తెలిపారు. హోలీ, దీపావళి సందర్భంగా ఒక్కో గ్యాస్ సిలిండర్ ఉచితంగా అందుకుంటారని చెప్పారు. కేంద్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని ఢిల్లీలో అమలు చేస్తామన్నారు. రూ.5 లక్షల ఆరోగ్య బీమాకు అదనంగా మరో రూ.5 లక్షల ఆరోగ్య రక్షణను ప్రతికుటుంబానికి కల్పిస్తామని వివరించారు.

మురికివాడల్లో అటల్ క్యాంటీన్ల ద్వారా రూ.5కే పౌష్టికార భోజనం అందిస్తామని బీజేపీ హామీ ఇచ్చింది. ఉచిత విద్యుత్, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం వంటి అమలులో ఉన్న పథకాలను కూడా కొనసాగిస్తామని భరోసా ఇచ్చింది.

మారిటైం బోర్డ్ చైర్మన్ దామచర్ల సత్య, మాజీ ఎమ్మెల్సీ బీద రవి చంద్ర శుక్రవారం తన ఆఫీసుకు విచ్చేసిన సందర్భంగా వారిని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఘనంగా సత్కరించారు.

ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నాం

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు, మహానాడు: తెలుగుదేశం పార్టీ(టీడీపీ) వ్యవస్థాపక అధ్యక్షుడు, అన్న నందమూరి తారక రామారావు వర్ధంతిని పశ్చిమ నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం ఇక్కడి పార్టీ కార్యాలయంలో ప్రజల నుండి అర్జీలు స్వీకరించి, పలు సమస్యలను అధికారులతో చర వాణిలో మాట్లాడి వెంటనే పరిష్కరించారు. అనంతరం పార్టీ నేతలతో సమావేశం నిర్వహించారు. శనివారం జరిగే ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించుకునేలా పార్టీ నేతలకు ఎమ్మెల్యే దిశానిర్దేశం చేశారు. కాగా, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సుఖవాసి శ్రీనివాసరావు శు క్రవారం ఎమ్మెల్యే చేతుల మీదుగా 1 లక్ష రూపాయలతో శాశ్వత సభ్యత్వం తీసుకున్నారు.

తాడికొండ గ్రామంలో ముగిసిన సంక్రాంతి సంబరాలు

పార్వతీపురం, మహానాడు: గుమ్మలక్ష్మీపురం మండలం, తాడికొండ గ్రామంలో మూడు రోజులపాటు జరిగిన సంక్రాంతి ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ముగిశాయి. ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసన సభ్యురాలు తోయక జగదీశ్వరి హాజరయ్యారు. మూడు రోజులపాటు జరిగిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే బహుమతులు ప్రదానం చేశారు. చివరిగా గ్రామ పెద్దలు, మహిళలు, యువత ఎమ్మెల్యేకి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తాడికొండ గ్రామ పెద్దలు, మహిళా మండలి సభ్యులు, శ్రీ మానిసిరమ్మ యువజన సేవా సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి...

రోళ్ళ, మహానాడు: మడకశిర తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ఇన్‌ఛార్జి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో కాకి పంచాయతీ లక్కప్పనపల్లి గ్రామానికి చెందిన రంగప్ప, రామన్న, సిద్ధ రాజు, జగన్నాథ్, సోమశేఖర్, అయిదు కుటుంబాలు, వైసీపీ పార్టీ

నాయకులు పసుపు కండువా కప్పుకొని టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దాసి రెడ్డి, సిద్ధ గంగప్ప, నరసింహమూర్తి, పాండురంగప్ప, రామకృష్ణ, ఉమేష్ అనిల్ కుమార్, హేమంత్, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

ఎన్డీయే ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీతో 'ఉక్కు'కు జీవం

- వైసీపీ హయాంలో నిర్లక్ష్యం
- ప్రధాని, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు
- విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం సజీవం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

అమరావతి, మహానాడు: ఎన్డీయే ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం భారీ ప్యాకేజీ ప్రకటించి విశాఖ ఉక్కుకు జీవం పోసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. వైసీపీ హయాంలో విశాఖ ఉక్కును నిర్లక్ష్యం చేశారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ చేయకుండా నిలుపుదల చేయడమే కాకుండా భారీ ప్యాకేజీ ప్రకటించడం హర్షణీయమని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు.

రెండేళ్లలో విశాఖ స్టీల్ ప్లాంట్ దేశంలోనే నంబర్ వన్‌గా నిలుస్తుందని, స్టీల్‌ప్లాంటును అప్పుల్లో నుంచి బయటకు తేవడమే ప్రథమ కర్తవ్యంగా ఎన్డీయే ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు. రూ.11,440 కోట్ల ప్యాకేజీకి నిర్ణయంతో రాష్ట్ర ప్రజలు, ముఖ్యంగా ఉత్తరాంధ్ర ప్రజల సంతోషం వ్యక్తం చేస్తున్నారని, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం ప్రజల గుండెల్లో ఎప్పటికీ సజీవమే అని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు.

రాష్ట్ర ప్రజలు, ఉత్తరాంధ్ర ప్రజల తరపున ప్రధాని మోదీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి అచ్చెన్నాయుడు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

'ఉక్కు'ను మింగేందుకు వైసీపీ చీకటి ఒప్పందం!

- ఎన్డీయే పాలనలో పరిశ్రమకు జీవం
- మంత్రి కొలుసు పార్థసారథి

అమరావతి, మహానాడు: విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రివైవల్ ప్యాకేజీ ప్రకటించడం పట్ల రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్యాకేజీ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... ఉత్తరాంధ్ర మణిహారం విశాఖ ఉక్కు పరిశ్రమకు నిధులు కేటాయించినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి ప్రత్యేక ధన్యవాదాలు. గత పాలకులు విశాఖ ఉక్కుని నాశనం చేసేందుకు కుట్రలు చేశారు. స్టీల్ ప్లాంట్ ఆస్తుల్ని కబ్జా చేసేందుకు పోస్కో కంపెనీతో చీకటి ఒప్పందాలు చేసుకున్నారు. కూటమి అధికారంలోకి రాగానే విశాఖ కేంద్రంగా రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టాం. ఇప్పుడు విశాఖకు తలమానికంగా నిలిచే విశాఖ ఉక్కు పరిశ్రమను ఆదుకోవడానికి ప్రత్యేక ప్యాకేజీ సాధించాం. విశాఖ ఉక్కు విషయంలో కూటమి ప్రభుత్వ చొరవ పట్ల ఉక్కు దిగ్గజం ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. జగన్, ఆ పార్టీ నేతలు రాజధాని పేరుతో విశాఖలో లూటీ చేశారు.

అనధికార లేఔట్స్‌పై దూకుడు

- నుడా చైర్మన్ కోటంరెడ్డి

నెల్లూరు, మహానాడు: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న లేఔట్స్ ని డెమోలిష్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి తెలిపారు.. అనధికార లేఔట్లలో ప్రజలు ఎవరూ ప్లాట్లు కొనొద్దని ఆయన పిలుపునిచ్చారు. నుడా అధికారులతో ప్రత్యేకంగా తన చాంబర్లో సమావేశమైన ఆయన.. పలు ఆదేశాలు జారీ చేశారు. అనధికారకంగా ఉన్న మరో 44 లేఔట్లను గుర్తించామని, వాటిని కూడా డెమోలిష్ చేసేందుకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు వెల్లడించారు.. మంత్రి పొంగూరు నారాయణ ఆదేశాల మేరకు నుడాలో నూతన సంస్కరణలు తీసుకొస్తున్నామని స్పష్టం చేశారు.

నుడా అనుమతులు లేకుండా.. లేఔట్స్ వేసిన వారికి ఇప్పటికే నోటీసులు ఇచ్చామని, వాటిని డెమోలిష్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 8 నియోజకవర్గాల పరిధిలో ఇప్పటికే 260కి పైగా లేఔట్స్ గుర్తించగా కొత్తగా మరో 44 గుర్తించామన్నారు. ఈ లేఔట్స్ లో హద్దురాళ్ళు తొలగించి, ప్రజల్లో అవగాహన కల్పిస్తామన్నారు.. నుడాను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు కోటంరెడ్డి స్పష్టం చేశారు.. ప్రభుత్వ లక్ష్యాలను చేరుకునేందుకు అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో సిపిఓ హిమబిందు, సెక్రటరీ పెంచల్ రెడ్డి పాల్గొన్నారు.

ఉత్తరాంధ్ర అభివృద్ధికి మోదీ మరో చారిత్రక నిర్ణయం!

- బీజేపీ ఏపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి



విజయవాడ, మహానాడు: కేంద్ర ప్రభుత్వం ?11,440 కోట్ల పునరుద్ధరణ ప్యాకేజీని ఆమోదించడం విశాఖ ఉక్కు కర్మాగారానికి కొత్త జీవం పోసినట్లైంది. ఇది స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవాన్ని పొందేందుకు, ఉక్కు పరిశ్రమను మరింత బలోపేతం చేసేందుకు ఒక కీలక ముందడుగు అని భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఏపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ నిర్ణయం వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ ఆర్థిక స్థిరత్వం పునరుద్ధరించబడుతుంది. వేలాది కార్మికుల భవిష్యత్తు మరింత భద్రమవుతుంది. ఉత్తరాంధ్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఉపాధికి గట్టి బలమైన మద్దతు లభిస్తుంది. భారతదేశ ఉక్కు ఉత్పత్తి లక్ష్యం – 2030 నాటికి 300 ఎం.టి సాధనకు వేగం పెరుగుతుందన్నారు. ఇంకా, ఆయన ఏమన్నారంటే... విశాఖ ఉక్కు కర్మాగారం ఆంధ్రప్రదేశ్ ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ సంస్థ పునరుద్ధరణ కోసం ప్రధాని తీసుకున్న చారిత్రక నిర్ణయానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను. సహకారం అందించిన కేంద్ర మంత్రులు కుమార్ స్వామికి, భూపతి శ్రీనివాస వర్మకి, రాష్ట్ర ప్రజల తరపున ధన్యవాదాలు తెలుపుతున్నాను. విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి బీజేపీ కట్టుబడి ఉంటుంది. ఉత్తరాంధ్ర ప్రజలకు అభివృద్ధితో పాటు, నూతన ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోంది!

కేంద్ర హోంమంత్రి అమిత్ షా పర్యటన ఏర్పాట్లను భారతీయ జనతా పార్టీ(బీజేపీ) ఏపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి శు క్రవారంపరిశీలించారు. కొండపావులూరులో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా సభ తదితర అంశాలపై అక్కడ అందుబాటులో ఉన్న అధికారులతో పురందేశ్వరి మాట్లాడారు. అమిత్ షా ఇక్కడ ప్రాంగణానికి చేరుకుని, వెళ్ళేంత వరకు జరిగే కార్యక్రమాల వివరాలపై కొద్దిసేపు అధికారులతో ఆమె చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు. కాగా, ఈ నెల 19న ఉదయం ఎన్ఐడీఎం కేంద్రం, ఎన్డీఆర్ఎఫ్ పదో బెటాలియన్‌ను అమిత్ షా ప్రారంభిస్తారు.

డబుల్ ఇంజన్ సర్కార్ ఇచ్చిన హామీని నేరవేర్చింది

- ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ, మహానాడు: ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఎన్డీయే కూటమి ఇచ్చిన హామీలను డబుల్ ఇంజన్ సర్కార్ నెరవేరుస్తోంది... విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకోవటం కోసం కేంద్ర ప్రకటించిన రూ.11,400 కోట్ల సాయాన్ని రాష్ట్ర ప్రజలు గుర్తు పెట్టుకుంటారని, విశాఖ ఉక్కుకు ఆంధ్రుల గుండెల్లో ప్రత్యేక స్థానం వుందని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకునేందుకు ప్యాకెజీ ప్రకటించిన ప్రధానమంత్రి మోదీ, విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడేందుకు నిరంతరం కేంద్రం తో మాట్లాడి కృషి చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం ప్రకటించిన ఆర్థిక సాయంతో విశాఖ ఉక్కుకి పూర్వ వైభవం వస్తుందని ఎంపీ ఒక ప్రకటనలో తెలిపారు.

విజేత ఇండియన్ నేవీ జట్టు

ఈపూరు, మహానాడు: సంక్రాంతి సంబరాలను పురస్కరించుకుని ఈపూరు మండలం ముప్పాళ్లలో నిర్వహించిన జాతీయ స్థాయి కబడ్డీ పోటీల్లో ఇండియన్ నేవీ జట్టు విజేతగా నిలిచింది. ద్వితీయ, తృతీయ స్థానాల్లో తమిళనాడు, ఎస్వీఎస్ టాస్ జట్లు నిలిచాయి. పోటీల్లో విజేతలకు మొదటి, రెండు, మూడు బహుమతులను వరుసగా రూ.3, రూ.2, రూ. లక్ష నగదు అందజేశారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. 33వ రైతుమిత్ర జాతీయ స్థాయి కబడ్డీ పోటీలు అయిదు రోజుల పాటు ఉత్సాహంగా సాగాయి. దేశంలోని 15 రాష్ట్రాల నుంచి సుమారు 25 జట్లు పోటీల్లో పాల్గొన్నాయి.

జగ్గయ్యపేట నియోజకవర్గం లో వత్సవాయి మండలం, దేచుపాలెం గ్రామానికి చెందిన షేక్ కరీం సాహెబ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల ప్రైవేట్ హాస్పటల్ లో చికిత్స చేయించుకున్నారు. దీనికి సంబంధించిన మెడికల్ బిల్స్‌ను శాసన సభ్యుడు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిఫరెన్స్ లెటర్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేశారు. సీఎం సహాయ నిధి నుండి మంజూరైన 1,75,582 రూపాయల చెక్కును బాధితు కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే శుక్రవారం అందజేశారు.

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ(టీడీపీ) కార్యాలయంలో ప్రభుత్వ విప్, బొండా ఉమామహేశ్వరరావు త్రివేంద్రంలోని ఇస్రోలో సైంటిస్ట్‌గా చేరనున్న 62వ డివిజన్ ప్రకాష్ నగర్ కు చెందిన జె.రమేష్‌ను అభినందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో

పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధుల భేటీ

కర్నూలు జిల్లా ఓర్వకల్లులో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు

కర్నూలు: 'పర్యావరణహితమైన వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి రావాలి' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రివర్యులతో భేటీ అయ్యారు.

ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్కు నెలకొల్పేందుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఎం.ఓ.యూ. చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సి.ఈ.ఓ. టి.జి.విశ్వప్రసాద్ తెలియచేశారు. 'వాహన తయారీ, ఆర్. అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈ.వి. పార్కు. దీని ద్వారా రూ.13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయ'ని వివరించారు.

పవన్ కల్యాణ్ స్పందిస్తూ 'కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకి అనువైన విధానాలు తీసుకొచ్చింది' అన్నారు. ఉప ముఖ్యమంత్రితో సమావేశమైన వారిలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
8
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 ||

రాష్ట్రపతి భవన్‌లో జరిగిన జాతీయ క్రీడా అవార్డుల ప్రదానోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అర్జున అవార్డును అందుకున్న తెలంగాణ క్రీడారత్నం, వరంగల్ ముద్దుబిడ్డ, పారా ఒలింపియన్ అథ్లెట్ దీప్తి జీవంజి కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ నుంచి మరింత మంది క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా మెరుగైన స్పోర్ట్స్ పాలసీతో ప్రజా ప్రభుత్వం ముందుకుపోతున్న విషయాన్ని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

ఎమ్మెల్యే తప్పు చేస్తే మంత్రులదే బాధ్యత

- ఎంపీల గైర్హాజరీపై అసంతృప్తి
- పార్టీ కార్యక్రమం కంటే పనులు ఎక్కువా?
- కృష్ణా, చిత్తూరు, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రులకు ఫస్ట్ ర్యాంక్
- చివరి మూడుస్థానాల్లో కడప, అల్లూరి, తూర్పు జిల్లా ఇన్చార్జి మంత్రులు
- సత్యకుమార్, వాసంశెట్టి సుభాష్, రాంప్రసాద్‌రెడ్డికి ఫస్ట్ ర్యాంక్
- గుమ్మడి సంధ్యారాణి, సవిత, నిమ్మల రామానాయుడుకు చివరి మూడు స్థానాల ర్యాంకులు
- సోషల్‌మీడియా వినియోగంలో వెనుకబడ్డ మంత్రి కొండపల్లి
- చివరి స్థానంలో మంత్రి ఫరూఖ్
- సోషల్‌మీడియాను వినియోగించుకోవాలని ఆదేశం
- 53 శాతం అనుకూల ఓటింగ్‌ను 60 శాతానికి తీసుకువెళ్లాలి
- మంత్రులు, పార్టీ జోనల్ ఇన్చార్జిలకు, ఎంపీలకు సీఎం చంద్రబాబు క్లాసు

(మార్తి సుబ్రహ్మణ్యం)

మంత్రులు, ఇన్చార్జి మంత్రులు, ఎంపీల పనితీరుపై టీడీపీ అధినేత,సీఎం చంద్రబాబునాయుడు పెదవి విరిచారు. గైర్హాజరయిన ఎంపీలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఎంపీలకు పార్టీ పనుల కంటే ఇతర కార్యక్రమాలు ఎక్కువయ్యాయా అంటూ లోక్‌సభలో టీడీపీ నేత లావు శ్రీకృష్ణరాయలుకు క్లాసు ఇచ్చారు. అదే అంశంపై అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణపై అసహనం

వ్యక్తం చేశారు. కొందరు ఇన్చార్జి మంత్రుల పనితీరుపై బాబు అసంతృప్తి, అసహనం వ్యక్తం చేశారు.మంత్రులు, ఎంపీలు, పార్టీ జోనల్ ఇన్చార్జిలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్వహించిన సమీక్షలో, వారి పనితీరు ప్రదర్శనపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. గత ఎన్నికల్లో వచ్చిన 53 శాతం అనుకూల ఓటింగును 60 శాతానికి పెంచేందుకు ఎమ్మెల్యే-జిల్లా ఇన్చార్జి మంత్రి-జోనల్ ఇన్చార్జిలు సమన్వయంతో పనిచేయాలని బాబు సూచించారు. ప్రతి పార్లమెంటు పరిధిలోని ఎంపి-ఎమ్మెల్యే-జోనల్ కో ఆర్డినేటర్లు సమన్వయంతో పనిచేయాలి. ఏదైనా సమస్య ఉంటే ఆ క్షేత్రస్థాయి సమస్యలను, సంబంధిత జిల్లా ఇన్చార్జి మంత్రులతో మాట్లాడి పరిష్కరించుకోవాలని జోనల్ కో ఆర్డినేటర్లకు సూచించారు.

కాగా ఇటీవలి కాలంలో కొందరు ఎమ్మెల్యేలపై వస్తున్న ఆరోపణలను పరిగణనలోకి తీసుకున్న చంద్రబాబు, వారు తప్పు చేస్తే ఆ బాధ్యత మంత్రులదేనని స్పష్టం చేశారు. 'మీ జిల్లాల్లో కొందరు ఎమ్మెల్యేలపై తీవ్రమైన ఆరోపణలు వస్తున్నాయి. మన పార్టీ క్యాడర్, లీడర్లే వారి పనితీరుపై ఫిర్యాదు చేస్తున్నారు. వారిని కంట్రోల్ చేసే బాధ్యత మీదే. జిల్లా ఇన్చార్జి మంత్రులుగా మీరు ఆ మాత్రం బాధ్యత తీసుకోలేరా' అని

అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో పథకాల అమలు, ఇన్చార్జి మంత్రి పనితీరు, ఇతర అంశాలపై తాను చేయించిన సర్వేల ఆధారంగా చంద్రబాబు ర్యాంకులు ప్రకటించారు. ఆ ప్రకారంగా కృష్ణా, ఎన్టీఆర్, చిత్తూరు జిల్లా ఇన్చార్జి మంత్రులకు ఫస్ట్ ర్యాంకులు ఇచ్చారు. అంటే.. సత్యకుమార్, వాసంశెట్టి సుభాష్, రాంప్రసాద్‌రెడ్డికి లభించింది. ఇక కడప, అల్లూరి సీతారామరాజు, తూర్పు జిల్లా ఇన్చార్జి మంత్రులయిన గుమ్మడి సంధ్యారాణి, సవిత, నిమ్మలరామానాయుడుకు చివరి మూడు స్థానాల ర్యాంకులు లభించాయి. వారి పనితీరు మెరుగుపరుచుకోవాలని బాబు సూచించారు.

రోజురోజుకూ పెరుగుతున్న సోషల్‌మీడియా విస్తృతిని గమనించి, దానిని ఫాలో కావాలని బాబు వారికి సూచించారు. ప్రభుత్వం చేసే అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా ప్రజల్లోకి తీసుకువెళ్లే వేదిక అయిన సోషల్‌మీడియాను వినియోగించుకోవడంలో, చాలామంది మంత్రులు విఫలమవుతున్నారని అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రధానంగా ఐటి నిపుణుడైన మంత్రి కొండపల్లి శ్రీనివాస్, సోషల్‌మీడియా వినియోగంలో

వెనుకబడటంపై సీఎం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఇక సోషల్‌మీడియా వినియోగంలో మంత్రి ఫరూఖ్‌కు చివరి స్థానం లభించింది.

జిల్లా స్థాయిలో అన్ని శాఖల అధికారులు, తమ వద్దకు వచ్చిన ఫైళ్లను అలవోకగా పక్క టేబుల్‌కు నెట్టివేయడం, లేదా పెండింగ్‌లో పెట్టడం అలవాటయిందని వ్యాఖ్యానించారు. అసలు ఒక ఫైలు పెండింగ్‌లో ఉండటానికి కారణాలేమిటన్న విషయాన్ని, ఆ ఫైలులో రాయాల్సిన బాధ్యత ఉందన్నారు. ప్రజల ఫిర్యాదులపై రొటీన్‌గా వ్యవహరించవద్దని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. ప్రజలు మనపై పెట్టిన బాధ్యతను నెరవేర్చాలన్నారు.

కేంద్రం వద్ద పెండింగ్‌లో ఉన్న సమస్యలు, ప్రాజెక్టుల పురోగతిపై ఎంపిలు-మంత్రులు సమన్వయంతో వ్యవహరించాలని బాబు సూచించారు. ప్రధానంగా కేంద్రం నుంచి వివిధ రావలసిన నిధుల విషయంలో.. ఎంపి-మంత్రులు కలసికట్టుగా పనిచేయడం ద్వారా, కేంద్ర నిధులను రాబట్టుకోవాలని సూచించారు. కేంద్ర నిధులు ఎందుకు ఆలస్యమవుతున్నాయో గుర్తించి, వాటిని ఇక్కడే త్వరితగతిన పరిష్కరించి, నిధులు రాబట్టే ప్రయత్నాలు చేయాలన్నారు. ఏతావతా బాబు భేటీ వాడివేడిగా జరిగినట్లు తెలుస్తోంది.

క్యాబినెట్ నిర్ణయాలివే..

మొదటి పేజీ తరువాయి..

టన్నుల ధాన్యాన్ని దాదాపు 4.6 లక్షల మంది రైతుల నుండి సేకరించి వారికి రూ.6,469 కోట్లను చెల్లించడం జరిగింది.

-ఇంకా కొంత ధాన్యాన్ని సేకరించాలనే లక్ష్యంతో ఈ ఋణాన్ని తీసుకోవడం జరుగుచున్నది.

-ప్రస్తుత సీజన్ లో ధాన్య సేకరణ విషయంలో ఎదురైన మాయిచ్చర్ సమస్యను వచ్చే సీజన్ లో అధిక మించే విధంగా మాయిచ్చర్ ఫుల్ ప్రూఫ్ విదానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

2.ఇంధన శాఖ

A.P. ఫెర్రో అల్లాయ్స్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అభ్యర్థనపై G.O.Ms.No.26 శక్తి (పవర్-III) విభాగం, తేదీ: 16.11.2023 లో జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తేదీ.31-03-2025 వరకు టారిఫ్ & విద్యుత్ సుంకంలో అదే తగ్గింపును కొనసాగించేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-దీని మూలంగా దాదాపు రూ.300 కోట్ల మేర అదనపు భారం ప్రభుత్వం మీద పడుతుంది.

-ఈ ఫెర్రో అల్లాయ్స్‌లో పని చేస్తున్న దాదాపు 40 వేల మంది ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది.

-ఉమ్మడి రాష్ట్రంలో గతంలో పల్వంచలోని నవబాగ్ ఫెర్రో అల్లాయ్స్ కు కూడా ఇటు వంటి సహకారాన్ని ఈ ప్రభుత్వం అందించడం జరిగింది.

3. పురపాలక & పట్టణాభివృద్ధి శాఖ

-వివిధ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలో మిగిలిన 62 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 63 అన్నా క్యాంటీన్‌లను (ఒక్కో అన్న క్యాంటీన్ ను రూ.61 లక్షలతో) మొత్తం అంచనా వ్యయం రూ.38.43 కోట్లతో ఏర్పాటు చేసేందుకు చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-రాష్ట్రంలో ఇప్పటికే 203 అన్నా కాంటిన్లను ఏర్పాటు చేయడం జరిగింది.

-పూటకు కేవలం రూ.5/- లకే కడుపు నిండా శుచి కరమైన భోజనం పెట్టే మహత్తర కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేపట్టింది.

-ఈ క్యాంటీన్ల నిర్వహణను మరింత మెరుగు పర్చేందుకు ప్రత్యేకంగా సొసైటీని ఏర్పాటు చేయాలని, ఒక మేనేజ్మెంట్ కమిటీ, ఒక ఎడ్వైజరీ కమిటీని కూడా ఏర్పాటు చేసే ప్రతిపాదనలను రూపొందించాలని సి.ఎం.సూచించారు.

4.జలవనరుల శాఖ

-నాగావళి నదిపై సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ ఎడమవైపు హెడ్ స్లూయిస్‌కు ఎడమవైపు 1.0 మెగావాట్ల మినీ హైడల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన M/s మే ఎన్‌కాన్స్ (%్ర%) లిమిటెడ్‌కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

5.జలవనరుల శాఖ

-నాగావళి నదిపై సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ ఎడమ హెడ్ స్లూయిస్‌కు కుడివైపున 2.7 మెగావాట్ల మినీ హైడల్ స్కీమ్‌ను ఏర్పాటు చేయడానికి M/s మే ఎన్‌కాన్స్ (P) లిమిటెడ్‌కు నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ జారీ చేసేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఈ మినీ హైడల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వల్ల పర్యావరణ అనుకూల గ్రీన్ పవర్ ఉత్పత్తికి అవకాశం కలుగుతుంది.

-ప్రాజెక్ట్ సమీప ప్రాంతాల్లో వోల్టేజ్ పరిస్థితులను మెరుగుపడట ంతో పాటు స్థానికంగా ఉపాధి కల్పన, వ్యవస్థాపకత అభివృద్ధి మరియు నీటి రాయల్టీ ద్వారా ప్రభుత్వానికి అదనపు ఆదాయం చేకూరనుంది.

-భవిష్యత్తులో ఏర్పాటు చేసే చిన్న చిన్న పవర్ ప్లాంట్లలో ఎస్.హెచ్.జి. మహిళలను భాగస్వామ్యం చేయడం ద్వారా ఉపాధి కల్పిస్తూ మహిళా సాధికారత సాధనకు తగు చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

6.జలవనరుల శాఖ

-గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం తాడేపల్లి గ్రామ పరిధిలో ప్రకాశం బ్యారేజీకి దిగువన కృష్ణా నదికి కుడి మార్జిన్‌లో 0.9 KM నుండి 2.61 KM వరకు వరద రక్షణ గోడ నిర్మాణ పనులకు రూ.294.20 కోట్లతో పరిపాలన అనుమతి మంజూరీ కోసం చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

-ప్రతి ఏడాది వర్షాకాలంలో కృష్ణా నది వరద ఉధృతి కారణంగా తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ తదితర ప్రాంతాలు ముంపునకు గురై బడుగు, బలహీన వర్గాల ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. వరద సమయంలో ఈ ముంపు ప్రాంతాల వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి సహాయక పునరావాస కార్యక్రమాలను నిర్వహించాల్సి వస్తున్నది.

-విజయవాడ వద్ద కృష్ణా నది ఎడమవైపు మార్జిన్ లో వరద రక్షణ గోడను నిర్మించడం వల్ల గత ఏడాది సెప్టెంబరులో కృష్ణా నది వరద సమయంలో 11.43 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చినప్పటికీ కృష్ణ లంక, రాణీగారి తోట తదితర పల్లపు ప్రాంతాలు ముంపుకు గురికాకుండా కాపాడటం జరిగింది.

-ఇదే తరహాలో కృష్ణా నది కుడివైపు మార్జిన్ లో ప్రకాశం బ్యారేజ్ దిగువన కూడా శాశ్వత ప్రాతిపదికన వరద రక్షణ గోడను నిర్మించాలని తాడేపల్లి పరిధిలోని సుందరయ్య నగర్, మహానాడు కాలనీ తదితర పల్లపు ప్రాంతాల ప్రజలు చేసిన విజ్ఞప్తి మేరకు ఈ వరద రక్షణ గోడ నిర్మాణానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

7.రెవిన్యూ శాఖ (రెవిన్యూ & స్టాంప్స్)

A.P. ఇండస్ట్రియల్ కారిడార్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - స్పెషల్ పర్పస్ వెహికల్ (SPV) కు వైఎస్ఆర్ కడప జిల్లా సి.కె.దిన్నె మండలం కొప్పర్తి మరియు తాడిగొట్ల గ్రామాల్లోని 2,595.74 ఎకరాల భూమిని APIIC బదిలీ చేసేందుకు అవసరమైన సేల్ డీడ్ ఎగ్జిక్యూషన్ కు ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899లోని సెక్షన్ 9(1)(ఎ) కింద స్టాంప్ డ్యూటీని మరియు రిజిస్ట్రేషన్ చట్టం, 1908 సెక్షన్ 78 కింద రిజిస్ట్రేషన్ ఫీజును మినహాయించడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

8.రెవిన్యూ శాఖ (రెవిన్యూ & స్టాంప్స్)

A.P. ఇండస్ట్రియల్ కారిడార్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ - స్పెషల్ పర్పస్ వెహికల్‌కు కర్నూలు జిల్లా ఓర్వకల్ మండలం మీదివేముల, ఉప్పలపాడు మరియు ఎన్.కొంతలపాడు గ్రామాల్లోని 2,621.15 ఎకరాల భూమిని APIIC బదిలీ చేసేందుకు అవసరమైన సేల్ డీడ్ ఎగ్జిక్యూషన్‌కు ఇండియన్ స్టాంప్ యాక్ట్, 1899 లోని సెక్షన్ 9(1)(ఎ) కింద స్టాంప్ డ్యూటీని మరియు రిజిస్ట్రేషన్ చట్టం, 1908 సెక్షన్ 78 కింద రిజిస్ట్రేషన్ ఫీజును మినహాయించడానికి చేసిన ప్రతిపాదనలకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

9.రెవిన్యూ శాఖ (ల్యాండ్స్)

G.O.Ms.No.84, Dt:24.02.2023 ద్వారా అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూముల క్రమబద్ధీకరణకై ధరఖాస్తుల ధాఖలు సౌకర్యం మరియు 22(%ఖ%) కింద నిషేధిత ఆస్తులుగా నోటిఫై చేయబడి భూముల క్రమబద్ధీకరణ కోసం నిబంధనలు %డ% షరతులకు అనుగుణంగా సంబంధిత రుసుము చెల్లించడం ద్వారా మిగిలిన ధరఖాస్తుల స్వీకరణ గడువును తే.31.12.2025 దీ వరకు పొడిగించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

10. రెవిన్యూ శాఖ (ల్యాండ్స్)

-"పేదల అందరికీ ఇళ్లు " అనే ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రామ్ కింద గ్రామీణ ప్రాంతాల్లో ఏ 3 సెంట్లు మరియు పట్టణ ప్రాంతాల్లో ఏ 2 సెంట్లతో ఇళ్ల పట్టాల పంపిణీకి మార్గదర్శకాలను జారీ చేయడానికి చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఈ పథకానికి బి.పి.ఎస్. కుటుంబాల వారు అర్హులు మరియు వారు ఇంతకు ముందు ఏ ప్రభుత్వం లోనూ కూడా గృహ నిర్మాణ పథకం క్రింద గృహ నిర్మాణ ఋణాన్ని పొంది ఉండ కూడదు మరియు తప్పని సరిగా ఆధార్ కలిగి ఉండాలి.

-మెట్ట ప్రాంతంలో 5 ఎకరాలు మరియు మాగాణి ప్రాంతంలో 2.50 ఎకరాలకు మించి ఉండ కూడదు.

-గత ప్రభుత్వ హయాంలో నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో చాలా మందికి ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది, అయితే చాలా మంది ఆ స్థలాల్లో ఇళ్లను నిర్మించుకోవడం జరుగలేదు. అటు వంటి కేటాయింపులు అన్నింటినీ రద్దు చేసి తిరిగి వారందరికీ ఈ పథకం క్రింద ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుంది.

-కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత పథకాలను ఆసరాగా చేసుకుని ఈ కాలనీల్లో మౌలిక వసతులను మెరుగు పర్చనున్నాము.

11. రెవిన్యూ శాఖ

-ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్రమణకు గురైన అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాలలో అర్హులైన నిరుపేదలు తేదీ.15.10.2019 నాటి నిర్మించుకున్న నివాస గృహాలను క్రమబద్ధీకరించేందుకు చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పింది.

-ఇందుకు సంబందించి గతంలో జారీ చేసిన GO లను అన్నింటినీ సూపర్ సీడ్ చేస్తూ ప్రస్తుతం మండలి తీసుకున్న నిర్ణయం అమల్లోకి రానుంది.

12. గ్రామ సచివాలయం & వార్డు సచివాలయం శాఖ

-గ్రామ/వార్డు స్థాయిలో రియల్ టైమ్ గవర్నెన్సుని మరింత సమర్థవంతంగా అమలు చేయడం మరియు స్వర్ణ ఆంధ్ర విజన్ ఏ 2047 సాధించడం కోసం గ్రామ/వార్డు సెక్రటేరియట్‌లు మరియు ఫంక్షనరీల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) కోసం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రమంత్రిమండలి ఆమోదం తెలిపింది. గత ప్రభుత్వం రాష్ట్రంలో 11,162 గ్రామ సచివాలయాలను మరియు 3,842 వార్డు సచివాలయాలను ఏర్పాటు చేయడం జరిగింది.

-11 మందిని గ్రామ సచివాలయంలోను మరియు 10 మందిని వార్డు సచివాలయాల్లోనూ ఉద్యోగులుగా నియమించడం జరిగింది.

-ఎటు వంటి ఆలోచన, ముందు చూపు లేకుండా గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ వ్యవస్థలు ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించడం లేదనే అభిప్రాయం నెలకొని ఉంది.

-ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ గ్రామ, వార్డు సెక్రటేరియట్లను మూడు కేటగిరీలుగా విభజించడం జరిగింది. 3,501 జనాభాకుపై బడి ఉన్న సచివాలయాన్ని A కేటగిరీగా, 2,501 నుండి 3,500 వరకూ జనాభా ఉన్న సచివాలయాన్ని B కేటగిరీగా మరియు 2,500 జనాభా లోపు ఉన్న సచివాలయాన్ని C కేటగిరీగా విభజించడం జరిగింది.

-3,501 జనాభాకు పై బడి ఉన్న సచివాలయంలో ఎనిమిది మంది ఉద్యోగులను, 2,501 నుండి 3,500 వరకూ జనాభా ఉన్న సచివాలయంలో ఏడుగురిని మరియు 2,500 జనాభా లోపు ఉన్న సచివాలయంలో ఆరుగురు ఉద్యోగులను కేటాయించండ జరిగింది.

-మల్టీ పర్పస్ ఫంక్షనరీస్, టెక్నికల్ ఫంక్షనరీస్ మరియు ఆస్పిరేషనల్ ఫంక్షనరీస్‌గా ఈ ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించడం జరిగింది.

-డ్రోన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజన్సు, ఐఓటి తదితర సాంకేతిక విధానాలను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకు వస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టుగా ఆస్పిరేషనల్ ఫంక్షనరీస్ ను వినియోగించు కునేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

-టెక్నికల్ ఫంక్షనరీస్ వ్యవసాయ, పంచాయితీరాజ్ శాఖలకు అనుసంధానంగా ఉంటారు. జి.ఏ.డి. ప్రిన్సిఫల్ సెక్రటరీ ద్వారా ఆ ఫంక్షనరీస్ సేవలను ఆయా శాఖలు పొందవచ్చు.

-గ్రామ సచివాలయాల ఉద్యోగులకు పంచాయితీ సెక్రటరీ, వార్డు సచివాలయాల ఉద్యోగులకు వార్డు ఎడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ హెడ్ గా ఉంటారు. సర్వెస్ ఉద్యోగులను వారి అర్హతకు తగ్గట్టుగా మరో శాఖల్లో సర్దుబాటు చేయడం జరుగుతుంది.

-ఈ విధానాన్ని పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి మరియు జిల్లా స్థాయి కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగింది.

-రెవిన్యూ మంత్రి చైర్మన్ గా పురపాల మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రులు, కార్యదర్శులు సభ్యులుగా రాష్ట్ర స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. -జిల్లా స్థాయిలో ఇన్ చార్జి మంత్రి చైర్మన్ గా జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు సభ్యులుగా జిల్లా స్థాయి కమిటీ ఉంటుంది.

13. స్టేటస్ నోట్స్ (చర్చనీయాంశాలు)

-(i) ఫ్రీహోల్డ్ భూములు (ii) రిజిస్ట్రేషన్ చట్టం, 1908 లోని నిషేధిత ఆస్తుల జాబితా 22-A(1)(a) నుండి (e) వరకు ఉన్న భూముల తొలగింపు మరియు (iii) G.O.Ms.No%.571 మరియు రిజిస్ట్రేషన్ చట్టం, 1908 లోని 22-A(1)(b%) లోని BSO (24) జాబితాలో బదిలీ చేయబడిన భూముల తొలగింపు అంశాలపై ఈ మంత్రి మండలి సమావేశంలో చర్చించడం జరిగింది.

-22Aలో తొలగించిన భూములు, పట్టా భూములు, ఇనాం భూములు గానీ మొత్తం 13.59 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. ఇందులో 13.57 లక్షల ఎకరాల భూములను ప్రభుత్వం వెరిఫై చేయిండం జరిగింది.

-కొంత మంది ఉద్దేశపూర్వకంగా ఈ భూములను హస్తగతం చేసుకునేందుకు చాలా భూములను ఫ్రీ హోల్డ్ చేయడానికి ప్రయత్నించడం జరిగిందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

-ఈ సమస్యలను అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని పేద వానికి ఎటు వంటి అన్యాయం జరుగకుండా, భూములు అన్యాక్రాంతం కాకుండా, పారిశ్రామిక అవసరాలకు, నిరుపేదల ఇళ్ల స్థలాలకు ఈ భూములను వినియోగించే విధంగా చర్చకు తీసుకురావాలని అధికారులకు సూచించడం జరిగింది. రీ-సర్వేలో కూడా చాలా అవకతవకలు జరిగాయని ఆరోపణలు వచ్చాయి, వీటన్నింటిపై పూర్తి స్థాయిలో సమీక్షించి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

-రాష్ట్ర ఆదాయాన్ని, ఆర్థిక పరిస్థితిని ఏ విధంగా పెంచాలనే అంశంపై కూడా ఈ క్యాబినెట్ లో చర్చించడం జరిగింది. స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాల సాధనకు అనుగుణంగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగు పర్చేందుకు పూర్తి స్థాయిలో అందరూ కృషి చేయాలని ముఖ్యమంత్రి సూచించడం జరిగింది.

-ముఖ్యమంత్రి దావోస్ పర్యటన విజయవంతం కావాలని మంత్రి మండలి సభ్యులు అందరూ ఆకాంక్షిస్తూ ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.

యువతకు ఉద్యోగాలు, పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యం

- మంత్రి లోకేష్ దావోస్ టూర్
- అయిదు రోజుల పర్యటనలో 50 మందికిపైగా ప్రముఖులతో సమావేశాలు
- 30మంది దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్న మంత్రి లోకేష్

అమరావతి, మహానాడు: రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన, భారీ పెట్టుబడుల సాధనే లక్ష్యంగా పెట్టుబడుల టాస్క్ ఫోర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఈనెల 20 నుంచి 24 వరకు దావోస్ లో జరిగే వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సుకు హాజరుకానున్నారు. అయిదురోజులపాటు జరిగే ఈ సదస్సులో వివిధ దేశాలకు చెందిన 50 మందికి పైగా అంబాసిడర్లు, పారిశ్రామికవేత్తలు, పారిశ్రామికరంగ పెద్దలతో మంత్రి లోకేష్ భేటీ కానున్నారు.

ప్రత్యేకించి ఏపీ పెవిలియన్ లో ప్రపంచవ్యాప్తంగా పేరెన్నికగన్న 30 మంది పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడులపై చర్చలు జరుపుతారు. వరల్డ్ ఎకనమిక్ ఫోరం వేదికగా విద్యారంగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులపై విద్యారంగ గవర్నర్ల సమావేశంలో పాల్గొంటారు. ఇంటిలిజెంట్ పరిశ్రమల కోసం మెరుగైన పర్యావరణ వ్యవస్థ నిర్మాణం, అధునాతన యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ప్రభావం, జెండర్ పారిటీ స్ప్రింట్ ఛాంపియన్స్ అంశాలపై ప్రముఖులతో నిర్వహించే సమావేశాలకు హాజరవుతారు. నెక్స్ట్ జెన్ ఎఐ, డాటా ఫ్యాక్టరీ, ఎఐ విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశాలపై ఎన్ విడియా ప్రతినిధులు, ఎఐ ఫర్ గుడ్ గవర్నెన్స్ పై గూగుల్ సంస్థ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశాల్లో పాల్గొంటారు. గ్లోబల్ ఎకనామీ స్థితిగతులు - లేబర్ మార్కెట్ పై ఎఐ ట్రాన్స్ ఫర్మేషన్ ప్రభావం అనే అంశంపై వైట్ షీల్డ్ తో, భవిష్యత్తుపై వాతావరణ ఉద్యమ ప్రభావంపై అంశంపై స్వనీతి ఇనిషియేటివ్ ప్రతినిధులతో, వార్షిక లీడర్ ఫోరమ్ పునరుద్ధరపై నిర్వహించే సమావేశాలకు మంత్రి లోకేష్ హాజరు కానున్నారు.

అయిదు రోజుల సదస్సులో 30 మంది దిగ్గజ పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి సమావేశమై ఏపీలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానిస్తారు. రాష్ట్రంలో పెట్టుబడులకు గల అనుకూలతలు, మెరుగైన పర్యావరణ వ్యవస్థ, ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాల గురించి వారికి వివరిస్తారు. సిఎన్ బిసి - టివి 18, బిజినెస్ టుడే, ఎకనమిక్ టైమ్స్, బ్లూమ్ బర్గ్, మనీ కంట్రోల్ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ మీడియా సంస్థల ప్రతినిధులతో ఇంటరాక్టివ్ సెషన్స్ కు హాజరవుతారు. భారత్ - డెన్మార్క్ మధ్య గ్రీన్ స్ట్రాటజిక్ పార్టనర్ షిప్ ను బలోపేతం చేయడంపై నిర్వహించే సదస్సుతోపాటు కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ (సిఐఐ) నిర్వహించే కార్యక్రమానికి మంత్రి లోకేష్ అతిథిగా హాజరవుతారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్తున్న మంత్రి లోకేష్ వైపు పారిశ్రామికవర్గాలు ఆసక్తితో ఎదురుచూస్తున్నాయి.

సీఎం చంద్రబాబునాయుడును కలిసిన క్రీడాకారిణి కోనేరు హంపి కుటుంబసభ్యులు

జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || శనివారం 18, జనవరి 2025 ||

'మాట వినాలి' అంటున్న 'హరి హర వీరమల్లు'

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్స్ పతాకంపై ఎ. దయాకర్ రావు ఈ చిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీర మల్లు' చిత్ర పాటల కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. తాజాగా ఈ చిత్రం నుంచి 'మాట వినాలి' అంటూ సాగే మొదటి గీతాన్ని నిర్మాతలు ఆవిష్కరించారు. ఈ పాటను స్వయంగా పవన్ కళ్యాణ్ ఆలపించడం విశేషం. సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసే 'మాట వినాలి' లిరికల్ వీడియోతో 'హరి హర వీర మల్లు' సంగీత ప్రయాణం మొదలైంది. "వినాలి, వీరమల్లు మాట చెప్తే వినాలి" అంటూ తెలంగాణ మాండలికంలో పవన్ కళ్యాణ్ చెప్పే హృద్యమైన పంక్తులతో పాట ప్రారంభమైన తీరు అమోఘం. అందరూ పాడుకునేలా అర్థవంతమైన పంక్తులు, శక్తివంతమైన జానపద బీట్ లతో 'మాట వినాలి' గీతం మనోహరంగా ఉంది. పెంచల్ దాస్ అందించిన సాహిత్యం లోతైన భావాన్ని కలిగి ఉంది. మంచి మాటలను వినడం మరియు వాటి నుండి వచ్చే జ్ఞానం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ అద్భుతమైన సందేశంతో ఈ పాట సాహిత్యం నడిచింది. ప్రతి వాక్యం విలువైన జీవిత పాఠాలను అందిస్తుంది. జీవితంలో సానుకూలత మరియు ధర్మాన్ని స్వీకరించడానికి శ్రోతలను ప్రోత్సహిస్తుంది. అటవీ నేపథ్యంలో చిత్రీకరించిన 'మాట వినాలి' పాట విజువల్స్ ఆకట్టుకున్నాయి. అడవిలో మంట చుట్టూ వీరమల్లు అనుచరుల బృందం గుమిగూడినట్లుగా లిరికల్ వీడియోలో చూపించారు. ఇక పవన్ కళ్యాణ్ గ్రేస్ ఫుల్ డ్యాన్స్ లు పాట విడుదలైన కొద్ది నిమిషాల్లోనే సామాజిక మాధ్యమాల్లో సంచలనంగా మారాయి. ఎం.ఎం. కీరవాణి స్వరపరిచిన ఈ మనోహరమైన, ఆకర్షణీయమైన గీతం సంగీత ప్రియుల హృదయాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకునేలా ఉంది.

పొంగల్ బ్లాక్‌బస్టర్ జాతరలో వెంకటేష్

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పొంగల్ బ్లాక్ బస్టర్ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మించారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటించారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో చార్ట్ బస్టర్ మ్యూజిక్ ఇచ్చారు. జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం అందరినీ అద్భుతంగా అలరించి, హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో పొంగల్ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ గ్రాండ్ గా నిర్వహించారు. పొంగల్ బ్లాక్ బస్టర్ జాతర సెలబ్రేషన్స్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. 'సంక్రాంతికి వస్తున్నాం' సక్సెస్ వన్ అఫ్ ది హ్యాపీయస్ట్ మూమెంట్ ఇన్ మై కెరియర్. కష్టపడి పని చేస్తే ఫలితం వస్తుందని నా నమ్మకం. ఆ నమ్మకాన్ని ఈ విజయం మరోసారి రుజువుచేసింది. ఇది మా విజయమే కాదు ఇంత గొప్పగా సపోర్ట్, లవ్ చేసిన తెలుగు ఆడియన్స్, ఫ్యాన్స్ సక్సెస్. ప్రేక్షకులు ఈ విజయాన్ని కోరుకున్నారు. ఇది ప్రేక్షకులు విజయం. ప్రేక్షకులు కోరుకుంటే ఆ ఎనర్జీ వస్తుంది. అనిల్ స్క్రిప్ట్ చెప్పినప్పుడే ఆ ఎనర్జీ వచ్చింది. ఆడియన్స్ పాజిటివ్ వైబ్స్ తో సినిమా తీశాం. ఈ రోజు ఆడియన్స్ సినిమాని సూపర్ డూపర్ హిట్ చేసినందుకు నిజంగా మనస్ఫూర్తిగా చాలా చాలా థాంక్స్. డైరెక్టర్ అనిల్, నిర్మాతలు దిల్ రాజు , శిరీష్, సినిమా యూనిట్ అందరికీ పేరుపేరునా థాంక్ యూ. సినిమాని ఎంకరేజ్ చేసిన మీడియాకి థాంక్ యూ. చాలా పాజిటివ్ రివ్యూస్ ఇచ్చారు. ఫిల్మ్ ఇండస్ట్రీలోని అందరూ మనస్ఫూర్తిగా ఫోన్ చేసి సినిమాని అభినందిస్తున్నారు అన్నారు.

సుకృతి జీవితంలో మంచి జ్ఞాపకంలా గాంధీ తాత చెట్టు

దర్శకుడిగా ప్రపంచస్థాయి గుర్తింపు సాధించిన ప్రముఖ దర్శకుడు సుకుమార్ బండ్రెడ్డి తనయురాలు సుకృతి వేణి బండ్రెడ్డి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'గాంధీ తాత చెట్టు'. పద్మావతి మల్లాది దర్శకురాలు. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్, గోపీ టాకీస్ సంస్థలు సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రానికి శ్రీమతి తబితా సుకుమార్ సమర్పకురాలు. నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్, శేష సింధురావు నిర్మాతలు. ఇప్పటికే ఈ చిత్రం పలు అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శింపబడి ఎన్నో అవార్డులు కైవసం చేసుకుంది. కాగా ఈ చిత్రాన్ని జనవరి 24న ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమానికి దర్శకుడు జీనియస్ సన్సేషనల్ దర్శకుడు సుకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసమావేశంలో సుకుమార్ మాట్లాడుతూ '' సుకృతికి చిన్నప్పటి నుంచి సింగింగ్ అంటే చాలా ఇష్టం. తనకు నటన మీద పెద్దగా ఆసక్తి లేదు. కానీ దర్శకురాలు పద్మ, నిర్మాతల్లో ఒకరైన సింధు యాక్టింగ్‌కు ఒప్పించారు. ఈ ఇద్దరిది సినిమా విషయంలో ఎంతో పెద్ద జర్ని. సుకృతి నటిస్తుందని నేను ఎప్పుడూ అనుకోలేదు. నాకు నమ్మకం లేదు. కానీ దర్శకురాలు పద్మని అడిగితే మాత్రం బాగా నటిస్తుంది అని చెప్పేది. మెహమాటానికి సినిమా చేయకు అని చెప్పాను. కానీ సుకృతి యాక్టింగ్ చూసిన తరువాత షాక్ అయ్యాను. అంత బాగా నటించింది. నా కూతురు ఈ సినిమాలో బాగా చేసింది అని చెప్పడానికి నేను ఏ మాత్రం సందేహించను. ఈ సినిమాను పద్మ, సింధులు ఎంతో కష్టపడి పట్టుదలతో పూర్తిచేశారు. కథ బాగా చెప్పగలిగితే సినిమా బాగా తీయగలరు. దర్శకురాలు కథ బాగా చెప్పింది అదే విధంగా ఈ సినిమా అంతే సూపర్‌గా తెరకెక్కించింది. ఈ సినిమా సుకృతి లైఫ్‌లో ఒక మంచి జ్ఞాపకంలా మిగిలిపోతుంది. సినిమాలో అందరూ బాగా నటించారు. నవీన్, రవి ఈ సినిమాను నిర్మించడం, విడుదల చేయడం ఎంతో ఆనందంగా ఉంది. మూడు గంటలు మనుషులను కూర్చొబెట్టి ఎంటర్‌టైన్ చేయగలిగితే ఆ మూడు గంటలు క్రైమ్ తగ్గిపోతుందని భావిస్తాను. ఎంటర్‌టైన్‌మెంటే మేసేజ్‌గా ఫీలవుతున్నాను. అయితే ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మేసేజ్ ఇచ్చే సినిమా చేయడం అదృష్టం. గాంధీ తాత చెట్టులో ఈ రెండూ ఉన్నాయి. తప్పకుండా ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను' అన్నారు.

క్రేజీ సీక్వెల్‌లో మృణాల్

తెలుగు సినిమాల్లో ఇటీవల క్రేజీ ఆఫర్స్ అందుకొని ప్రత్యేక స్థానాన్ని సంపాదించిన మృణాల్ ఠాకూర్ ఇప్పుడు బాలీవుడ్‌లోనూ తన స్థాయిని పెంచుకుంటోంది. దుల్కర్ సల్మాన్ సరసన 'సీతారామం'లో నటించిన మృణాల్ సాలీడ్ సక్సెస్ సాధించిన తరువాత బాలీవుడ్ వైపు మరింత దృష్టి పెట్టింది. ఓ వైపు తెలుగులో చేస్తూనే నార్త్ లోను బిజీ అవ్వాలని అనుకుంది. తెలుగులో చివరగా ఫ్యామిలీ స్టార్ సినిమాలో నటించిన విషయం తెలిసిందే. పరశురామ్ దర్శకత్వంలో వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద దారుణంగా డిజాస్టర్ అయ్యింది. అనంతరం పాన్ ఇండియా మూవీ కల్కిలో ఒక స్పెషల్ పాత్రతో మెప్పించింది. ఇక మళ్ళీ కొంత కాలం అనంతరం కొన్ని కథలు విన్నప్పటికి పెద్దగా నచ్చలేదట. రీసెంట్ గా అడివి శేష్ తో డెకాయిట్ సినిమాకు ఓకే చెప్పింది. అలాగే ప్రస్తుతం ప్రభాస్ లైనప్ లో ఉన్న ఒక సినిమాలో ఛాన్స్ దక్కే అవకాశం ఉన్నట్లు రూమర్స్ వస్తున్నాయి కానీ ఇంకా సరైన క్లారిటీ రాలేదు. ఇక లేటెస్ట్ గా, మృణాల్ ఠాకూర్ మరో బిగ్ మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. అజయ్ దేవగణ్ నటించిన బ్లాక్ బస్టర్ హిట్ 'సన్ ఆఫ్ సర్దార్'కి సీక్వెల్ రూపొందనుంది, ఇందులో మృణాల్ ప్రధాన పాత్రలో నటించనుందట. 2012లో విడుదలైన 'సన్ ఆఫ్ సర్దార్' తెలుగులో సూపర్ హిట్ అయిన 'మర్యాద రామన్న'కు రీమేక్‌గా తెరకెక్కింది. అజయ్ దేవగణ్ నటనతో ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్ రూపొందించేందుకు మేకర్స్ సిద్ధమవుతున్నారు. అజయ్ దేవగణ్ తన గత పాత్రను తిరిగి చేస్తుండగా, ఈ సీక్వెల్‌లో కథలో కొత్త పంథా, కొత్త పాత్రలను చేరుస్తున్నారు. ఫస్ట్ పార్ట్ లో నటించిన సోనాక్షి సిన్హాను కాదని ఈసారి మృణాల్ ఠాకూర్ ని ఫైనల్ చేసే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. నిర్మాత శిరీష్ లిస్టులోకి మృణాల్ పేరు రాగానే సినిమా మీద అంచనాలు మరింత పెరిగాయి. మృణాల్ బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చినప్పటి నుంచి తన నటనతో ప్రేక్షకులను మెప్పిస్తూ వస్తోంది. 'సూపర్ 30,' 'జెర్సీ' వంటి చిత్రాలతో బాలీవుడ్‌లో మంచి గుర్తింపు పొందిన మృణాల్, ఇప్పుడు అజయ్ దేవగణ్‌తో కలిసి నటించడం తన కెరీర్‌కి పెద్ద టర్నింగ్ పాయింట్‌గా నిలుస్తుందని చెప్పవచ్చు. తన ప్రతి పాత్రలో కొత్తదనాన్ని చూపిస్తూ, బాలీవుడ్‌లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకుంటోంది మృణాల్.

100 కోట్ల క్లబ్‌లో "సంక్రాంతికి వస్తున్నాం"

విక్టరీ వెంకటేష్ హీరోగా నటించిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా పాజిటివ్ వైబ్ తో సక్సెస్ ఫుల్ గా 100 కోట్ల క్లబ్ లో చేరింది. విక్టరీ వెంకటేష్ – డైరెక్టర్ అనిల్ రావిపూడి కాంబినేషన్లో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద వండర్స్ క్రియేట్ చేస్తోంది. కేవలం మూడు రోజుల్లోనే ఈ సినిమా 100 కోట్ల గ్రాస్ ని దాటేసి అదరగొట్టింది. సంక్రాంతికి రిలీజైన సినిమాలలో ఈ సినిమాకే మంచి ఆదరణ లభిస్తుండగా, మూడు రోజుల్లోనే 'డాకు మహారాజ్' రికార్డును గల్లంతు చేసి, స్ట్రాంగ్ కం బ్యాక్ ఇచ్చాడు వెంకీ మామ. తాజాగా ఈ సినిమా కలెక్షన్లకు సంబంధించి మేకర్స్ అఫీషియల్ గా స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. విక్టరీ వెంకటేష్ – డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో ముచ్చటగా మూడవసారి వచ్చిన సినిమా 'సంక్రాంతికి వస్తున్నాం'. క్రైమ్ కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా రూపొందిన ఈ సినిమాలో మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్లుగా నటించారు. జనవరి 14న సంక్రాంతి సందర్భంగా థియేటర్లలోకి వచ్చిన ఈ మూవీకి ముందు నుంచే అఫీషియల్ గా ఓ పోస్టర్ ను రిలీజ్ చేశారు. దానిపై "ఎనీ సెంటర్... సింగిల్ హ్యాండ్... విక్టరీ వెంకటేష్ బ్లాక్ బస్టర్ పొంగల్... త్రీ డేస్ వరల్డ్ వైడ్ గ్రాస్ 106 కోట్లు" అంటూ మూవీ 100 కోట్ల క్లబ్ లో చేరిందన్న విషయాన్ని వెల్లడించారు. మొత్తానికి వెంకీ మామ ఈ సంక్రాంతి 'ఓజీ'గా నిలవడం విశేషం.

'డాకు మహారాజ్' రికార్డును బ్రేక్

ప్రస్తుతం బుక్ మై షో టికెట్ల ట్రేసింగ్ ని చూసుకుంటే సంక్రాంతికి రిలీజ్ అయిన అన్ని సినిమాల్లో కంటే 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాకే ప్రేక్షకులు ఎక్కువగా ఆసక్తిని కనుమరుస్తున్నట్టుగా కనిపిస్తోంది. 2025 సంక్రాంతి కానుకగా మంచి పాజిటివ్ హైప్ క్రియేట్ అయింది. ఇక రిలీజ్ అయ్యాక ఆ హైప్ ను మూవీ రీచ్ అవ్వడంతో పాజిటివ్ రివ్యూలు కూడా వచ్చాయి. దీంతో 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా భారీ ఓపెనింగ్ రాబట్టి, వెంకటేష్ కెరీర్ లోనే హయ్యెస్ట్ ఓపెనింగ్ రాబట్టిన సినిమాగా రికార్డును క్రియేట్ చేసింది.

మొదటి రోజే ఈ సినిమా భారత దేశంలో 45 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. రెండవ రోజు కూడా అదే హుషారుని కంటిన్యూ చేస్తూ 30 రోజుల్లో కోట్లకు పైగా కలెక్షన్లను రాబట్టింది. రెండు రోజుల్లోనే ఈ మూవీ 77 కోట్లకు పైగా వసూలు చేసిందనే విషయాన్ని మూవీ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ అఫీషియల్ గా అనౌన్స్ చేసింది. ఇక ముచ్చటగా మూడవరోజు ఈ మూవీ 100 కోట్లకు పైగా కలెక్షన్లను కొల్లగొట్టి, వెంకీ మామకు బ్లాక్ బస్టర్ పొంగల్ అన్పించింది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా 3 రోజుల్లోనే ఏకంగా 106 కోట్ల గ్రాస్ ని రాబట్టింది అంటూ తాజాగా శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాతలు రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్' అనే పాన్ ఇండియా మూవీ, నందమూరి బాలకృష్ణ 'డాకు మహారాజ్', వెంకటేష్ 'సంక్రాంతి వస్తున్నాం' సినిమాలు రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. అందులో 'డాకు మహారాజ్' మూవీ నాలుగు రోజుల్లోనే 100 కోట్ల క్లబ్ లోకి చేరి బాలయ్య ఖాతాలో మరో అరుదైన రికార్డును సాధించింది. అయితే బాలయ్యకు ఈ 100 కోట్ల క్లబ్లో చేరడానికి నాలుగు రోజులు పడితే, వెంకీ మామకు మూడు రోజులే పట్టడం విశేషం. ఈ మూవీ ఇంతే హుషారుగా మరిన్ని రోజులు థియేటర్లలో ఆడితే వెంకటేష్ కెరీర్ లోనే హయ్యెస్ట్ గ్రాసింగ్ సినిమాగా నిలవడం ఖాయం.



సాల్ట్ అండ్ పెప్పర్ స్టైల్‌లో అజిత్ కుమార్ 'పట్టుదల'

అగ్ర కథానాయకుడు అజిత్‌కుమార్, లైకా ప్రొడక్షన్స్ కలయికలో మగిళ్ తిరుమేని దర్శకత్వంలో రూపొందుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'విడాముయర్చి'. 'పట్టుదల'గా విడుదల చేస్తున్నారు. ఈ భారీ బడ్జెట్ చిత్రం ఫిబ్రవరి 6న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్ అవుతోంది. అనౌన్స్‌మెంట్ రోజు నుంచి భారీ అంచనాలతో రూపొందుతోన్న ఈ సినిమా కోసం అభిమానులు, సినీ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే 'పట్టుదల' సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్, ప్రమోషనల్ కంటెంట్‌కు ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. మూవీ రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. ఈ ఎక్స్‌పెక్టేషన్స్‌ను నెక్స్ట్ రేంజ్‌కు తీసుకెళ్లే క్రమంలో మేకర్స్ 'పట్టుదల' సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. ట్రైలర్‌ను గమనిస్తే..అజిత్ స్టైలిష్‌గా సాల్ట్ అండ్ పేపర్ లుక్‌తో నెవర్ బిఫోర్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ట్రైలర్‌లో తన వాళ్ల కోసం అజిత్ విలన్స్‌తో చేస్తున్న పోరాటాలు, అజిత్, చార్మింగ్ బ్యూటీ త్రిష మధ్య కుదిరిన క్యూట్ కెమిస్ట్రీతో పాటు అజర్ బైజాన్‌లో చిత్రీకరించిన యాక్షన్ సీక్వెన్స్‌లు అబ్బురపరుస్తున్నాయి. మరో వైపు యాక్షన్ కింగ్ అర్జున్ ఓ వైపు జైలులో ఖైదీగా, మరోవైపు స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. రెజీనా కసాండ్ర సైతం ఇప్పటి వరకు చేయనటువంటి వైవిధ్యమైన పాత్రలో అలరిస్తుందని ట్రైలర్‌లో ఆమెను చూస్తుంటేనే అర్థమవుతుంది. ఇంకా ఈ చిత్రంలో ఆరవ్, నిఖిల్ నాయర్ తదితరులు ఇతర పాత్రల్లో మెప్పించనున్నారు.

Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144